

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం:
**2486.3 కి.మీ.**

16-8-2023
విజయవంతంగా
హలో లోకేష్ కార్యక్రమం

**Voice of the leader**

వైసీపీ ప్రభుత్వం.. రైతుల పాలిట శాపంగా మారింది. అసమర్థ నిర్ణయాలతో... వ్యవసాయ రంగాన్ని కుదేలు చేశారు. ప్రాజెక్టులను అటకెక్కించి... చుక్క నీరు లేకుండా చేశారు. పట్టిసీమ దండగ అని దుష్ప్రచారం చేశారు. కానీ ఇప్పుడు వారికి అదే దిక్కయింది? ఆర్బీకే లాంటి దరిద్రమైన వ్యవస్థను తెచ్చి.. రైతులను దగా చేస్తున్నారు. రైతులకు గోనెసంచులు ఇవ్వలేని సీఎం... మూడు రాజధానులు కడతారా? రైతులను రాజులు చేసే బాధ్యత టీడీపీ తీసుకుంటుంది.

- నారా చంద్రబాబునాయుడు

## గోదావరి జిల్లాల్లో మూడు పంటలు పండించే

# పోలవరాన్ని నాశనం చేసిన సైకో

- రైతులను ఆదుకునే బాధ్యత నాది అన్న చంద్రబాబు
- చేనేతన్నల కోసం దసరా లోపు కొత్త పాలసీ
- జగన్ దెబ్బకు ఆక్వా రంగం కుదేలైంది
- ప్రజల తిరుగుబాటు భయంతో పట్టిసీమ పంపులు ఆన్ చేసిన జగన్ రెడ్డి



ఉభయ గోదావరి జిల్లాల్లో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దెబ్బకు వ్యవసాయ, ఆక్వా రంగాలు తీవ్ర సంక్షోభంలో పడటంపై తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తీవ్ర ఆవేదనను, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. బుధవారం కోనసీమ జిల్లా మండపేట మండలం ఏడిద గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో రైతులతో చర్చాగోష్టి నిర్వహించారు.

ప్రజల ఆహార అవసరాలు తీర్చడానికి నిరంతరం శ్రమించే రైతుల ప్రాధాన్యతను తెలియజేస్తూ కరోనా కాలంలో ఇతరులలాగ వారు కూడా విశ్రాంతి తీసుకుంటే పరిస్థితి ఎలా ఉండేదో అర్థం చేసుకోవాలని చంద్రబాబు సూచించారు.

- మిగతా 2లో..

# హలో లోకేష్... గ్రాండ్ సక్సెస్

- కార్యక్రమానికి భారీగా హాజరైన యువత
- పలు ప్రశ్నలకు చురుకైన సమాధానాలు చెప్పిన లోకేష్
- యువతకు లోకేష్ ఐదు ప్రశ్నలు
- నెలకు రూ.5వేల ఉద్యోగం కావాలా?... రూ.50 వేల ఉద్యోగం కావాలా?
- టీడీపీని భారీ మెజార్టీతో గెలిపించండి... పెట్టుబడుల వెల్లువ వస్తుంది
- మహిళల పట్ల కన్నెత్తి చూడటానికి కిరాతకులు భయపడేలా చేస్తాం
- రాష్ట్రానికి బాబు బ్రాండ్ కావాలో... జగన్ బ్రాండ్ కావాలో తేల్చుకోండి
- చప్పట్లు, హర్షధ్వానాలతో హోరెత్తిన సభ



- వివరాలు 5,6,7 పేజీల్లో..

# ప్రజల రేపటి గురించి తపన

- పేదలు ధనికులవ్వాలని చంద్రబాబు ఆలోచన
- వారికి ఈరోజు గడిస్తే చాల్లే అంటున్న జగన్ రెడ్డి
- పేదల భవితకు సమగ్ర ప్రణాళికల కోసం చంద్రబాబు ఆరాటం
- అంత కష్టం అవసరం లేదు.. నవమోసాలు చాలంటున్న జగన్ రెడ్డి
- దేశం కోసం, తెలుగువారి కోసం విజన్ రూపొందించిన చంద్రబాబు

8



**లోపలి పేజీల్లో..**


రైతులకు గోనె సంచులు ఇవ్వలేని జగన్ మూడు రాజధానులు కడతాడా: చంద్రబాబు 4

జాబిల్లికి చేరువగా చంద్రయాన్ -3

కోర్టుల్లో మహిళలను కించపరిచే భాష వాడొద్దు: సీజేఐ 8

169 నగరాల్లో 10,000 ఎలక్ట్రిక్ బస్సులు

## గోదావరి జిల్లాల్లో మూడు పంటలు పండించే

# పోలవరాన్ని నాశనం చేసిన సైకో



(మొదటి పేజీ తరువాయి)

బ్రిటీష్ కాలంలో ధవళేశ్వరం బ్యారేజి కట్టించి సర్ అర్థర్ కాటన్ అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతే.. అతి ముఖ్యమైన సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంతో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చరిత్ర హీనుడయ్యారని ఎద్దేవా చేశారు.

**నవ్యాంధ్రలో రైతుల దుస్థితి**

దేశ వ్యాప్తంగా రైతులపై ఉన్న తలసరి అప్పు రూ.74వేలు అయితే.. మన రాష్ట్రంలో అది రూ.2,45,000 ఉండటానికి కారణమెవరని ప్రశ్నించారు. కౌలు రైతుల ఆత్మహత్యల్లో మన రాష్ట్రం దేశంలో రెండవ స్థానం, రైతుల ఆత్మహత్యల్లో మూడవ స్థానం పొందటానికి జగనే కారణమన్నారు. ఎవరూ అడగని ఆర్బీకేల పేరుతో మోసం చేస్తున్నారని.. రైతులు కష్టించి పండిస్తే జగన్ ప్రభుత్వం సరిగా ధాన్య సేకరణ చేయకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పేటీయం బ్యాచ్ లో రైస్ మిల్లులు ఉన్నవారికే ధాన్యం అమ్మాల్సిన పరిస్థితిని కల్పించారని.. పంటను అమ్ముకోవడానికి రోజుల తరబడి రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

తిక్కశంకరయ్య జగన్‌రెడ్డి పాలనలో ఆక్వా రంగం పూర్తిగా నష్టపోయిందని.. ఆక్వా రైతులను గత టీడీపీ ప్రభుత్వం పలు విధాలుగా ఆదుకుంటే జగన్ దెబ్బలకు ఆ రంగం కుదేలైందని తెలిపారు.

2014లో తనపై నమ్మకంతో ప్రజలు గెలిపిస్తే రాష్ట్రానికి జీవనాడి పోలవరాన్ని పూర్తి చేయటానికి రేయింబవళ్లు కష్టపడి 72 శాతం పనులు పూర్తిచేస్తే.. సైకో జగన్ రెడ్డి రివర్స్ టెండరింగ్ పేరుతో, రివర్స్ పాలనతో దాన్ని నాశనం చేశాడు.



పోలవరం పూర్తయితే ఉభయ గోదావరి జిల్లాల్లో మూడు పంటలు పండేవని చంద్రబాబు అన్నారు.

జగన్‌రెడ్డి అసమర్థ, చేతకాని, మూర్ఖపు పాలన రైతుల పాలిట శాపంగా మారిందని.. తాము నిర్మించిన పట్టిసీమ, పురుషోత్తమపట్నం ప్రాజెక్టులను నిర్వీర్యం చేశాడని.. ఇంకా భేషజాలకు పోతే ప్రజలు తిరగబడతారన్న భయంతో పట్టిసీమ పంపులు ముఖ్యమంత్రి ఆన్ చేయించాడని చంద్రబాబు వివరించారు.

వ్యవసాయానికి, గృహావసరాలకు సోలార్ విద్యుత్‌ను వినియోగిస్తే జల విద్యుత్ ఆదా అవుతుంది, కార్లు, బైకులు కూడా రీచార్జ్ చేసుకోవచ్చు.. ఎండతో, గాలితో విద్యుత్ ఉత్పాదనచేసి పంప్డ్‌ఎనర్జీ తయారు చేస్తే యూనిట్ విద్యుత్ రెండు మూడు రూపాయలకే లభిస్తుందని చంద్రబాబు వివరించారు.

**ప్రశ్నలు, సమాధానాలు**

రచ్చబండలో పాల్గొన్న రైతులు వారి కష్ట, నష్టాలను వివరించినప్పుడు చంద్రబాబు ఆవేదనకు గురయ్యారు. రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు:



**ప్రశ్న 1:** పనిలేక నేతన్నలకు కుటుంబ పోషణ భారమైంది, మా ఊరిలో 250 మంది నేత కార్మికులుంటే 35 మందికే ప్రభుత్వ సాయం అందుతోంది. పరిష్కారమేంటి? (సత్తిబాబు)

**సమాధానం:** బటన్ నొక్కా.. బటన్ నొక్కా అంటూ పదే పదే చెప్పే ముఖ్యమంత్రి నేత కార్మికుల్ని ఈ విధంగా నిర్లక్ష్యం చేయడం దుర్మార్గం. వ్యవసాయం తరువాత ఎక్కువ మంది అధారపడేది నేత పనిమీదే. కూర్చొని మగ్గం పై పనిచేయడం తప్ప వారు మరో పని చేయలేరు... వారికి అరోగ్య సమస్యలు కూడా ఎక్కువ. చేనేత కార్మికుల కోసం దసరా లోపు కొత్త పాలసీ ప్రకటిస్తాను. అధికారంలోకి వచ్చాక అందరినీ ఆదుకుంటాను. ఏడిద గ్రామానికి వచ్చి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. ఆయన వస్తే నేను కూడా వస్తా. అందరినీ అన్ని సమయాల్లోనూ మోసగిస్తున్నాడు కనుకనే ముఖ్యమంత్రిని నేను సైకో అంటున్నాను.

**ప్రశ్న 2:** ఉద్యోగం చేస్తూ కౌలు భూమితో వ్యవసాయం చేస్తున్నాను. మీరు ప్రతి రైతుకు ఇస్తామంటున్న రూ. 20 వేలు కౌలు రైతులకు కూడా ఇస్తారా? రైతులకు రుణాలివ్వడానికి బ్యాంకులు నిరాకరిస్తున్నాయి. (వరసా శ్రీను, వడ్లమూడి గ్రామం)

**సమాధానం:** రైతుల్ని ఆదుకునే బాధ్యత నాది. భూమిని నమ్ముకున్న ప్రతి రైతుకి న్యాయం చేస్తా. పలు ప్రోత్సాహకాలిచ్చి.. గిట్టుబాటు ధర అందేలా చూసి అందర్నీ ఆదుకుంటా.

**ప్రశ్న 3:** వ్యవసాయం చేయాలంటే రైతులు భయపడుతున్నారు. విపత్తులు వస్తే ప్రభుత్వం స్పందించటంలేదు. రైతు భరోసా నిజమైన రైతులకు అందటంలేదు. టీడీపీ ప్రభుత్వం రాగానే రైతులకు వేతనం ఇవ్వాలి.. రైతులే పంటల ధర నిర్ణయించేలా చూడాలి. (శ్రీనివాస రెడ్డి)

**సమాధానం:** నేనూ రైతు బిడ్డనే.. రైతు కష్టం నాకు తెలుసు. వారిని ఏ విధంగా ఆదుకోవాలో నాకు తెలుసు. రైతులు బాగుంటేనే దేశం, రాష్ట్రాలు బాగుంటాయి. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయటానికి పంటల ఉత్పత్తి, విక్రయాలకు సంబంధించి పటిష్టమైన చర్యలు చేపడతాం. సరైన బీమా విధానాలతోపాటు గిట్టుబాటు ధర ద్వారా రైతులకు అండగా ఉంటా.

**ప్రశ్న 4:** వరి పండించడం ఎంత కష్టమో.. ధాన్యం అమ్ముకోవటం అంత కష్టంగా ఉంది. ధాన్యాన్ని లారీల్లో మిల్లులకు తరలించటం కష్టంగా ఉంది. తేమ పేరిట రూ.1100, రూ.1200 మాత్రమే చెల్లిస్తున్నారు. పరిస్థితి దుర్భరంగా ఉంది. (డేనియల్, ఏడిద గ్రామం)

**సమాధానం:** రైతులను ఈ విధంగా కష్టాలకు గురిచేయటం చాలా దారుణం. ధాన్యానికి రూ.1530 చెల్లించాల్సి ఉంటే మోసం చేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. ఆరు నెలల్లో ఈ ప్రభుత్వం పోతుంది. మన ప్రభుత్వం రాగానే రైతుని రాజుగా చేయటానికి పటిష్టమైన అన్ని చర్యలు చేపడతాం. జగన్ రెడ్డి రద్దు చేసిన పలు పథకాలను తిరిగి ప్రవేశపెడతాం. రైతుకు అండగా ఉంటాం. కష్టకాలంలో రైతులకు ఉపయోగపడటానికి అన్న క్యాంటీన్లు పెడతాం.

## విద్యుత్ ఉద్యోగుల మహాధర్నా వాయిదా

అమరావతి: ఈ నెల 17వ తేదీన విజయవాడలోని విద్యుత్‌సౌధ వద్ద తలపెట్టిన మహా ధర్నాను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు విద్యుత్ ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ ప్రకటించింది. విద్యుత్ ఉద్యోగులకు మెరుగైన వేతన సవరణ, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతూ ఉద్యమ కార్యాచరణ ఇచ్చామని విద్యుత్ ఉద్యోగుల కార్మిక సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ సుబ్బిరెడ్డి తెలిపారు. ఈ అంశంపై అగస్టు 17వ తేదీన విద్యుత్ సౌధ వద్ద తలపెట్టిన మహాధర్నాను తాత్కా లికంగా వాయిదా వేస్తున్నామని ప్రకటిం చారు. పోలీసులు ఈ ధర్నాకు అనుమతి నిరాకరించిన నేపథ్యంలో దీన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు తెలిపారు. ధర్నాకు అనుమతించేలా పోలీసులను ఆదేశించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తున్నామని వెల్లడించారు.

కోర్టు నుంచి ఆదేశాలు వచ్చిన అనంతరం మహాధర్నా తేదీని ప్రకటిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే విద్యుత్ ఉద్యోగులకు కూడా కనీసం 28 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యుత్ ఉద్యోగులకు ప్రకటించిన 8శాతం ఫిట్‌మెంట్‌ను పోరాట కమిటీ అంగీకరించడం లేదన్నారు. కాంట్రాక్టు కార్మికులకు 20 పీఆర్సీ ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. థర్డ్ పార్టీ విధానాన్ని తొలగించి విద్యుత్ యాజమాన్యాలే నేరుగా కార్మికులకు వేతనం ఇవ్వాలన్నారు.

కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ఈ నెల 10వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలోకి విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ప్రకటించింది. అనంతరం రాష్ట్రంలోని విద్యుత్ ఉద్యోగులతో ఏపీ ప్రభుత్వం జరిపిన చర్చలు ఫలించాయి. దీంతో విద్యుత్ ఉద్యోగులు తలపెట్టిన ఆందోళన కార్యక్రమాన్ని విరమించారు. సమ్మె నోటీసు ఉపసంహరించుకున్నారు. అయితే ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందంపై జేఏసీలోని కొన్ని విభాగాలు విభేదించాయి. ఈ ఒప్పందంలో తమకు న్యాయం జరగలేదని పేర్కొంటూ ఆందోళన కొనసాగిస్తున్నాయి. ఇందులో భాగంగానే ఈ నెల 17న విద్యుత్ సౌధ వద్ద మహా ధర్నాకు పిలుపు ఇచ్చాయి.

## సర్పంచ్ ఎన్నికల్లో వైసీపీ తరపున వాలంటీర్లు ప్రచారం

*నిరోధించేలా తక్షణం ఆదేశాలు జారీ చేయాలి*
*రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు టీడీపీ*
*పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్లరామయ్య ఫిర్యాదు*

అమరావతి: రాష్ట్రంలోని పలు పంచాయతీలకు జరుగుతున్న ఉప ఎన్నికల్లో పలు ప్రాంతాల్లో అధికార వైసీపీ తరపున వార్డు వాలంటీర్లు నిబంధనలకు విరుద్ధంగా బహిరంగంగానే ప్రచారం చేస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిని నిరోధించేలా తక్షణం ఆదేశాలు జారీ చేయాలని బుధవారం రాసిన లేఖలో కోరారు. ఎన్నికల సంఘం అదేశాలను, నియమ, నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు.. ప్యాపిలి 2 వ వార్డు ఎన్నికల్లో వాలంటీర్లు వైసీపీకి ప్రచారం చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. ఇదొక్కటే కాదని, ఇటువంటివి రాష్ట్రం మొత్తం జరుగుతున్నాయన్నారు. విజయ నగరం జిల్లా, పెంట్రశ్రీరాంపురం సర్పంచ్ ఎన్నికల్లో సైతం గ్రామ వాలంటీర్లు, వీఆర్ఏ, కలెక్టరేట్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు వైసీపీకి ప్రచారం చేస్తున్నారు. అన్నమయ్య జిల్లా, లక్కిరెడ్డిపల్లి పంచాయతీలో సైతం వాలంటీర్లతో సహా అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు వైసీపీకి ప్రచారం చేస్తున్నారు. నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహించలేకపోవడం చూస్తుంటే అధికారులు వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. వాలంటీర్లు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనకుండా తక్షణం ఆదేశాలు జారీ చేయండి. స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరగాలంటే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తక్షణం చర్యలు తీసుకోవాలని వర్ల కోరారు.



**డీజీపీ సర్.. పోలీసు అధికారులను హెచ్చరించండి**

అనంతపూర్ జిల్లాకు చెందిన ఓ దళిత మహిళ కేసులో సమగ్ర విచారణ జరపకుండా సాకులు వెతుకుతున్న పోలీసు అధికారులు సరిగా పనిచేసేలా హెచ్చరిం చాలని రాష్ట్ర డీజీపీని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య కోరారు. ఆ మేరకు ఒక ట్వీట్ చేశారు. డీజీపీ సర్... అనంతపూర్ జిల్లాకు చెందిన ఓ దళిత మహిళపై సామూహిక అత్యాచారం చేసి, వీడియో తీసి, బ్లాక్ మెయిల్ చేసి చిత్రహింసలకు గురిచేశారని ఫిర్యాదు చేసింది. ఈ వీడియోను అందుకున్న ఓ ప్రభావవంత మైన వ్యక్తి సైతం ఆమెను బ్లాక్‌మెయిల్ చేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. పోలీసులు సమగ్ర విచారణకు బదులు సాకులు వెతుకుతున్నారు. వారిని హెచ్చరించండి.. అని వర్ల ట్వీట్ చేశారు.

## విద్యుత్ జేఏసీ నేతలతో ప్రభుత్వ చర్చలు సఫలం.. అగ్రిమెంట్లపై సంతకాలు

విజయవాడ: విద్యుత్ జేఏసీ ప్రతినిధులతో ఏపీ ప్రభుత్వ చర్చలు సఫలమయ్యాయి. ఆందోళనలు విరమించినట్లు జేఏసీ నేతలు ప్రకటించారు. ఒప్పందాల అగ్రిమెంట్లపై యూనియన్ నాయకులు సంతకాలు చేశారు.

ఈనెల 9వ తేదీన సచివాలయంలో మంత్రులు, అధికారులతో చర్చలు జరిగాయి.. ఫిట్‌మెంట్ 8శాతం, ఒక డీఏకు అంగీకరించారు.. ఆ ఒప్పందాలకు నేడు అగ్రిమెంట్లపై యూనియన్ నాయకులు సంతకాలు చేశారు. 12 ఇన్‌స్టాల్ మెంట్లుగా పీఆర్సీ, డీఏతో పెరిగిన జీతాలు వేస్తామని హామీ ఇచ్చారు.. సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో అందరూ మాతో చర్చలు జరిపినందుకు ధన్యవాదాలు.. కాంట్రాక్టు ఉద్యోగులకు 2018 నుంచి రెండు శాతం ఫిట్‌మెంట్ పెంచారు. భవిష్యత్తులో మేమంతా సంస్థ వృద్ధి కోసం పని చేస్తాం. నేటితో పీఆర్సీ సమస్య ముగిసిందని ప్రకటిస్తున్నాం.. అని విద్యుత్ జేఏసీ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి అన్నారు.

ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం అయ్యాయి.. చిన్న చిన్న అంశాలు ఉన్నా మొత్తం మీద మా డిమాండ్లను అమలు చేస్తామన్నారు.. కాంట్రాక్టు కార్మికులు అసంతృప్తిగా ఉన్నారు.. ఎరియర్స్ ఇచ్చే విషయంపై మళ్లీ చర్చిద్దామని అధికారులు చెప్పారు.. విద్యుత్ శాఖలో పని చేసే అందరికీ కొంత వరకు మేలు జరుగుతుంది.. ఉద్యోగులు కూడా బాగా పని చేసి సంస్థకు లాభాలు తేవాలి. 2026లో మంచి పీఆర్సీ ఇస్తామని మాకు హామీ ఇచ్చారు.. అని ఏపీ పవర్ జేఏసీ కో చైర్మన్ అంజయ్య తెలిపారు.

# రైతులకు గోనె సంచులు ఇవ్వలేని జగన్ మూడు రాజధానులు కడతాడా?

- సైకో పని అయిపోయింది.. ఇక దేవుడు కూడా కాపాడలేడు
- అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు తగ్గిస్తా
- టీడీపీ వస్తేనే పోలీసులకూ న్యాయం
- మండపేట సభలో చంద్రబాబు



మండపేట: రాష్ట్రంలో సైకో జగన్ పని అయిపోయిందని, ఇక దేవుడు కూడా కాపాడలేడని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. రైతులకు గోనె సంచులు కూడా ఇవ్వలేని జగన్ మూడు రాజధానులు కడతాడా అని ప్రశ్నించారు. జగన్ పాలన రైతుకు శాపంగా మారిందన్నారు. ప్రజల భవిష్యత్‌కు నాది గ్యారెంటీ అని చెప్పడానికి తాను వచ్చానన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేటలో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలోభాగంగా బుధవారం రాత్రి రాజారత్నం సెంటర్ నుంచి కలువపువ్వు సెంటర్ వరకు రోడ్‌షో నిర్వహించి, అనంతరం కలువపువ్వు సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ తాను భవిష్యత్ తరాలకు ఏంకావాలో ఆలోచించి ఒక విజన్ ఇచ్చే వ్యక్తిని అన్నారు. గతంలో నా విజన్‌ను 420 అన్నవాళ్లు 420గానే మిగిలిపోయారన్నారు. విజన్ చెప్పాం... చెప్పి చూపించాం. మండపేట తెలుగు దేశంపార్టీకి కంచుకోట. తాపేశ్వరం కాజా అంత తియ్యని మనసున్నవాళ్లు ఇక్కడి ప్రజలు. వరుసగా మూడు సార్లు మండపేటలో తెలుగు దేశం జెండా ఎగిరింది. అదీ మండపేటలో పార్టీకి ఉండే బలమని చంద్రబాబు అన్నారు.

**విభజన కష్టాలు ఉన్నప్పటికీ..**

2014లో విభజన కష్టాలు ఉన్నా.... పెన్షన్ పెంచాను....సాగునీటి ప్రాజెక్టులు కట్టాను....రోడ్లు వేశాను....ఉద్యోగాలు ఇచ్చానని చంద్రబాబు అన్నారు. మరి ఇప్పుడు ఉద్యోగాలు లేవు...ఖర్చులు పెరిగాయి... అన్నింట్లోనూ ప్రభుత్వం బాదుడే బాదుడు. ఇసుక మాఫియా మీ ఊళ్లో కూడా ఉంది. నెలకు ఇసుక ద్వారా రూ. 300 కోట్లు దోచేస్తున్నారు. ఈ ఇసుక కాంట్రాక్టులు ఎవరికి ఇచ్చారు. గుట్టలు గుట్టలుగా ఉన్న ఇసుక ఎటు వెళుతుంది. ఇసుక మాఫియాతో భవననిర్మాణ కార్మికులు దెబ్బతిన్నారు. జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మద్యపాన నిషేధం అన్నాడు...చేశాడా? రేట్లు పెంచి తాగుడు తగ్గిస్తాను అన్నాడు. నిజంగా తగ్గిందా...మద్యం అమ్మకాలు పెరిగాయా లేదా చెప్పాలి. చిన్న చిన్న షాపుల్లో కూడా గూగుల్ పే ద్వారా సొమ్ము చెల్లిస్తుంటే మరి మద్యం షాపుల్లో ఎందుకు ఆన్ లైన్ పేమెంట్లు తీసుకోవడం లేదు. ఇంత టెక్నాలజీ పెరిగితే ఆన్ లైన్ పేమెంట్ ఎందుకు లేదు. అంటే జగన్ దొంగ అని అర్థం అయ్యింది. ఆ దొంగను జైల్లో పెట్టాల్సిందే. మద్యం అక్రమ అమ్మకాల వల్ల ప్రజా కోర్టులో జగన్ కు శిక్ష తప్పదు. మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి వేల కోట్లు అప్పులు చేస్తున్నాడని చంద్రబాబు మండిపడ్డారు.

**అప్పులు తెచ్చిన సొమ్మంతా ఎటు వెళుతోంది?**

జగన్ 10లక్షల కోట్ల అప్పులు చేశాడు. ఆ సొమ్ము ఎటుపోయిందని చంద్రబాబు ప్రశ్నించారు. కాలువలు తవ్వాడా... బిల్డింగ్‌లు కట్టాడా....రోడ్లు వేశాడా. కాలువల్లో పూడికతీత కూడా ఎందుకు తీయలేకపోతున్నాడు. నాడు లేని ఈ పరిస్థితి ఇప్పుడే ఎందుకు ఉంది. నాడు కరెంట్ చార్జీలు పెరగలేదు..మరి ఇప్పుడు కరెంట్ చార్జీలు ఎందుకు పెరిగాయి. రాబోయే రోజుల్లో కరెంట్ చార్జీలు పెంచను...పైగా కరెంట్ చార్జీలు తగ్గిస్తా. మీ ఊళ్లోనే కరెంట్ ఉత్పత్తి చేసి మీ దగ్గరే పంపిణీ చేసే వ్యవస్థను తీసుకువస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు.

**పేదలు -పెత్తందారులు అంటూ పెద్దపెద్ద మాటలు**

జగన్ రూ.10 ఇచ్చి...100 దోచేస్తున్నాడు. మళ్లీ పైగా పేదలు -పెత్తందారులు అంటూ జగన్ పెద్ద పెద్ద మాటలు చెపుతున్నాడని చంద్రబాబు విమర్శించారు. పేదరికం పోయేవరకు నేను పనిచేస్తా... సంపదసృష్టిస్తా... సంపద పేదలకు పంచుతా. జగన్‌కు దోపిడీ చేయడం దాచుకోవడమే తెలుసు. పేదల పొట్టకొట్టడం...తన పొట్టనింపుకోవడమే ముఖ్యం. జగన్ అవినీతితో పేదల రక్తం తాగుతున్నాడు. అవినీతి పోతే పేదరికం పోతుంది... అభివృద్ధి జరుగుతుందని చంద్రబాబు అన్నారు.

**కుదేలైన రవాణా రంగం**

రాష్ట్రంలో రవాణా రంగం ప్రభుత్వ పన్నులకు కుదేలు అయ్యిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. లారీలపై గతంలో రూ. 200 ఉండే గ్రీన్ టాక్స్ ను జగన్ రూ. 30 వేలు చేశాడు. దేశంలో ఎక్కువ పెట్రో ధరలు ఉండే రాష్ట్రం మన రాష్ట్రమేనన్నారు.

**సూపర్ సిక్స్‌లో భాగంగా పలు పథకాలు..**

తెలుగుదేశం సూపర్ సిక్స్ కార్యక్రమాలు ప్రకటించింది. దానిలో భాగంగా పలు పథకాలు అమలు చేస్తామని చంద్రబాబు చెప్పారు. వాటి గురించి వివరించారు.

**మహిళలను మహాశక్తిగా మార్చే పథకమే మహాశక్తి**

ఆడబిడ్డ నిధి: 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 ఇస్తాం.

తల్లికి వందనం: బిడ్డల చదువుకు ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు ఇస్తాం.

దీపం పథకం: ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం.

ఉచిత ప్రయాణం: మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.

యువగళం: 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తాం.

అన్నదాత: అన్నదాతకు ఏడాదికి రూ. 20 వేలు. సబ్సిడీలు కొనసాగిస్తాం

ఇంటింటికి మంచినీరు - బీసీలకు రక్షణ చట్టం- పూర్ టు రిచ్‌పూ4

జాబు రావాలి అంటే బాబు రావాలి. జగన్ ఇచ్చింది రూ. 5వేల జీతం వచ్చే ఉద్యోగాలు మాత్రమేనని చంద్రబాబు అన్నారు.

**అన్నదాతను ఆదుకుంటాం**

రాష్ట్రంలో వ్యవసాయం దెబ్బతిన్నది.. అధికారంలోకి వచ్చిన తరువాత అన్నదాతను ఆదుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. దేశానికి అన్నం పెట్టే రైతుకు మంచి చేస్తా. దెబ్బతిన్న ఆక్వారంగాన్ని ఆదుకుంటాం. చేనేత కార్మికులకు గత ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తాం. మా హయాంలో 50 ఏళ్ల కే చేనేతలకు పెన్షన్ ఇచ్చాం. 1.11 లక్షల మందికి పెన్షన్ ఇచ్చాం. సొంత మగ్గాలపై 40 శాతం సబ్సిడీ ఇచ్చాం. మగ్గాల ఆధునీకరణతో పాటు అనేక అంశాలపై సబ్సిడీలు ఇచ్చాం. చనిపోయిన చేనేత కార్మికులకు చంద్రన్న బీమా కింద సాయం చేశాం. ఏడిద గ్రామంలో 250 మగ్గాలు ఉంటే 35 మందికి మాత్రమే చేనేత నేస్తం అందించారు. రానున్న రోజుల్లో చేనేతల కోసం ప్రత్యేక విధానాలు ప్రకటిస్తాం.

**టీడీపీ వచ్చాక పోలీసులకు న్యాయం చేస్తాం**

గతంలో ఈ పోలీసులే ముఠా కక్షలను, ఉగ్రవాదాన్ని అణిచివేశారు.. కానీ నేడు ఈ సైకో పాలకుల వల్ల కొందరు పోలీసులు గాడి తప్పారని చంద్రబాబు అన్నారు. పోలీసులు రాత్రింబవళ్లు పనిచేస్తారు...ప్రజలకు రక్షణగా నిలుస్తారు. నేను పోలీసులను ఎంతో గౌరవించాను. అయితే ఆ పోలీసులకు ఇవ్వాల్సిన సరెండర్ లీవుల సొమ్ము ఇవ్వడం లేదు....డీఏలు ఇవ్వడం లేదు...వాళ్లకు రావల్సిన నిధులు ఇవ్వడం లేదు. మళ్లీ టీడీపీ వచ్చిన తరువాత పోలీసులకు న్యాయం చేస్తాం. ప్రభుత్వం ఒత్తిడి చేసినా తప్పు చేయను అని పోలీసులు ఖరాకండిగా చెప్పాలి.

**జగన్ ఎన్ని ఇళ్లు కట్టాడు?**

మండపేటలో 400 కోట్లు ఖర్చు పెట్టి 6 వేల టిడ్కో ఇళ్లు నిర్మించాం.. కానీ ఈ ప్రభుత్వం మనం కట్టిన ఇళ్లకు రంగులు వేసుకుంది కానీ ఇళ్లు పేదలకు ఇవ్వలేదని చంద్రబాబు అన్నారు. పెయింట్ పై ఉండే ప్రేమ పేదలపై లేని ప్రభుత్వం ఇది. రూరల్‌లో లక్షల సంఖ్యలో ఇళ్లు కట్టాం..మరి జగన్ నేడు ఎన్ని ఇళ్లు కట్టాడో చెప్పాలి. పక్క నియోజకవర్గంనుంచి వైసీపీకి ఒక నాయకుడు వచ్చాడు. అయనది అంతా దోపిడీనే. ఇతని మనుషుల దోపిడీకి ఏకంగా రూ.10 కోట్లు జరిమానా వేశారు. ద్వారపూడిలో ప్రభుత్వ భూముల్లో అక్రమ మైనింగ్ చేస్తున్నారు. దీనిపై ప్రజలు ప్రశ్నించాలి కదా. మండపేట టౌన్ కు మన హయాంలో మాస్టర్ ప్లాన్ ఇచ్చాం. అయితే ఇప్పుడు తాము చెప్పిన రేటుకు అమ్మకపోతే మాస్టర్ ప్లాన్ లో మార్పులు చేసి భూములు లాక్కుంటా అని బెదిరిస్తున్నారు. మిడిల్ ఇన్ కం గ్రూప్ కు భూసేకరణ అని బెదిరించి 22 ఎకరాలు తక్కువ రేటుకే కొట్టేసి 60 కోట్లు అక్రమంగా సంపాదించారు

**వాలంటీర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి**

వాలంటీర్లు వ్యక్తిగత వివరాలు సేకరిస్తున్నారు.. వాలంటీర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలను కోరుతున్నానని చంద్రబాబు అన్నారు. మనం అధికారంలోకి వచ్చిన తరవాత తిరిగి అన్న క్యాంటీన్లు వస్తాయి. పిల్లలకు విదేశీ విద్య వస్తుంది...చంద్రన్న బీమా వస్తుంది..పెళ్లి కానుక కూడా వస్తుంది.

**ఇప్పుడు జరుగుతున్నది క్యాష్ వార్**

ఇప్పుడు జరుగుతుంది క్లాస్ వార్ కాదు...క్యాష్ వార్ అని చంద్రబాబు అన్నారు. జగన్ అవినీతిపై, నేరాలపై పోరాటం జరుగుతోంది. మహిళలపై జరుగుతున్న నేరాలపై ఈ సైకో సీఎం ఒక్కసారి అయినా సమీక్ష నిర్వహించారల? రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అనేది ఉందా.....ఒక ఎమ్మెల్సీ కారు డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేశారు. వీళ్లు నాయకులా....అంగల్లు గ్రామంలో నాపై దాడి చేసి....నాపైనే హత్యాయత్నం పెట్టారు. నాడు ఎన్ఎస్జీ కమాండోలు నన్ను కాపాడారు. బాబాయి హత్య చేసి నాపై నెట్టారు. రేపు కోడికత్తి నిందితుడిని జైల్లో చంపేసి అది కూడా నేను చేశాను అంటారు. మండపేట నుంచి చెపుతున్నా భవిష్యత్‌కు గ్యారెంటీ నాది. ఎన్నికల్లో పనిచేయాల్సిన బాధ్యత మీది. ఒక్క చాన్స్ మన పాలిట శాపంగా మారింది. మళ్లీ రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. జగన్ వల్ల రాష్ట్రానికి ఉన్న బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింది. సాగునీటి ప్రాజెక్టులపై యుద్ధభేరి కార్యక్రమంలో నేను ప్రశ్నిస్తే...ఒక్కమంత్రి కూడా సమాధానం చెప్పలేదు. సైకోను, మతిస్థిమితం లేని వ్యక్తిని ఎవరైనా సర్పంచ్ గా పెట్టుకుంటారా...మరి సీఎంగా జగన్‌ను ఎలా పెట్టుకుంటాం. వైసీపీ ప్రభుత్వానికి ఎక్స్పైరీ డేట్ వచ్చేసింది. 6 నెలల్లో ఇంటికి పోతుందని చంద్రబాబు స్పష్టం చేశారు.

# సరిగా సాగుతున్న చంద్రయాన్-3 ప్రయాణం

- జాబిలికి 163 కిలోమీటర్ల దగ్గరలో అంతరిక్ష నౌక
- కక్ష్య తగ్గింపుకు ఇస్రో చర్య సఫలం
- ఈ నెల 23న చంద్రునిపైకి దిగనున్న చంద్రయాన్-3

అత్యంత ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-3 ప్రయోగం ఆశించిన విధంగా ముందుకు సాగుతోంది. మన అంతరిక్ష నౌకను చంద్రునికిదగ్గరగా చేర్చేందుకు కక్ష్య మార్పిడికి బుధవారంనాడు ఇస్రో(భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ) చేపట్టిన చర్యసఫలం కావడంతో చంద్రయాన్-3 జాబిలికి 163కిలోమీటర్ల దగ్గరకుచేరింది. షెడ్యూల్ ప్రకారం అంతరిక్ష నౌక వచ్చే బుధవారం చంద్రుని ఉపరితలంపై దిగనుంది.

"బుధవారంనాడు చంద్రయాన్-3 కక్ష్యమార్పిడికి చేపట్టిన చర్య విజయవంతమైంది. దీంతో ఆశించినట్లుగానే చంద్రగ్రహం నుంచి 153 కిలోమీటర్లు-163 కిలో మీటర్ల కక్ష్యలో చంద్రయాన్-3 అంతరిక్ష నౌక పరిభ్రమిస్తోంది. దీంతో భూమి నుంచి కక్ష్య మార్పిడికి చపట్టాల్సిన చర్యలన్నీ పూర్తయ్యాయి" అని ఇస్రో తెలిపింది.

చంద్రుని ఉపరితలంపై దిగటానికి ఇస్రో చేస్తున్న రెండవ ప్రయత్నం చంద్రయాన్-3. 2019లో చేసిన మొదటి ప్రయత్నం చివరి క్షణాల్లో కొన్ని సాంకేతిక కారణాల వలన విఫలమైంది. చంద్రయాన్-3 సఫలమైతే జాబిలిపై అంతరిక్ష నౌకను విజయవంతంగా దించిన నాల్గవ దేశంగా ఇండియా ఖ్యాతి గడిస్తుంది. అమెరికా, రష్యా, చైనాలు ఈ దిశలో విజయం సాధించాయి.



ఈ నెల 6వ తేదీన చంద్రయాన్-3 అంతరిక్ష నౌక నుండి వచ్చిన భూమి, చంద్రుని ఫొటోలను ఇస్రో బుధవారం నాడు విడుదల చేసింది.

చంద్రుని దక్షిణ ధృవంపై చంద్రయాన్-3ని దింపటానికి ప్రయత్నం చేస్తున్న ఇస్రో ఇక ప్రొపల్షన్ మాడ్యుల్ నుంచి ల్యూనార్ మాడ్యుల్ ను వేరుచేసే చర్యపై దృష్టి కేంద్రీకరిస్తుంది. గత వైఫల్యం అనుభవంలో చంద్రయాన్-3 విజయం కోసం ల్యాండర్ డిజైనులో ఇస్రో మార్పులు చేసింది. గత ప్రయోగంలో అంతరిక్ష నౌక దిగటానికి 500 చదరపు మీటర్ల ప్రాంతాన్ని ఇస్రో ఎంచుకోగా ఈసారి 4 కిలోమీటర్లు X 2.4 కిలోమీటర్ల వైశాల్యంకల ప్రాంతాన్ని ఎంచుకున్నారు.

చంద్రుని దక్షిణ ధృవం పై ల్యాండర్ ను దించటం అక్కడి ఉపరితల పరిస్థితుల దృష్ట్యా క్లిష్టమైనది. అయినా.. అట్టి ప్రయత్నం చేస్తున్న మొదటి దేశం ఇండియా. ఈ ప్రాంతంలోని గుంటలు సూర్యరశ్మి తాకని ఘనీభవించిన మంచుతో కూడి ఉంటాయి. ఈ కారణంగా ఆ మంచులో చిక్కుకున్న పదార్థాలు కోట్లాది సంవత్సరాలుగా ఎట్టి మార్పు చెంది ఉండవు. ఈ కారణంగా మొదటి జీవరాసులకు సంబంధించిన విలువైన సమాచారం దొరికే అవకాశం ఉండటంతో ఇస్రో చంద్రయాన్ -3 ని జాబిలి దక్షిణ ధృవంపై దించటానికి ప్రణాళికలు రచించింది.

ఈ లోగా గత శుక్రవారంనాడు రష్యా 47 సంవత్సరాల తరువాత చంద్రునిపైకి అంతరిక్ష నౌకను పంపే ప్రయత్నంలో లూనా 25 మిషన్ ను చేపట్టింది. అమెరికా కూడా ఆర్టెమిస్ పేరుతో అదేపనిలో ఉంది. చంద్రగ్రహంపై అమూల్యమైన ఖనిజ వనరులు లభించే అవకాశం ఉండటంతో జాబిలి పట్ల ఆసక్తి పెరిగింది.

# హలో లోకేష్... గ్రాండ్ సక్సెస్




మంగళగిరిలో బుధవారం నాడు జరిగిన హలో లోకేష్ కార్యక్రమం భారీగా విజయవంతం అయింది. వేలాది సంఖ్యలో ఎక్కువగా యువత హాజరైన కార్యక్రమం...అద్యంతం ఎంతో జోరుగా హుషారుగా సాగింది. వ్యాఖ్యాతగా వ్యవహరించిన మహాసేన రాజేశ్ వ్యాఖ్యలతో కార్యక్రమం అసాంతం హూషారుగా నడించింది. జగన్ చీకటి పాలనపై వేసిన ప్రశ్నలతో పాటు తమ భవిష్యత్తు గురించి సంధించిన ప్రశ్నలు, వ్యక్తి గత ప్రశ్నలకు కూడా లోకేష్ సమాధానాలకు భారీ స్పందన లభించింది. ఇప్పటి వరకు జరిగిన యువగళం పాదయాత్రలో బుధ వారం జరిగిన హల్ లోకేష్ కార్యక్రమమే హైలేట్‌గా నిలచిందని హాజరైన వారు అన్నారు.

చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తాయని, మొదటి వందరోజుల్లోనే విశాఖకు ఐటీ పరిశ్రమలు తెస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి సమీపంలోని యర్రబాలెంలో బుధవారం నిర్వహించిన హలో లోకేష్ కార్యక్రమంలో తమ భవిష్యత్తుపై యువత వ్యక్తంచేసిన సందేహాలకు లోకేష్ విస్పష్టమైన సమాధానాలిచ్చారు. కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మహాసేన రాజేష్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. యువనేత లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రానికి పరిశ్రమలు రాబట్టేందుకు తమ వద్ద చంద్రబాబు అనే బ్రాండ్ ఉందని, ఆ బ్రాండ్ తోనే గతంలో కియా, టీసీఎల్, ఫ్యాక్స్ కాన్, సెల్ కాన్ వంటి ప్రఖ్యాత పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయని చెప్పారు. అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ప్రజారాజధాని అమరావతిని పూర్తిచేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఉద్యోగాల్లేక తీవ్ర నిరాశ, నిస్పృహల్లో ఉన్న యువత గళాన్ని సైకో ప్రభుత్వానికి విన్పించేందుకే యువగళం పాదయాత్ర ప్రారంభించానని అన్నారు. తప్పుచేయలేదు కాబట్టే ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతున్నా. గత నాలుగేళ్లుగా యూనివర్సిటీలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చారు. విశ్వవిద్యాలయాల్లో రాజకీయ జోక్యాన్ని తొలగించి, విద్యాప్రమాణాల పెంపుదలకు కృషిచేస్తాం.

## విద్యావ్యవస్థలో సమూల ప్రక్షాళన

టీడీపీ అధికారంలోకి వచ్చాక కేజీ నుంచి పీజీ వరకు విద్యావ్యవస్థలో సమూల ప్రక్షాళన చేస్తాం. చదువు పూర్తయ్యేటప్పటికి రెడీ టు జాబ్ యువతను తయారు చేస్తాం. పాత ఫీజు రీఎంబర్స్‌మెంట్ విధానాన్ని అమలుచేసి విద్యార్థుల కష్టాలకు చెక్ పెడతాం. ఇప్పటికే అయా విద్యాసంస్థల్లో ఉండిపోయిన 2లక్షలమంది సర్టిఫికెట్లను వన్ టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా విద్యార్థులకు ఇప్పిస్తాం. రాజకీయాల్లో యువతను ప్రోత్సహించాలని నిర్ణయించాం. రాబోయే ఎన్నికల్లో యువతకు 40శాతం సీట్లు ఇవ్వాలన్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నాం. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం నుంచే ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీచేస్తాం. యుపిఎస్‌సి మాదిరి ఎపిపిఎస్సీని పటిష్ట పర్చి, నిర్ణీత సమయాల్లో ఉద్యోగాలకు పరీక్షలు, ఇంటర్వ్యూలు, నియమకాలు జరిగే లా చర్యలు తీసుకుంటాం. మహిళలకు అన్యాయం జరిగితే గన్ కంటే ముందు వస్తానన్న జగన్... రాష్ట్రంలో ప్రతిరోజూ మహిళలపై దాడులు, అత్యాచారాలు జరుగుతుంటే ఎందుకు వెళ్లలేదు? లేని దిశ చట్టం కారణంగానే కామాంధులు రోడ్లపై ధైర్యంగా తిరగగలగుతున్నారు. టీడీపీ వచ్చాక మహిళలవంక చూడాలంటేనే భయపడేలా చట్టాలను కఠినంగా అమలుచేస్తాం. గత నాలుగేళ్లుగా యువత ఉద్యోగాల్లేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయి. ఏపీలో ఉద్యోగాల్లేక పొరుగు రాష్ట్రాలకు వలసవెళున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ, ప్రైవేటు, స్వయం ఉపాధి రంగాల్లో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. చంద్రబాబు సీఎం అయితే రాష్ట్రం మళ్లీ గాడిలో పడుతుంది. అంతిమంగా పేదరికం లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని యువనేత నారా లోకేష్ చెప్పారు.

## జగన్ విధ్వంసానికి బ్రాండ్‌అంబాసిడర్

186 రోజులు 7 ఉమ్మడి జిల్లాల్లో దాదాపు 2,500 కి.మీ మేర యువగళం పాదయాత్ర సాగింది. ఈ పాదయాత్రలో నాకు రెండు స్పష్టంగా కనబడుతున్నాయి.. చంద్రబాబు పరిశ్రమలకు, అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్. ఫాక్స్ కాన్, కియా, హెచ్ సీఎల్, టీసీఎల్, అపోలో లాంటి 40 వేల పరిశ్రమలు రావడంతో రాష్ట్రంలోని యువతకు 6 లక్షల ఉద్యోగాలు వచ్చాయి. జగన్ విధ్వంసానికి, గంజాయికి బ్రాండ్ అంబాసిడర్. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక, యువత పక్కరాష్ట్రాలకు తరలిపోతున్నారు. బూమ్ బూమ్, అంధ్రా గోల్డ్, ప్రెసిడెంట్ మెడల్‌కు జగన్ అంబాసిడర్. దేశంలోనే తొలిసారిగా ఫాక్స్ కాన్ ఏపీకి తీసుకొస్తే దాన్ని తెలంగాణకు తరిమేశారు. అత్యధిక రాష్ట్రానికి పన్నులు చెల్లించే అమర్ రాజాను కూడా పక్క రాష్ట్రానికి తరిమారు. రాష్ట్రంలో భారీ పవర్ కట్ లతో పరిశ్రమలు నష్టపోతున్నాయి. జగన్ పాలనలో మన రాష్ట్రం జోక్ ఆఫ్ ఇండియాగా మారింది. రాష్ట్రాన్ని అందరూ ఎగతాళి చేస్తున్నారు.

## యువతకు కావాల్సిందేమిటి?

యువతకు నేను 5 ప్రశ్నలు వేస్తున్నా.

1. మీకు నెలకు రూ.5 వేల జీతం వచ్చే ఉద్యోగం కావాలా..రూ.50 వేల ఉద్యోగం కావాలా?
2. బూబ్ బూమ్, ప్రెసిడెంట్ మెడల్ లాంటి పరిశ్రమలు కావాలా.. కియా, ఫాక్స్‌కాన్, హెచ్.సీఎల్ లాంటి పరిశ్రమలు కావాలా.?
3. ఏపీ..జాబ్ కేపిటల్ ఆఫ్ ఇండియా కావాలా.. గంజాయి కేపిటల్ ఆఫ్ ఇండియా కావాలా?
4. ఇక్కడి యువతకు పక్క రాష్ట్రాల్లో ఉద్యోగాలు కావాలా.. ఉద్యోగాల కోసం ఇక్కడికి వచ్చే రాష్ట్రం కావాలా?
5. రాజధాని లేని రాష్ట్రం కావాలా.. అమ్మలాంటి అమరావతి రాజధాని ఉన్న రాష్ట్రం కావాలా?

## మార్పు కోరుకుంటే ఓటేయండి

సమాజంలో మనం కోరుకునే మార్పు రావాలనుకునేవారు.. ఆ మార్పు ముందు మనలోనే రావాలని గాంధీ అన్నారు. మీరు ఏ మార్పు కోరుకుంటున్నారో.. ఆ మార్పు కోసమే వచ్చే ఎన్నికల్లో మీరు ఓటేయాలి. ఒక అంధ్రుడిగా నేను బాధపడుతున్నా.. తలదించుకునే పరిస్థితి ఉంది. రాష్ట్రంలో ఎక్కడచూసినా దాడులు,భూదందాలు జరుగుతున్నాయి. పక్క రాష్ట్రాల్లో పరిశ్రమలు వస్తున్నాయి. చంద్రబాబు సీఎం అయితేనే దారి తప్పిన రాష్ట్రం గాడిలో పడుతుంది.

## హలో లోకేష్ కార్యక్రమంలో యువత ప్రశ్నలు - లోకేష్ సమాధానాలు:

**మహాసేన రాజేశ్:** మీ వయసు చాలా తక్కువ.. మీ నాన్న 14ఏళ్లు సీఎంగా ఉన్నారు. రాజశేఖర్‌రెడ్డి 5 ఏళ్లు సీఎంగా ఉన్నారు. రాజశేఖర్‌రెడ్డి అధికారంతో కొడుకు జగన్.. 67 కంపెనీలు పెట్టుకుని లక్ష కోట్లు దోచుకున్నారు. మీరు కూడా మీ నాన్న 14 ఏళ్ల సీఎం పదవి అండతో 200 కంపెనీలు పెట్టుకుని రూ.3లక్షలు కోట్లు దోచుకోక పాదయాత్ర ఎందుకు చేస్తున్నారు?

**లోకేష్:** నా పాదయాత్ర యువత కోసం చేస్తున్నా. రాష్ట్రం అన్ని రంగాల్లో వెనక్కి పోతోంది. యువతలో చైతన్యం తీసుకొచ్చేందుకు పాదయాత్ర చేస్తున్నా. యువత సోషల్ మీడియా పోస్టు పెడితే ఈ ప్రభుత్వం కేసులు పెడుతోంది. 2019 తర్వాత నాపై 20 కేసులు పెట్టారు. రాష్ట్రం కోసం పోరాడుతున్న వారిపై కేసులు పెట్టి వేధిస్తున్నారు. యువత గళం.. ఈ సైకోకు వినిపిస్తాం.

**మహాసేన రాజేశ్:** జగన్ పాదయాత్ర చేశారు. చంద్రబాబు రక్షణ కల్పించారు. జగన్ విశాఖ ఎయిర్‌పోర్టులోకి వెళ్లి కోడికత్తితో పొడిపించుకుని డ్రామా ఆడారు. రాష్ట్రంలోని ఆసుపత్రులపై నమ్మకం లేక హైదరాబాద్ వెళ్లారు. ఈ ప్రభుత్వంతో మీరు రోజూ యుద్ధం చేస్తున్నారు.. రాళ్లు, గుడ్లు వేస్తున్నారు. ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారు. మీకు ఏరోజైనా భయం వేసిందా.?

**లోకేష్:** భయం అనే పదం వింటే మామ య్యా డైలాగ్ గుర్తుకొస్తోంది.. భయం అనే పదం నా బయోడేటాలో లేదు. ఏ తప్పు చేయని మనం ఎందుకు భయ పడాలి.? నేను తండ్రిని అడ్డం పెట్టు కుని సంపాదించు కోలేదు. యువత కోసం, ప్రజల కోసం పాదయాత్ర చేస్తున్నా.. తగ్గేదే లేదు.

**యశ్వంత్**, పెనుమూడి, దుగ్గిరాల మండలం: నేను హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నా.. వారు హమారా హైదరాబాద్ అని గొప్పగా చెప్పుకుంటున్నారు. మా రాజధాని ఏది అని చెప్పుకోవాలి.. మాకేంటి ఈ ఖర్మ.?

**లోకేష్:** 9 నెలలు ఆగితే అమరావతే మన రాజధాని అవుతుంది. దేశం మొత్తం ఏపీ వైపు చూసే విధంగా చంద్రబాబు చేస్తారు. అమరావతితో పాటు ఉమ్మడి 13 జిల్లాలు అభివృద్ధి చేస్తామని చెప్పాం. ఇచ్చిన హామీలు నెరవేర్చుతాం. టీడీపీ వచ్చాక ప్రభుత్వ, ప్రైవే ట్, స్వయం ఉపాధి రంగాల ద్వారా 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. అంధ్రులు పక్కరాష్ట్రం వైపు చూడకుండా చేస్తాం.

(మిగతా వివరాలు 6వ పేజీలో)








# హలో లోకేష్... గ్రాండ్ సక్సెస్



**జ్యోషిత:** ఏటా జాబ్ కేలండర్ విడుదల చేస్తామని గతంలో జగన్ చెప్పారు.. కానీ నాలుగే ళ్లుగా నోటిఫికేషన్లు విడుదల చేయ లేదు. సాక్షి కేలండర్ మాత్రం యేటా విడుదలచేస్తున్నారు. మీరొచ్చాక యేటా జాబ్ కేలండర్ విడుదల చేస్తారా.?

**లోకేష్:** చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు 32వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం. 2024లో టీడీపీ అధికారంలోకి వచ్చి న మొదటి యేడాదిలోనే పెండింగ్ ఉద్యోగాలన్నీ 5 ఏళ్లలో భర్తీ చేస్తాం. ఐఏఎస్, ఐపీఎస్ ఉద్యోగాలకు యూపీ పీఎస్సీ ద్వారా నోటిఫికేషన్లు వదలుతా రు.దానికి ప్రభుత్వఅనుమతి అవసరం ఉండదు. కానీ ఏపీపీఎస్సీ ద్వారా నోటిఫికేషన్లు వదలాలంటే ప్రభుత్వ అనుమతి ఉం డాలి. ఏపీపీఎస్సీలో అవినీతి జరుగు తోంది. మేము అధికారంలోకి వచ్చాక ప్రతి జనవరిలో జాబ్ కేలండర్ విడు దల చేస్తాం.. ఏం పోస్టులు విడుదల చేస్తున్నామో కూడా ముందుగానే చెప్తాం.

**మోహన్ మురళి**, పెనుమూడి, దుగ్గిరాల మండలం: రాష్ట్రం అభివృద్ధి చెందా లంటే విద్యావ్యవస్థ ముఖ్యం.. మన రాష్ట్రంలో విద్య మరుగునపడుతోంది. స్వాతంత్ర్య దినోత్సవం ఎందుకు చేసు కుంటున్నాం అంటే స్వాతంత్ర్యం వచ్చిందని మాత్రమే చెప్తున్నారు. విద్యలో రాష్ట్రానికి కీర్తి, ప్రతిష్టను తీసు కురావాలి.? మీరు వచ్చాక విద్యలో ఏం మార్పులు తీసుకొస్తారు.?

**లోకేష్:** టీడీపీ వచ్చాక కేజీ టు పీజీ కరి క్యులమ్ మార్చుతాం. రాష్ట్రాన్ని చూస్తే బాధేస్తోంది. ఉద్యోగం వచ్చే సమయా నికి యువతకు స్కిల్స్ లేక ఆగిపోతు న్నారు. ప్రత్యేకంగా ట్రైనింగ్ తీసుకుం టున్నారు. విద్యలో కరిక్యులమ్ మార్చి జాబ్ రెడీ యూత్ ని తయారు చేస్తాం. యూనివర్సిటీలన్నీ రాజకీయాలకు వేదికగా మారాయి. టాప్ 100 యూని వర్సిటీల్లో గతంలో ఏపీ యూనివర్సి టీలు ఉండేవి.. కానీ ఇప్పుడు లేవు. పొలిటికల్ అపాయింటెడ్ వీసీలను తొల గిస్తాం.. మంచి నిష్ణాతులైన వారినే వీసీలుగా నియమిస్తాం.

**అబ్దుల్ రజాక్,తెనాలి:** నేను దివ్యాంగున్ని.. సివిల్స్ కు ప్రిపేర్ అవుతున్నా. టీడీపీ హయాంలో తెనాలి మార్కెట్ యార్డు లో డీఈవోగా గతంలో ఉద్యోగం వచ్చింది. కానీ వైసీపీ వచ్చాక నన్ను తొలగించారు.ఉద్యోగం పోయినా నేను సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్నా. మా నాన్న రిక్షా తొక్కుతారు. నాకు యార్డు లో లక్ష లోన్ ఇచ్చారు. దాన్ని కూడా చెల్లిస్తున్నా. నాకు రుణాలు రాకుండా అకౌంట్ హెూల్డ్‌చేసి, బ్లాక్ చేయించా రు. ఎమ్మెల్యే శివకుమార్‌ను ఎంత బతిమాలినా వినలేదు. రుణం ఎగ్గొట్టా ననే కారణంతో అరెస్ట్ వారంట్ ఇస్తు న్నారు. మొన్నటి శనివారం సూసైడ్ కు ప్రయత్నించా. వికలాంగుడైన నా పైన వారు కర్కశంగా వ్యవహరిస్తున్నా రు. నాలుగేళ్లుగా నోటిఫికేషన్లు కోసం ఎదురు చూస్తున్నా.

**లోకేష్:** 9నెలలు ఓపిక పట్టు. యేటా జాబ్ నోటిఫికేషన్ విడుదుల చేస్తాం. పెం డింగ్ పోస్టుల భర్తీ చేస్తాం. ఎన్నికల ముందు జగన్ పాదయాత్రలో కులం, మతం అతీతంగా వ్యవహరిస్తానని చె ప్పాడు. కానీ వైసీపీ కాని వారిని వేధి స్తున్నారు. నచ్చని వారిని ఉద్యోగాల నుండి తొలగిస్తున్నారు.

**మహాసేన రాజేష్:** టీడీపీ వచ్చాక.. సంక్షే మ పథకాలు, ఫీజు రీయింబర్స్ మెం ట్‌ను తొలగిస్తారని ప్రచారం జరుగు తోంది. మీరు ఏం చెప్తారు?

**లోకేష్:** టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్ మెంట్ తొల గించారా.? అన్న క్యాంటీన్, బీమా, పెళ్లికానుక, పండుగ కానుక వచ్చింది చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే.విద్యా దీవెన.. వసతి దీవెన మాత్రం రద్దు చేస్తాం. గతం మాదిరే నేరుగా కాలేజీ లకే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తాం. మీకు ఇబ్బంది ఉండదు. తల్లిదండ్రుల కు ఇబ్బంది ఉండదు. సమయానికి మార్క్ లిస్టులు మీ చేతికి వచ్చేలా చేసే బాధ్యత టీడీపీ తీసుకుంటుంది. వసతి, విద్యా దీవెన వల్ల 2 లక్షల మందికి సర్టిఫికేట్లు రాలేదు. దీంతో విద్యార్థు లు, తల్లి దండ్రులు ఇబ్బంది పడుతు న్నారు.టీడీపీ వచ్చాక మీకు ఆ బాధలు ఉండవు.

**రమ్య, తిరువూరు:** బ్రాహ్మణి గారితో పెళ్లి ప్రతిపాదన మొదట ఎవరు తెచ్చారు. మీ మనసులో మొదట ఎలా రియాక్ట్ అయ్యారు.?

**లోకేష్:** లవ్ ఎట్ ఫస్ట్ సైట్. అమ్మా..నాన్న వచ్చివాళ్ల అభిప్రాయం చెప్పారు.యస్ అన్నాను. బ్రాహ్మణి ఒప్పుకుంది. పెళ్లి కుదిరింది.

**గంటా లహరి,ఈపూరు:** ఆడపిల్లకు న్యాయం చేయలేని పదవి ఉంటే ఎంత లేకపోతే ఎంత అని డైలాగ్ ఉంది. ఈ పరిస్థితి మీకు ఎప్పుడైనా ఎదురైందా?

**లోకేష్:** తల్లి, చెల్లికి న్యాయం చేయలేనోడు రాష్ట్రంలోని మహిళలకు న్యాయం ఏం చేస్తాడు.? గన్ కంటే ముందు వస్తాన ని సైకో జగన్ అన్నాడు. ఏపీలో ఎప్పుడూ లేనంతగా మహిళలపై దాడు లు జరుగుతున్నాయి. అనంతపురంలో వైసీపీ నేతలు మహిళా కానిస్టేబుల్‌ను బయటకు లాక్కొచ్చి కొట్టారు. రమ్య, మిస్బా ఘటనల సమయంలో జగన్ పరామర్శకు వెళ్లలేదు. ఎమ్మిగనూరు లో హజీరాబీను మానభంగం చేసి చంపేసినా జగన్ పట్టించుకోలేదు. రోజుకో మానభంగం రాష్ట్రంలో జరు గుతుంటే పట్టించుకోవడం లేదు. లేని దిశ చట్టంతో సైకో జగన్ బిల్డప్ ఇస్తు న్నాడు. మహిళల్ని ఇబ్బంది పెడుతు న్నారు. 420, బాబాయ్‌ని చంపిన నిందితులకు చంద్రబాబు వస్తే శిక్షలు పడతాయి.. 9 నెలలు ఓపిక పట్టండి మహిళలకు రక్షణ అందించే పాలన రాబోతోంది.

**జాహ్నవి, బాపట్ల:** మీరు వచ్చే అసెంబ్లీలో సీట్లలో యువతకు 40 శాతం రిజర్వే షన్లు కల్పిస్తామని చెప్పారు. ఎంతో మంది రాజకీయ నేతలు చదువుకున్న వారే ఉన్నారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తే యువత రాజకీయాల్లోకి రాలేక పోతోంది. మీరు వచ్చాక యూనివర్సి టీల్లో ఎన్నికలు నిర్వహిస్తారా.?

**లోకేష్:** 40శాతం అసెంబ్లీ స్థానాలు యువ తకు కల్పించబోతున్నాం. యువతకు పిలుపిస్తున్నా.. కలసి పోరాడదాం. ప్రజల కోసం ముందుకు నడుద్దాం. కాలేజీ స్థాయి నుండే సమస్యలపై యువత పోరాడాలి.ఇప్పుడు ఏ మార్పు కోరుకుంటున్నామో..అదే మార్పు త్వర లో వస్తుంది. యూనివర్సిటీల్లో ఎన్నిక లు పెట్టే అంశంపై చంద్రబాబుతో మాట్లాడి తప్పకుండా నిర్వహిస్తాం.

**అర్జున్, గుంటూరు:** చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు రాజధానికి ప్రపంచస్థాయి ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి తీసుకొ చ్చారు. నేను అందులో చదువుతున్నా. దగ్గర్లోనే చదువుకుని తల్లిదండ్రులకు అందుబాటులో ఉన్నా. కానీ రోడ్లు సరి గా లేవు.బస్సులో వెళ్లి డొక్కలుగుల్లవు తున్నాయి.మీరు అధికారంలోకివచ్చాక రోడ్ల పరిస్థితిని పట్టించుకుంటారా.?

**లోకేష్:** ఒక్క రాజధానిలోనే కాదు.. రాష్ట్ర మంతా రోడ్లు సరిగాలేవు.టీడీపీ వచ్చాక రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం చేపడ తాం. ఎస్ఆర్ఎం,విట్,అమృత్ లాంటి ప్రపంచ స్థాయి యూనివర్సిటీలు మన రాజధానిలో ఉన్నాయి. టీడీపీ వచ్చాక రాజధాని పనులు చేపట్టి మౌలిక వస తులు ఏర్పాటు చేస్తాం.

**రాఘూర్, నందిగామ:** చదువుకున్న యువత కు రాష్ట్రంలో అవకాశాలు చూపించడం లేదు. మీరొచ్చాక ఎలాంటి అవకాశాలు చూపిస్తారు.?

**లోకేష్:** టీడీపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఏపీకి పరిశ్రమలు తెస్తాం. మాకు చిత్తశుద్ధి ఉంది. మా దగ్గర బ్రాండ్ ఉంది. దాని పేరే సీబీఎన్. 1995లో సైబరాబాద్‌లో సైబర్ టవర్ కట్టి ఐటీ కంపెనీలు తెస్తే..కంప్యూటర్ అన్నం పెడుతుందా అన్నారు. హైటెక్ ఇప్పుడు తెలంగాణకు అన్నం పెడు తోంది. అది సీబీఎన్.. విజనరీ అంటే. మళ్లీ ఏపీకి పరిశ్రమలు తీసుకొస్తా.. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం.



**మహాసేన రాజేష్:** జగన్ రూ.5వేల జీతంగా ఇచ్చే వాలంటీర్ ఉద్యో గాలు ఇచ్చి పార్టీ పనులు చేయించుకుం టున్నారు. మీరు మంచి ఉద్యోగాలిస్తామని చెప్తు న్నారు. విదేశాలకు పంపిస్తామని అంటున్నారు. వారు విదేశాలకు వెళ్తే ఓటే యడానికి రావడం కష్టం.. మీకు ఓట్లే యరనే భయం ఉండదా.?

**లోకేష్:** విజనరీకీ.. ఫ్యాక్షనిస్టుకు ఉన్న తేడా ఇది. సొంతకాళ్ల మీద నిలబడి దేశాన్ని అభివృద్ధి చేయాలని విజనరీ పాలకు దు అనుకుంటారు. కానీ ఫ్యాక్షనిస్టు మాత్రం పరిశ్రమలు రాకూడదు. వారికాళ్ల మీద నిలబడకూడదని ఆలోచిస్తారు. అందుకే యువత విజనరీ కావాలో.. ఫ్యాక్షనిస్టు కావాలో నిర్ణయించుకోవాలి.



**జ్యోతిక, కృష్ణాయపాలెం:** ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీట్లు 50 శాతం అమ్మకానికి పెట్టారు. టాలెంట్ ఉండి పేదరికంలో ఉన్న వాళ్లు మెడిసిన చదివే పరిస్థితి ఉండకూడదా.?



**లోకేష్:** ఈ ప్రభుత్వం వచ్చాక మొదటి సారి మెడికల్ సీట్లు అమ్మే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం తెచ్చిన జీవో 100 రోజుల్లోనే రద్దు చేస్తాం. పేదరికానికి కులం, మతం, ప్రాంతం ఉండదు. పేదరికం లేని రాష్ట్రం చేయడం ప్రభుత్వాలపై ఉంది.. అ లక్ష్యంగానే మేము పని చేస్తాం. ఈ ప్రభుత్వ వచ్చాక పేదలపై భారం మోపింది. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు, 3 సార్లు బస్సు ఛార్జీలు పెంచాడు. ధరలు, పన్నులు పెంచుకుంటూ పోతున్నాడు.



**చిన్మయి,** మెకానికల్ ఇంజనీరింగ్ స్టూడెంట్: ఏపీలో స్టార్టప్స్ తగ్గిపోతున్నాయి.. దీనికి మీరు ఏం పరిష్కారం చూపుతారు.?

**లోకేష్:** స్వయం ఉపాధి చాలా ముఖ్యం. మీరు ఎందుకు 10 మందికి ఉద్యోగాలు కల్పించే పరిస్థితిలోకి రాకూడదు. విశాఖ, తిరుపతి, అమరావతి, కర్నూలు కేంద్రంగా ఇంక్యుబేషన్ ఏర్పాటు చేశాం. మా ప్రభుత్వం వచ్చాక మార్కెట్ లింకేజీ ఏర్పాటు చేసి స్టార్టప్స్‌కు ప్రోత్సాహం అందిస్తాం.



(మిగతా వివరాలు 7వ పేజీలో)

# హలో లోకేష్... గ్రాండ్ సక్సెస్





**భవ్యేష్, నిమ్మకూరు:** గత ప్రభుత్వంలో చంద్రబాబు బీటెక్ కాలేజీలు నిర్మించారు. ప్రోత్సహించారు. ఉద్యోగాల కోసం హైటెక్ సిటీ నిర్మించారు. రాష్ట్రంలో బీటెక్ సీట్లు 1.50 లక్షలున్నాయి. లక్ష సీట్లు మాత్రమే ఫిల్ అయ్యాయి. ఎంటెక్ ప్రవేశాలు కూడా తగ్గిపోయాయి. స్టాండర్డ్ ఎడ్యుకేషన్‌ను ఎలా బిల్డ్ చేస్తారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించారు. మీరొచ్చాక పేరు మళ్లీ పెడతారా.?

**లోకేష్:** ఇంజనీరింగ్ సీట్లు ఫిల్ అవ్వ లేదంటే కారణం రాష్ట్రంలో మెరుగైన అవకాశాలు లేకపోవడమే. ఏపీలో పెట్టుబడులు పెట్టిన పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. రాష్ట్రంలో ఎక్కువ పన్ను కట్టే అమర రాజా కంపెనీని తెలంగాణకు సైకో జగన్ తరిమాడు. విశాఖలో ఏర్పాటు చేసిన ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ను కూడా తెలంగాణకు తరిమారు. ఇందువల్లే అవకాశాలు లేక యువత పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతోంది. ఏపీకి పూర్వవైభవం తీసుకొచ్చి... పరిశ్రమలు తీసుకొస్తాం. పక్కరాష్ట్ర యువత చూపు ఏపీ వైపు మళ్లిస్తాం. 1983లో ఎన్టీఆర్ సీఎం అయ్యాక హెల్త్ యూనివర్సిటీలు లేవు. తన స్నేహితులకు చెందిన మెడికల్ కాలేజీని, వారితో ఒప్పించి ప్రభుత్వంలో కలిపేలా చేశారు ఎన్టీఆర్. అందుకే దానికి చంద్రబాబు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ అని పేరుపెట్టారు. రాజశేఖర్ రెడ్డి వచ్చాక డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ అని పెట్టారు. కానీ సైకో వచ్చాక పేరు మార్చారు. టీడీపీ వచ్చాక మళ్లీ హెల్త్ యూనిర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెడతాం.

**మహాసేన రాజేశ్:** ఎన్టీఆర్ మనవడిగా మీరు సినీ ఫీల్డ్ లోకి వెళ్లలేదు. కానీ సంక్లిష్టమైన పరిస్థితుల్లో రాజకీయాల్లోకి వచ్చారు. మీ తల్లిని అసెంబ్లీ సాక్షిగా దూషించినప్పుడు, మిమ్మల్ని ఎటాక్ చేసినప్పుడు మీరు ఎలా ఆలోచించారు.?

**లోకేష్:** ఈ ప్రభుత్వంలో అందరం అనేక సందర్భాల్లో అవమానాలు ఎదర్కొన్న వాళ్లమే. నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడాలి. నేను నమ్ముకున్న సిద్ధాంతం.. అన్ని రంగాల్లో ఏపీ నెంబర్ 1 గా నిలబెట్టడం. దాన్ని సాధించే వరకు ఎంత మంది సైకోలు వచ్చినా నేను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నా. ప్రజలు గర్వపడేలా ఏపీని అభివృద్ధి చేస్తా. ప్రజా సేవకు వస్తాను..మార్పుకోసం నేను పోరాడాలని చదువుకునేటప్పుడే నిర్ణయించుకున్నా. మా అమ్మను అవమానించిన ఘటనే నాలో కసిని పెంచింది. నేను ఇలా తయారవ్వ దానికి సైకో జగన్ 100 శాతం కారణం. నన్ను ఎంత ఎగతాళి చేస్తే నాలో అంత కసి పెరుగుతుంది. నా తల్లి జోలికి వస్తే తోలు వలుస్తా. రాష్ట్రంలోని తల్లులందరికీ చెప్తున్నా..అసెంబ్లీలో నా తల్లిని అవమానించిన వారిని వదిలిపెట్టను.







**బాలూ నాయక్, మాచర్ల:** ఏపీ యూనివర్సిటీల్లో ర్యాంకిగ్స్ పడిపోయాయి. యూనివర్సిటీల్లో విద్యా నాణ్యత తగ్గింది. యూనివర్సిటీలకు మళ్లీ పూర్వవైభవం రావడానికి మీరేం చర్యలు తీసుకుంటారు.?

**లోకేష్:** చంద్రబాబు ఉన్నప్పుడు యూనివర్సిటీలకు మంచి వీసీలను నియమించాం. యూనివర్సిటీ అలూమ్నీని కూడా బోర్డులో నియమించాం. కానీ వీసీ పోస్టులను ఈ ప్రభుత్వం బేరంపెట్టి అమ్మేస్తోంది. అందుకే యూనివర్సిటీల్లో రేటింగ్ పడిపోయింది. కానీ సైకో మాత్రం ఆక్స్‌ఫర్డ్ లాగా తీర్చిదిద్దుతానని చెప్తున్నారు. టీడీపీ వచ్చిన వెంటనే యూనివర్సిటీలకు పూర్వవైభవం తీసుకొచ్చి.. మౌళిక వసతులు కల్పిస్తాం.

**హర్షసాయి, వేమూరు:** స్కూళ్ల విలీనం కార్యక్రమంతో 4 లక్షల మంది విద్యార్థులు చదువుకు దూరమ్యారు. తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. మీరొచ్చాక డిగ్రీ విద్యార్థులకు ఏం న్యాయం చేస్తారు?

**లోకేష్:** డిగ్రీ చదివిన వారికి కూడా ఉద్యోగాలివ్వాలని ఆనాడు నిర్ణయించాం. ఫాక్స్ కాన్‌లో 15 వేల మంది మహిళలకు ఉద్యోగాలు కల్పించాం. మళ్లీ టీడీపీ వచ్చిన వెంటనే మ్యాను ఫ్యాక్చరింగ్‌ను ప్రోత్సహించి ఉద్యోగాలు కల్పిస్తాం. ఈ ప్రభుత్వం వచ్చాక ఫీజు రీయింబర్స్ మెంట్ సరిగా చెల్లించక నిరుపేద కుటుంబాలకు భారంగా మారింది. పాత ఫీజు రీయింబర్స్ మెంట్ విధానం అమలు చేస్తాం. సర్టిఫికేట్లు రాని 2 లక్షల మందికి వన్ టైం సెటిల్ మెంట్ కింద సర్టిఫికేట్లు అందిస్తాం.

**రామానుజ, ఎన్ఆర్ఐ కాలేజీ:** మీ బెస్ట్ ఫ్రెండ్ ఎవరు..మీరు పాదయాత్రకు వెల్లడానికి ముందు మీ ఫ్రెండ్‌తో చర్చించారా?

**లోకేష్:** నా పుట్టిన రోజు జనవరి 23.. ఆరోజు మాత్రం స్నేహితులతో పాదయాత్ర చేస్తున్నానని చెప్పా. పాదయాత్ర తర్వాత వస్తానని చెప్పా. నా కుటుంబాన్ని, మిత్రులను కొన్ని రోజులు దూరమవుతున్నా. నా పాదయాత్ర పూర్తయ్యాక వాళ్లను కలుస్తా.

**ప్రవళిక, కాకుమాను:** వ్యవసాయానికి చాలా మంది దూరంగా వెళ్తున్నారు. బీటెక్ అయ్యాక చాలా మంది ఫారెన్ వెళ్తున్నారు. ఏపీని ఎప్పుడు ఐటీ హబ్ గా మార్చుతారు?

**లోకేష్:** వ్యవసాయంలో మార్పులు తీసుకురావాలి. ప్రపంచానికి అవసరమైన వాటిని ప్రవేశపెడితేనే వ్యవసాయంలో లాభాలు వస్తాయి. చంద్రబాబు అరటిని ఎక్కువగా ప్రోత్సహించారు. యువతను వ్యవసాయంలో ప్రోత్సహిస్తాం. విశాఖను ఐటీ హబ్ గా మార్చడానికి ప్రయత్నించాం. కానీ సైకో వచ్చాక ఐటీ రంగాన్ని విస్మరించారు. గ్లోబల్ సమ్మిట్ అని మీటింగ్ పెట్టుకున్నాడు తప్ప..పెట్టుబడులు రాలేదు. మన రాష్ట్రంలోనే యువతకు ఐటీ ఉద్యోగాలు కల్పిస్తాం.

**శ్రావ్య:** మొదటి వంద రోజుల్లో విద్యలో మీరు తీసుకొచ్చే మార్పులు ఏంటి.?

**లోకేష్:** పరిశ్రమల గురించే మాట్లాడితే మంత్రి కోడిగుడ్డు పొదగాలి అని మాట్లాడుతున్నారు. టీడీపీ వచ్చిన వెంటనే గతంలో మంచిగా పనిచేసిన పాలసీలు అమలు చేస్తాం. ప్రపంచలోనే ఉన్న మంచి పాలసీలను ఏపీలో అమలు చేస్తాం. మొదటి వంద రోజుల్లో విశాఖకు ఐటీ కంపెనీలు తీసుకొస్తాం. కేజీ నుండి పీజీ వరకు కరిక్యులమ్ మార్చుతాం. స్కూల్ విద్యలోనే మార్పులు తీసుకొస్తాం.

**యువ మహిళా న్యాయవాది:** రాష్ట్రంలో న్యాయవాదులను చంపేస్తున్నారు. మీరొచ్చాక న్యాయ వాదులకు ఏం చేస్తారు?

**లోకేష్:** టీడీపీ వచ్చాక 420, రౌడీలకు భయం వస్తుంది. టీడీపీ వస్తే దాడులు, హత్యలు ఆగిపోతాయి. న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం.

**ప్రతాప్, గుంటూరు :** నేను ఓ ప్రైవేట్ కాలేజీలో ఫ్యాకల్టీగా పని చేస్తున్నా. యువతలో మీపై కొన్ని ఆశలున్నాయి. యువతను ఈ ప్రభుత్వం తట్టుకోలేని బాధల్లోకి నెట్టింది. బీటెక్ చేరిన తర్వాత వేలాది మంది విదేశీ విద్యలో బయట దేశాలకు వెళ్లి చదివారు..ఇప్పుడు ఎత్తేశారు. పీజీ వాళ్లకు రీయింబర్స్ మెంట్ ఎత్తేశాడు. ఒక్క రోజుకు తీసుకోవాల్సిన జీతం.. నెల పని చేస్తే ఇస్తున్నాడు ఈ సీఎం. యువతకు మీరు ఏం భరోసా ఇస్తారు.?

**లోకేష్:** టీడీపీకి 175 స్థానాలు ఇవ్వండి.. ఎవరైతే పెట్టుబడి పెట్టాలనుకుంటారో వారికి భరోసా వస్తుంది. విదేశీ విద్య, పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ అధికారంలోకి రాగానే ఇస్తాం. అన్ని రంగాల్లో రాష్ట్రంలో చంద్రబాబు విత్తనాలు వేశారు. అవి ఫలిస్తాయి. టీడీపీ వచ్చాక పరిశ్రమలు తీసుకొచ్చి..ఉద్యోగాలు కల్పిస్తాం.

**సుదర్శన్:** బైక్ పై ముగ్గురం వెళ్తుంటే రైడ్‌కు వెళ్తున్నారని పోలీసులు ఫైన్లు వేస్తున్నారు..కొడాలి నాని లాంటి వాళ్లు వందలాది లారీలు అక్రమంగా రోడ్లపై తిప్పుతున్నారు..వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు.?

**లోకేష్:** చట్టాలు గౌరవించే వారిపైనే ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పోలీసులను ఈ ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లుగా మార్చింది. వైసీపీ వాళ్లు అక్రమంగా వాహనాలు నడిపితే చర్యలు లేవు. టీడీపీ వచ్చాక అందరికీ సమానంగా చట్టాలు అమలు చేస్తాం. యువత ఏం కోరుకుంటుందో నాకు అర్థమైంది. అనుభవం లేని వ్యక్తి, సైకో సీఎం అయితే రాష్ట్రం ఎలా ఉంటుందో ప్రస్తుతం చూస్తున్నాం. 2024లో మన ప్రయాణం మైనస్ నుండి ప్రారంభం అవుతుంది. ఈ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే ఇక బైబై ఏపీ అని అనాల్సి వస్తుంది. పరిశ్రమలు పక్కరాష్ట్రాలకు పోతాయి. 2024లో మీరు చంద్రబాబును సీఎం చేయాలి. అప్పుడే దారి తప్పిన రాష్ట్రం గాడిలో పడుతుంది. అనుభ వం ఉన్న వ్యక్తి సీఎం భాగస్వామ్యం అవుతుంది. టీడీపీ అధికారంలోకి వస్తుంది. యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం.





# ప్రజల రేపటి గురించి తపన

- పేదలు ధనికులవ్వాలని చంద్రబాబు ఆలోచన
- వారికి ఈరోజు గడిస్తే చాల్లే అంటున్న జగన్ రెడ్డి
- పేదల భవితకు సమగ్ర ప్రణాళికల కోసం చంద్రబాబు ఆరాటం
- అంత కష్టం అవసరం లేదు.. నవమోసాలు చాలంటున్న జగన్ రెడ్డి
- దేశం కోసం, తెలుగువారి కోసం విజన్ రూపొందించిన చంద్రబాబు
- అసత్యాలతో ఓట్ల కోసం ఆరాటపడుతున్న ముఖ్యమంత్రి



రాజకీయాలు, రాజకీయ నాయకుల పట్ల ప్రజల్లో గౌరవం తగ్గిపోవడంపట్ల సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్యంలో రాజకీయం, రాజకీయ నాయకులు అంతర్భాగం. అయితే.. దేశవ్యాప్తంగా రాజకీయాల తీరు, రాజకీయ వేత్తల ప్రవర్తనా శైలి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగించే విధంగా పరిణమించాయి.

ఏ విధంగానైనా అధికారం చేజిక్కించుకోవటమే రాజకీయ లక్ష్యంగా పెట్టుకుని.. అది చేతిలోకి వచ్చాక దానిని దుర్వినియోగం చేయటమే రాజకీయ నాయకుల విధానంగా మారటంతో ప్రజాస్వామ్యం మసక బారుతోంది.

ఆరు నూరైనా ఎన్నికల్లో గెలవటమే లక్ష్యంగా పెట్టుకునేవారు రాజకీయ నాయకులైతే.. అధికారం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపటానికి ఒక సదవకాశమని భావించి.. రానున్న పది, పదిహేనేళ్లలో ఏ విధంగా అట్టి వెలుగులు తేవచ్చునో ఆలోచించే రాజకీయ నాయకులే రాజనీతి జ్ఞులు (స్టేట్స్ మెన్). స్వార్థంకోసం అధికార దుర్వినియోగానికి పాల్పడి రాష్ట్రంలో అంధకారాన్ని నెలకొల్పుతారు దూరదృష్టిలేని రాజకీయవేత్తలు. ప్రజాక్షేమం కాంక్షించి చిత్తశుద్ధితో, దార్శనికత(విజన్)తో వెలుగులకు బాటలు వేస్తారు రాజనీతిజ్ఞులు. నేటి గురించి మాత్రమే ఆలోచించేవాడు రాజకీయవేత్త అయితే..ప్రజల రేపటిగురించి ఆలోచించి, ఆరాటపడే నాయకుడు కూడ రాజనీతిజ్ఞుడు.

### నవ్యాంధ్ర కేస్ స్టడీ

77వ స్వాతంత్ర్య దినోత్సవమైన మంగళవారం నాడు నవ్యాంధ్రలో ఫక్తు రాజకీయం, రాజనీతిజ్ఞుల మధ్య ఉన్న స్పష్టమైన తేడా బహిర్గతమైంది. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చీకటి ధృవానికి ప్రతీకగా నిలిస్తే.. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలుగునిచ్చే ధృవానికి ప్రతీకగా నిలిచారు.

గత నాలుగేళ్ళకు పైగా తన విధ్వంసకర, వివక్షపూరిత, అవగాహనా రహిత, అసమర్థ పాలనతో రాష్ట్రంలో చీకటి వాతావరణాన్ని స్థాపించిన జగన్‌రెడ్డి.. స్వాతంత్ర్య దినోత్సవ సభలో పచ్చి అసత్యాలతో వంచనకు గురైన అన్నివర్గాల ప్రజలను మభ్యపెట్టి వారి మద్దతు కోరి తన అధికార వాంఛను బయటపెట్టుకున్నారు. మున్నెన్నడూ కనీవినీఎరుగని రీతిలో తాను పాలన చేస్తున్నానని పచ్చి అబద్ధాలు వల్లె వేశారు జగన్‌రెడ్డి. నవ్యాంధ్రలోని సగటు జీవి జగన్‌రెడ్డి సైకో పాలనను నిరసిస్తున్న వాస్తవాన్ని ఆయన ఏమాత్రం గమనించకుండా.. అధికారమే తన పరమావధి అన్నట్లుగా ప్రసంగించారు.

గత ఎన్నికల ప్రచారంలో ఒక్క ఛాన్స్ ఇమ్మని ప్రాధేయపడి అధికారంలోకి వచ్చాక అన్నివర్గాల ప్రజల ఆశలు, ఆశయాలకు తూట్లు పొడిచి.. పేదలను కూడా తన దోపిడీకి ఉపయోగపడే సాధకాలుగా మార్చుకుని.. ఇసుక నుంచి మొదలుపెట్టి మద్యం అమ్మకాలవరకు విచ్చలవిడిగా దోచుకుని.. దొల్ల సంక్షేమంతో పేదలను కూడా మోసగిస్తూ ప్రజల భవితకు తోడ్పడే మౌలిక సదుపాయాల కల్పనను పూర్తిగా విస్మరించి నవ్యాంధ్ర భవితకు గ్రహణం పట్టించారు జగన్‌రెడ్డి.

రానున్న ఎన్నికల్లో ఏదోవిధంగా గెలిస్తే.. పాతిక, ముప్పై ఏళ్లు అధికారం మనదేనని పలుమార్లు బహిరంగంగా వ్యాఖ్యానించి తన తీవ్ర అధికార వాంఛను వెల్లడించుకున్నారు జగన్‌రెడ్డి. హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన తండ్రి రాజశేఖర్‌రెడ్డి శవం పక్కనే ముఖ్యమంత్రి పదవి కోసం బేరసారాలు చేసి తన అధికార వాంఛను ఆనాడే ప్రకటించుకున్న జగన్‌రెడ్డి.. ముఖ్యమంత్రి అయ్యాక ఎన్ని నిర్వాకాలు చేశాడో రాష్ట్ర ప్రజలందరూ గమనించారు.

ఈ విధంగా కేవలం అధికారం కోసమే ఆరాటపడి.. ఏదో విధంగా అది సాధించి.. దానిని స్వార్థం కోసం పూర్తిగా దుర్వినియోగం చేసి.. ప్రజల భవిత పట్ల వీసమంతైనా ఆలోచన చేయని అతి సాధారణ రాజకీయ నాయక వర్గానికి నిలువెత్తు ప్రతీక జగన్ రెడ్డి. అదే మంగళవారంనాడు మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు పూర్తి భిన్నం గా నవ్యాంధ్ర ప్రజలకు మరోసారి సాక్షాత్కారమయ్యారు.

### చంద్రబాబు రాజనీతిజ్ఞత

భారతదేశం 'రాష్ట్రాల కలయికతో ఏర్పడిన సంఘం' (యూనియన్ ఆఫ్ స్టేట్స్) అని రాజ్యాంగం పేర్కొంది.దేశం బాగుంటే రాష్ట్రాలు బాగుంటాయి.. రాష్ట్రాలు ప్రగతి పథంలో నడిస్తే దేశం ముందుకు పోతుంది. 1991లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలతో దేశ ఆర్థికాభివృద్ధి రూపురేఖలే మారిపోయాయి. పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయి. రాష్ట్రాలన్నీ వివిధస్థాయిల్లో సంస్కరణలు చేపట్టాయి. ప్రపంచ వ్యాప్తంగా..ప్రజల జీవనప్రమాణాలు పెరగాలంటే శీఘ్ర ఆర్థిక ప్రగతి అవసరమని నిరూపించబడింది.

స్వతంత్ర భారత 76 సంవత్సరాల ప్రయాణంలో పలు రంగాల్లో అభివృద్ధి సాధించినా.. తన శక్తి సామర్థ్యాల మేరకు ఎదగలేదని పలువురి అభిప్రాయం. 2047లో శత వసంతాల స్వాతంత్ర్య సంబరాల నాటికి లోపాలను అధిగమించి ప్రపంచ అగ్ర దేశాల సరసన దేశం నిలబడాలనే ఆకాంక్ష దేశ వ్యాప్తంగా వెల్లడైంది.

ఈ నేపథ్యంలో మంగళవారంనాడు 2047 నాటికి ఆ స్థితికి చేరుకోవటానికి అనుసరించాల్సిన విధానాలపై చంద్రబాబు ఒక విజన్ డాక్యుమెంటును విశాఖపట్నంలో విడుదలచేశారు. అందులో ప్రతిపాదించిన ఐదు వ్యూహాలను దేశవ్యాప్తంగా, రాష్ట్రాల స్థాయిలో కూడా అమలుచేస్తే దేశ ప్రజలు, వారితోపాటు తెలుగువారు ప్రపంచంలో అగ్రస్థాయికి తప్పక చేరుకుంటారని స్పష్టం చేశారు.

కేవలం నేటి రాజకీయ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి పెట్టకుండా దేశ, రాష్ట్ర ప్రజల రానున్న రెండు దశాబ్దాల స్థితిగతుల గురించి ఆలోచించి.. వారి ఉన్నతికి మార్గాలు చూపెట్టి తానురాజకీయ నీతిజ్ఞుడని నిరూపించుకున్నారు చంద్రబాబు.

### ఎందుకీ తపన?

రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఈ ఎన్నికలను చాలా సీరియస్‌గా తీసుకొని వ్యూహ, ప్రతివ్యూహాలతో తలమునకలౌతున్నారు. గత కొద్ది నెలలుగా ప్రతిపక్ష నేత చంద్రబాబు 'బాదుడే బాదుడు', 'మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ', 'భవిష్యత్తుకు గ్యారెంటీ'వంటి అంతో శనా కార్యక్రమాలను రూపొందించి తెదేపా నాయకులను, కార్యకర్తలను కార్యోన్ముఖులను చేశారు. పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించి, బహిరంగసభల్లో రాష్ట్రంలో నెలకొన్న అంధకారాన్ని గురించి ప్రజలకు వివరిస్తున్నారు. కొద్ది రోజుల క్రితమే పది రోజులపాటు సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి ప్రకటించి మూడు వేల కిలోమీటర్లు రాష్ట్రవ్యాప్తంగా పర్యటించారు. ఆరు ప్రభావశీలమైన పథకాలతో మినీ మేనిఫెస్టోను కూడా విడుదలచేశారు. వీటితోపాటు నిరంతరం పలుస్థాయిల్లో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు.

తన పర్యటనలు, లోకేష్ యువగళం పర్యటనలను అడ్డుకోవటానికి జగన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కుటిల ప్రయత్నాలు, భారీస్థాయిలో తెదేపా నాయకులు, కార్యకర్తల అక్రమ అరెస్టుల నేపథ్యంలో వారికి అండగా ఉంటూ తగు మేరకు సహకారాన్ని అందిస్తున్నారు.

రాజకీయంగా ఇంత బిజీగా ఉన్న చంద్రబాబు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'భారతదేశం,భారతీయులు,తెలుగువారు - విజన్ 2047' డాక్యుమెంటును విడుదల చేశారు. 2047 నాటికి తన దేశంతోపాటు తెలుగువారు ప్రపంచస్థాయిలో అగ్రస్థానానికి చేరుకోవడంపై దృష్టి సారించారు.

రాజకీయంగా తలమునకలవుతున్న తరుణంలో కూడా చంద్రబాబు ప్రజల ఉజ్వల భవిత కోసం రానున్న 24 సంవత్సరాల్లో దేశం, రాష్ట్రాలు అనుసరించవలసిన వ్యూహాలపై ఎంతో సమయం వెచ్చించి విజన్ డాక్యుమెంటును విడుదల చేయటం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది.

ఇది ప్రజల భవిత పట్ల చంద్రబాబుకు ఉన్న నిబద్ధతకు నిదర్శనమని, పేదలను కూడా ధనికులుగా మార్చాలన్న ఆయన తపనకు సాక్షాత్కారమని, పేదరికం లేని సమాజ నిర్మాణంకోసం ఆర్థిక ప్రగతి గతిని శీఘ్రతరం చేసి కిందివర్గాలు ఎదగ టానికి తగినన్ని అవకాశాలు కల్పించాలన్న తన ఆశయ సాధనకు కార్యాచరణ మార్గాలు చూపెట్టటం కోసం ఆయన కృషికి నిదర్శనమని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

కేవలం రానున్న ఎన్నికలపైనే కాకుండా..రానున్న రెండుదశాబ్దాల్లో దేశ ప్రజలు, తెలుగువారి తలరాతలను మార్చటానికి చంద్రబాబు పడుతున్న తపన ఆయనలోని రాజనీతిజ్ఞతకు అద్దం పడుతోందని.. గతంలో 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా చంద్రబాబు స్టేట్స్‌మన్‌గా వ్యవహరించారని పరిశీలకులు గుర్తు చేస్తున్నారు.

జగన్‌రెడ్డి దెబ్బకు అంధకారంలో కొట్టుమిట్టాడుతున్న నవ్యాంధ్రకు రాజనీతిజ్ఞుడైన చంద్రబాబు ఒక వెలుగు కిరణమని పరిశీలకులు అభిప్రాయం.

---

## మహిళలను కించపరిచే పదాలను కోర్టుల్లో వాడవద్దు: సీజేఐ

న్యూఢిల్లీ: మూస పద్ధతిలో మహిళలను తక్కువ చేసి చూపిస్తూ, వారి గౌరవానికి భంగం కలిగిస్తూ, లింగ వివక్షతను ప్రదర్శించే పదాలను కోర్టు వ్యవహారాల్లో వాడవద్దని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వైవి చంద్రచూడ్ సూచించారు. అటువంటి 40కు పైగా మూస పదాలను, వాటి స్థానంలో వాడవలసిన ప్రత్యామ్నాయాలతో కూడిన ఒక పుస్తకాన్ని ఆయన బుధవారంనాడు విడుదల చేశారు. ఇది పిటిషన్లు రాయటంలోను, వాద ప్రతివాదాల్లోనూ, తీర్పుల్లోనూ లింగ వివక్షతను అరికట్టి, సమానత్వాన్ని పెంచటానికి ఉపకరిస్తుందని ఆయన అన్నారు.

సుప్రీం కోర్టు రూపొందించిన కొన్ని మూస పదాలు, వాటి ప్రత్యామ్నాయాలు (బ్రాకెట్లలో) ఈ విధంగా ఉన్నాయి:

కళంకిత (వివాహేతర లైంగిక సంబంధాలు కలిగి ఉన్న మహిళ)

ఎఫైర్ (వివాహేతర సంబంధం)

బాస్టర్డ్ (వివాహం చేసుకోని తల్లిదండ్రులు కలిగిన బిడ్డ)

పునీత స్త్రీ (మహిళ)

బాల వేశ్య (అక్రమ రవాణాకు గురైన బాలిక)

విశ్వాసమైన భార్య/మంచి భార్య (మహిళ)

పతనమైన మహిళ (మహిళ)

హౌస్ వైఫ్ (గృహిణి)

భారతీయ మహిళ/పాశ్చాత్య మహిళ (మహిళ)

వేశ్య (లైంగిక కార్మికురాలు)

బ్రహ్మచారిణి (అవివాహిత స్త్రీ)

అవివాహిత తల్లి (తల్లి)

వ్యభిచారిణి (మహిళ)

నైతిక విలువలు లేని స్త్రీ (మహిళ)

---

## దేశవ్యాప్తంగా 10 వేల ఎలక్ట్రిక్ బస్సులు కేంద్ర మంత్రిమండలి నిర్ణయం

న్యూఢిల్లీ: పట్టణ ప్రాంతాల్లో కాలుష్యాన్ని తగ్గించటంతో పాటు, రవాణా వ్యవస్థను మరింత పటిష్టంచేసేలా కేంద్రం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా పీఎం ఈ-బస్ సేవకు కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 10 వేల ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెడతారు. గ్రీన్ అర్బన్ మొబిలిటీ ఇనీషియేటివ్ కింద 181 నగరాల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తారు. దేశంలోని 169 నగరాల్లో 10,000 ఈ- బస్సులను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తారు. ప్రైవేట్-ప్రభుత్వ భాగస్వామ్యం విధానంలో దీనిని అమలు చేయనున్నారు. ఈ పథకానికి రూ.57,613 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఈ వ్యయంలో రూ.20 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం సమకూర్చుతుంది. పదేళ్లపాటు బస్సు



సేవలకు ఈ పథకం అండదండలు అందిస్తుంది. ఈ పథకం వల్ల దాదాపు 45 వేల నుంచి 55 వేల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

# మారీచుణ్ణి మించిన మాయావి జగన్ రెడ్డి!

**అబద్ధాలతో మోసం చెయ్యడం కంటే, ఓటమి పొందడం గౌరవప్రధం అన్నారు, (అబ్రహం లింకన్)**

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లోనూ పచ్చి అబద్దాలు చెప్పడం సీయం జగన్మోహన్ రెడ్డికే సాధ్యం అయింది.ప్రభుత్వ ఖర్చుతో నిర్వహిస్తున్న బటన్ నొక్కుడు సభల్లోనూ, వైసీపీ సమావేశాల్లోనూ,అనర్గళంగా అబద్దాలు చెబుతూ ప్రజలను వంచిస్తున్నారు.ప్రజా జీవితంలో కొన్ని అబద్ధాలు సహజమే,కానీ జీవితం అంతా అబద్ధాలే అయితే ఇక ఏమని వర్ణించాలి? వైసీపీ పుట్టుకే ఒక అబద్ధం, దక్కించుకొన్న అధికారం అబద్ధాలతోనే, పరిపాలన ఆసాంతం అబద్ధమే అయితే ఇంకా ఎందుకు ఆ బతుకు? బడుగు, బలహీన వర్గాలను ఈయన ఉద్ధరించాడట, విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలలో పురోగతి సాధించాడట రాష్ట్ర ప్రజలు నమ్మాలట, అబద్దాలతో ప్రజల చెవిలో పెద్ద, పెద్ద క్యాలి ఫ్లవర్ పూలు పెట్టారు. మారీచుడను మించిన మాయావి తనంతో జనాన్ని ఏమారుస్తున్న జగన్. రాజధానుల అంశం సుప్రీంకోర్టులో విచారణ వుందన్న విషయాన్ని గుర్తించకుండా మూడు రాజధానులను మూడు ప్రాంతాల హక్కుగా అమలు చేస్తామనడం జగన్ రెడ్డి బరితెగిం పుకు నిదర్శనం. ఒక పక్కన గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం 14, 15వ ఆర్థిక సంఘాల ద్వారా కేటాయించిన నిధులను గుంజుకొని, వాలంటీర్లతో స్థానిక సంస్థల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీయడం. రాజ్యాంగబద్ధంగా గ్రామాలకు రావాల్సిన నిధులు ఇవ్వకుండా ఎగ్గొట్టి గ్రామ, వార్డు సచివాలయాల పేరుతొ గ్రామాల్లో సర్పంచ్‌ల పాత్ర లేకుండా సమాంతర వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి నిధులు, విధులు లేకుండా, నిర్వహణ స్వేచ్ఛ లేకుండా గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని కాలరాసి కూడా గాంధీ కలలు కన్నగ్రామ స్వరాజ్యం సాకారమైంది అని జగన్ చెప్పడం సిగ్గు చేటు. గ్రామ పంచాయితీలను నిర్వీర్యం చెయ్యడం గ్రామ స్వరాజ్యమా జగన్ రెడ్డి? ఒక పక్కన పోలవరంపై భస్మాసుర హస్తం పెట్టిన జగన్ రెడ్డి తన ప్రసంగంలో పోలవరం పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పడం అంటే జనం ఏమన్నా అనుకొంటారేమో అన్న ఇంగితం కూడా లేదు. మొండి తనంతో, బహుళ ప్రయోజనాలు చేకూర్చే బహుళార్థక ప్రాజెక్టు పోలవరాన్ని బలిగొన్న సైంధవుడు జగన్ రెడ్డి. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం అని, అంతర్జాతీయ సిలబస్ అని, సీ బీ ఎస్ ఈ అన్ లైన్ క్లాస్ లు అని ఒక పద్ధతి లేకుండా విద్యా వ్యవస్థను నాశనం చేసి పెద పిల్లలకు విద్యను దూరం చేసిన జగన్ విద్యా వ్యవస్థను ఉద్ధరించానని చెప్పడం ఆయన అబద్దాలకు తార్కాణం. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 3వ స్థానంలో వున్న విద్యా వ్యవస్థను వైసీపీ హయాంలో దానిని 19స్థానానికి దిగజార్చారు. పాఠాలు చెప్పే ఉపాధ్యాయులనూ మద్యం షాపుల వద్ద ఉంచి మద్యాన్ని అమ్మించిన హీన చరిత్ర జగన్ ప్రభుత్వానిది. రాష్ట్ర వ్యాప్తంగా 1160 ప్రభుత్వ పాఠశాలల స్థలాల్లో రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేశారు. విశ్వ విద్యాలయాల వీసీలను ఒకే వర్గానికి చెందిన వారికి కేటాయించి విద్యాలయాలను అధికారపక్షం కార్యాలయాలుగా మార్చి రాష్ట్ర విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారు. దీనిని బట్టి జగన్ రెడ్డి పరిపాలనలో విద్యారంగ పరిస్థితి ఎంత దయనీయంగా తయారు అయిందో అర్థం అవుతుంది.

లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేశామని, ఎన్నికల హామీల్లో 99.05 శాతం అమలు చేసి రికార్డు నెలకొల్పామని పచ్చి అబద్ధం చెప్పారు. 99.05శాతం ఎందుకు మొత్తం 100 శాతం అమలు చేశామని చెప్పండి. అబద్ధాలకు హద్దు వుంటుంది. కానీ జగన్ అబద్దాలకు హద్దు లేదు. మరొకరికి నాలుక అయితే అబద్దాలు చెప్పి చెప్పి మొద్దు బారి వుండేది. కానీ జగన్ నాలుక అబద్దాలకు పదును తేలింది. జగన్ రెడ్డి చెప్పిన హామీల్లో 5శాతం హామీలు కూడా అమలు కాలేదు. ఇప్పటి వరకు దాదాపు 2లక్షల 31వేల కోట్లను నేరుగా ప్రజలకు అందించామని చెప్పారు. మరి నాలుగున్నరేళ్లలో మద్యం ద్వారా, విద్యుత్తు ఛార్జీలు, పన్నులు ద్వారా ప్రజలనుంచి పిండుకొన్నది ఎంత? మీరు ప్రజలపై భారాలు వేసి దోచుకొన్న దాని నుంచి, మీరు అందించింది తీసి వేస్తే ప్రజలకు దక్కింది ఎంత జగన్ రెడ్డి? మీరు చెప్పేది కొండంత. ప్రజలకు దక్కింది పిసరంత. అట్లాగే సామాజిక న్యాయం తనతోనే పుట్టిందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను ఉద్ధరించిన అభినవ అంబేద్కర్‌గా బిల్డప్ ఇచ్చారు జగన్ రెడ్డి. జగన్ పార్టీలో కానీ, ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మంత్రులకు ఎక్కడా ప్రాధాన్యత ఉండదు.జగన్ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మంత్రులకు, ఎమ్మెల్యేలకు తప్ప ఇతర సామాజిక వర్గ మంత్రులకు, ఎమ్మెల్యేలకు వీసమంత విలువ ఇవ్వరని ఆ సామాజిక వర్గాల వారు వాపోతున్నారు. రాష్ట్రంలో చోటుచేసుకున్న మానసిక బానిసత్వం జగన్ రెడ్డి మంత్రివర్గంలో పెత్తందారీ పోకడ స్పష్టంగా కనిపిస్తున్నది. మంత్రుల విధులు, బాధ్యతలను వారు స్వేచ్ఛగా నిర్వహించుకునే అవకాశం లేదు. సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వంటి వారే ప్రభుత్వంలో పెత్తనం చెలాయిస్తున్నారు. మంత్రుల విధుల్లో జోక్యం చేసుకుంటూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మంత్రులను బానిసలుగా, భజంత్రీలుగా మార్చారు. అయన సామాజిక వర్గం మంత్రులు తప్ప ఇతర సామాజిక వర్గ నేతలు నేరుగా జగన్‌ను కలిసే పరిస్తితి లేదు. సీఎం జగన్ వస్తుంటే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన ఎంపీలు గుమ్మం బయటే క్యూలో నిలబడి వేచి చూడాల్సిన దుస్థితి. బడుగు, బలహీన వర్గాలకు పేరుకే పదవులు ఇచ్చి వారిపై తన సామాజిక వర్గ మంత్రులతో పెత్తనం చేయించడ మేనా మీరు చెప్పే సామాజిక న్యాయం జగన్ రెడ్డి..రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు, మైనార్టీలపై దాడులు పెరిగి పోయ్యాయి. ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణ కోసం వున్న చట్టం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టును దుర్వినియోగం చేశారు. మహిళలపై దాడులు సామూహిక హత్యలు, సామూహిక హత్యాచారాలతో మహిళలకు రక్షణ లేదు, వారిపై దాడులు జరగని రోజు లేదు. జగన్ పాలనలో మహిళల భద్రత గాలిలో దీపమైంది.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో వరసగా మూడేళ్లు ఏపీనే నంబర్ వన్‌గా నిలిచిందని. రాష్ట్రానికి గత నాలుగేళ్లలో రూ.67,196 కోట్ల పెట్టుబడులు రాగా కొత్తగా 127 భారీ పరిశ్రమల ఏర్పాటు కానున్నట్లు తెలిపారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో రూ.13.42 లక్షల కోట్లకు ఎంవోయూలు చేసుకున్నామని, కొత్తగా ఎం.ఎ.ఎస్.ఎం.ఈ యూనిట్లు 2,00,995 ప్రారంభమయ్యాయని జగన్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదం. వికృత మనస్తత్వంతో రాష్ట్ర అర్థిక అభివృద్ధికి దోహదపడే పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించక పోగా వున్నవాటిని వేధించి వెళ్లగొట్టిన పెద్దమనిషి పారిశ్రామిక పురోగతి సాధించిందని చెప్పడం సిగ్గు చేటు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించి భయానక వాతావరణం నెలకొనడం, ప్రతి పనిలో నీకది - నాకిది అనే ఫార్ములాకు భయపడి పారిశ్రామికవేత్తలు పారిపోయ్యారు. రాష్ట్రంలో గత నాలుగేళ్లలో 17లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి. రాష్ట్రానికి ఒక్క కొత్త పరిశ్రమ రాలేదు, వైసిపి నాయకుల బెదిరింపులకు భయపడి తరలిపోయిన పరిశ్రమలు, పెట్టుబడులను ఒకసారి పరిశీలిస్తే కియా(17) అనుబంధ పరిశ్రమలు, రూ.2వేల కోట్లు, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, మెడ్ టెక్ జోన్, హెచ్ సీఎల్, లూలూ కంపెనీ, రూ.2,200 కోట్లు-7వేల ఉద్యోగాలు, అదానీ రూ.70వేల కోట్లు, బీఆర్ షెట్టి సంస్థలు రూ.12వేల కోట్లు, సింగపూర్ స్టార్టప్ ప్రాజెక్టులు రూ.50 వేల కోట్లు, రేణిగుంటలో రిలయన్స్ రూ.15వేల కోట్లు, వరల్డ్ బ్యాంకు రుణాలు వెనక్కి రూ.2,100 కోట్లు, ఏషియన్ బ్యాంకు రుణాలు వెనక్కి రూ.1,400 కోట్లు, ఒంగోలు నుంచి ఏపీపీ పేపర్ కంపెనీ వెనక్కి రూ. 24వేల కోట్ల పెట్టుబడి,విశాఖ రుషికొండలోని ఐటి సెజ్‌లో 14 కంపెనీలు పరార్, మిలీనియం టవర్స్ ఖాళీ. గన్నవరంలోని మేధా టవర్స్ నుంచి అనేక కంపెనీలు వెళ్లిపోయాయి. రాజకీయ కక్షతో ఒక సామాజిక వర్గంపై వున్న ద్వేషంతో తెలుగు రాష్ట్రాలలోనే ప్రైవేటు రంగంలో అతిపెద్ద పరిశ్రమగా పేరొంది ఏటా 2,400 కోట్ల రూపాయల పన్నులు చెల్లిస్తున్న అమరరాజా బ్యాటరీస్ ఫ్యాక్టరీని తరిమేసిన పారిశ్రామిక పురోగతి సాధించామని, గత ప్రభుత్వం హయాంలోనే పూర్తి చేసి, ప్రారంభించిన కర్నూలు విమానా శ్రయాన్ని తామే పూర్తి చేశామని జగన్ రెడ్డి దిక్కు మాలిన అబద్దాలకు నిదర్శనం.

స్వాతంత్ర వేడుకల్లో అట్లాగే నాలుగున్నరేళ్లుగా రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నుగ్గు, నుగ్గు చేసిన పెద్దమనిషి అంబేద్కర్ సూక్తులు వల్లెవేసి తాను నిజమైన ప్రజాస్వామ్య వాదిగా,ఇంతటి గొప్ప ప్రజాస్వామ్యవాదిని ప్రజలు ఎప్పుడు చూడలేదు అన్నట్లుగా బిల్డప్ ఇచ్చారు జగన్ రెడ్డి. భౌతికంగా ఒక మనిషికి సంకెళ్లు లేక పోయినా, ఆ మనిషి భావాల పరంగా స్వేచ్ఛ లేక పోతే అతడు స్వతంత్రంగా బతుకుతున్నట్లు కాదు, అతడు బానిసగా బతుకు తున్నట్లే, అయన భావాల పరంగా ఖైదీయే అన్నారు.ఈ సూక్తి చదవడానికి జగన్ రెడ్డి అసలు అర్హుడేనా? నాలుగున్నరేళ్లుగా మీ పాలనలో జరిగిందేమిటి? ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ప్రభుత్వం విధానాలపై ప్రశ్నించే,నిరసన తెలిపే హక్కు ఉంటుంది. ప్రశ్నించే, విమర్శించే వారిపై పోలీసులు కేసులు పెట్టి వేధించడం వంటి చర్యలతో రాజ్యాంగం ప్రసాదించిన హక్కును కాల రాసారు. ప్రశ్నిస్తే సంకెళ్లు, ఎదురు తిరిగితే జైళ్ళు అన్న విధంగా సాగింది జగన్ పాలన. రాష్ట్రంలో చట్ట బద్ద పాలనకు సమాధి కట్టి పోలీస్ రాజ్యం స్థాపించారు. గతంలో ఏ ప్రభుత్వం ఈ విధంగా నిరంకుశంగా, అప్రజాస్వామిక రీతిలో పరిపాలించలేదు. ప్రజాస్వామ్యం పైనా. అన్ని వర్గాలపై దాడి చేశారు. జగన్ రెడ్డి పాలనలో ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు దగ్గర నుండి.రాష్ట్ర ఎన్నికల కమీషర్, హైకోర్టు జడ్జిలు, సుప్రీం కోర్టు జడ్జిల వరకు చెయ్యని దాడి లేదు అందరూ బాధితులే. న్యాయ వ్యవస్థకు పక్షపాతం అంటగట్టి తన తప్పులను,వైఫల్యాలను సమర్థించుకున్నారు. నాలుగున్నరేళ్లగా ఏళ్లుగా రాష్ట్రం రావణ కాష్టంలా రగులుతూనే వుంది, రాష్ట్రం అశాంతి, అలజడులతో అట్టుడిగిపోతుంది. తెలుగుదేశందేశం పార్టీ నాయకులు అనేక మందిపై తప్పుడు,అక్రమ కేసులుపెట్టి వేధించారు.

గృహ నిర్బంధాలు, కక్ష సాధింపులతో వేధించారు జర్మనీలోనాజీల దురాగతాలను కళ్ళకు కట్టింది జగన్ పాలన .ఇండియన్స్ ఫీనల్ కోడ్ (ఐపిసి)ని వైసిపి ఫీనల్ కోడ్‌గా మార్చారు. ప్రభుత్వ వైఫల్యాలను, విదానాలను విమర్శించిన వారిపై ఉక్కు పాదం మోపారు. హక్కుల కోసం గళమెత్తిన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజాసంఘాల స్వేచ్ఛను కాలరాశారు. సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టు పెట్టడమే నేరంగా అక్రమ కేసులు పెట్టి వేధించారు. ప్రతి పక్షాల సభలు, ర్యాలీలు అడ్డుకొనేందుకు జీఓ 1 తెచ్చి ప్రతిపక్షాలను కట్టడి చేయాలని, గొంతు నొక్కడానికి ప్రయత్నించారు. ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లో ఎండ గడుతున్నారని సొంతపార్టీ ఎంపీ రఘురామరాజుపై అక్రమ కేసుపెట్టి అరెస్టు చేసి పోలీసులతో తీవ్రంగా కొట్టించి రాజద్రోహం కేసులు పెట్టించడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులను కనీసం నామినేషన్లు కూడా వేయకుండా అడ్డుకొని ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని బూటు కాలితో నలిపివేసిన జగన్ రెడ్డికి ప్రజాస్వామిక హక్కులపై నీతి శతకాలు వినిపించడానికి సిగు అనిపించలేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా జగన్ తన పరిపాలనపై ఎన్ని గురివింద మాటలు చెప్పినా ప్రజలు నమ్మడానికి, మరోసారి మోసపోవడానికి సిద్ధంగా లేరు. తుగ్లక్ పాలనతో జనజీవనాన్ని అంధకారం చేసిన జగన్ రెడ్డి గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటు.

## గౌతు లచ్చన్నకు ఘన నివాళి

**- పోలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు**



విజయవాడ (చైతన్యరథం): యన్టీఆర్ జిల్లా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ శాసన సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అధ్వర్యంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వ కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ బి.సి యోదుడు పేదల నిప్పు కనిక, సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గం సెంట్రల్ బీసీ సెల్ అధ్యక్షులు ఇప్పిలి మోహన్, ప్రధాన కార్యదర్శి పిరియ సోమేశ్వరరావు, సెంట్రల్ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి ఉమామహేశ్వర రావు, రాష్ట్ర బీసీ నాగ వంశీ సాధికారిక కన్వీనర్ ఎర్రబోతు రమణారావు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి నవనీతం సాంబశివరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తిరుపతి గౌడ్, అమర్నాథ్ గౌడ్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లాలో ఎస్సీ మహిళపై దాడి ఘటనలో ఇద్దరు అరెస్టు

ఒంగోలు: ప్రకాశం జిల్లాలో ఎస్సీ మహిళపై దాడి ఘటనలో ఇద్దరిని అరెస్టు చేశారు. బాధితురాలికి దర్శిలోని ప్రభుత్వాస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. అమెకు రక్షణగా ఒక కానిస్టేబుల్‌ను ఉంచారు. దర్శి మండలంలోని బొట్లపాలెంలో దళిత, వితంతు మహిళ పట్ల నీచంగా ప్రవర్తించారు. ఆమెను హత్య చేసేందుకు ప్రయత్నించారు. ఒంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించేందుకు ప్రయత్నించగా.. సకాలంలో పోలీసులు చేరుకోవడంతో అమె పెద్ద ప్రమాదం నుంచి బయటపడింది. ఈ ఘటన పూర్వాపరాల్లోకి వెళితే... గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన ఒక మహిళ భర్త రెండేళ్ల క్రితం భర్త చనిపోయారు. అమె నర్సు శిక్షణ తీసుకుని ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తూ వేరే ఊరిలో ఉంటున్నారు. బొట్లపాలెంలోనే ఉంటున్న ఆమె సోదరుడు, అదే గ్రామానికి చెందిన గంగిరెడ్డి బ్రహ్మారెడ్డి కుమార్తెను ప్రేమించాడు. వారిద్దరూ ఈ ఏడాది మార్చిలో గ్రామం నుంచి వెళ్లిపోయి పెళ్లి చేసుకున్నారు. అనంతరం పోలీసులను కలిసిన జంట.. అమ్మాయి కుటుంబం నుంచి రక్షణ కల్పించాలని కోరారు. ఎస్పీ ఆదేశాలతో స్థానిక పోలీసులు అమ్మాయి తల్లిదండ్రులతో మాట్లాడారు. భవిష్యత్‌లో ఎటువంటి గొడవలు పడకుండా ఉండాలని సూచిస్తూ వారిని తహసీల్దార్ వద్ద బైండోవర్ చేయించారు. వాళ్లిద్దరూ ఊరికి దూరంగా వేరే ప్రాంతానికి వెళ్లి జీవిస్తున్నారు. కుమార్తె వెళ్లిపోవడంతో పరువు తక్కువగా భావించిన యువతి తల్లిదండ్రులు బ్రహ్మారెడ్డి, పున్నమ్మలు యువకుడి ఇంటికి వెళ్లి అతడి తల్లిని, సోదరిని కులం పేరుతో దూషించి తీవ్రంగా కొట్టారు. తమ కుమార్తెను తెచ్చి అప్పగించకుంటే చంపేస్తామని బెదిరించారు. బాధితుల ఫిర్యాదుతో దర్శి పోలీసులు వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. అనంతరం నిందితులు బెయిల్‌పై విడుదలయ్యారు.

ఈ నేపథ్యంలో సోమవారం యువకుడి సోదరి తన తల్లిని చూడడం కోసం పుట్టింటికి వచ్చారు. అర్ధరాత్రి కుళాయి నీళ్లు పట్టుకోడానికి అమె వీధిలోకి రాగా, బ్రహ్మారెడ్డి, అతని భార్య పున్నమ్మ అమెపై దాడికి పాల్పడ్డారు. కళ్లలో కారం చల్లి.. కత్తులతో విచక్షణరహితంగా దాడి చేశారు. వీధిలో ఈడ్చుకుంటూ లాక్కెళ్లారు.. ఆమెను తాళ్లతో కాళ్లు, చేతులు కట్టి గొడ్డలి వెనక పిడితో తీవ్రంగా కొట్టారు. ఆమెపై పెట్రోలు పోసి నిప్పంటించడానికి ప్రయత్నించారు. స్థానికులు వెంటనే డయల్-100కు ఫోన్ చేసి చెప్పారు.. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. బ్రహ్మారెడ్డి ఇంట్లో బందీగా ఉన్న బాధితురాలిని గుర్తించారు. తీవ్రంగా గాయపడిన ఆమె కాళ్లు చేతులకు ఉన్న కట్లు విప్పి.. ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ మలిక గర్గ్ సీరియస్‌గా స్పందించారు.. నిందితులపై కిడ్నాప్, హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేశారు. నిందితులు బ్రహ్మారెడ్డిని, అతడి భార్య పున్నమ్మను అరెస్టు చేశారు.

# మాది విజన్ డాక్యుమెంట్.. వైసీపీది ప్రిజన్ డాక్యుమెంట్

- చంద్రబాబు తప్పు చేసి ఉంటే జగన్ ఊరుకునేవాడా?
- వైసీపీ నేతల ఎర్రచందనం స్మగ్లింగ్ వల్లే నడకదారిలోకి చిరుతలు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమ ధ్వజం

విజయవాడ (చైతన్యరథం): మేం విజన్ డాక్యుమెంట్ ఇచ్చాం.. వైసీపీ ప్రిజన్ డాక్యుమెంట్ ఇస్తుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ఎద్దేవా చేశారు. విజయవాడలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అభివృద్ధి ఎలా చేయాలో అనేది మా విజన్ డాక్యుమెంట్.. ఎంత మంది జైళ్లకి పంపాలోననేది వైసీపీ ప్రిజన్ డాక్యుమెంట్. వైసీపీకి విజన్ అంటే అర్థమే తెలియదు. అబద్ధాలు చెప్పే వైసీపీ అధికారంలోకి వచ్చింది. జగన్ చెప్పే ప్రతిమాట అబద్ధమే. నవరత్నాలు అంటూ నవ మోసాలు చేశారు. వైసీపీ అవినీతిని ప్రజల్లో ఎండగడతాం. ప్రజా కోర్టులోనే వైసీపీ నేతలను శిక్షిస్తాం. చంద్రబాబు అవినీతి చేశాడంటున్న వైసీపీ నాయకులు.. అధికారంలోకి వచ్చిన ఈ నాలుగున్నరేళ్లు ఏం చేశారు.. ఒక్క రూపాయైనా చంద్రబాబు అక్రమంగా దోచుకున్నారని వైసీపీ ఎందుకు నిరూపించ లేకపోయింది. అమరావతిలో చంద్రబాబు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకున్నారనే సొల్లు పురాణం ఎన్నాళ్లు చెబుతారు..ఎన్ని ఎంక్వైరీలు వేసుకున్నా చంద్రబాబు కాలి గోటిని కూడా తాకలేకపోయారు.. చంద్రబాబు ఏదైనా తప్పు చేస్తే.. ఈ నాలుగున్నరేళ్ల కాలంలో జగన్ ఊరుకునేవాడా.. చంద్రబాబు 420నా.. వైసీపీ వాళ్లంతా 840గాళ్లు. ఏపీలో ఈ నాలుగున్నరేళ్ల కాలంలో రూ.10 లక్షల కోట్ల మేర దోచుకున్నారు. తాగుబోతుల జేబులను కొట్టేసే వైసీపీ నాయకులు.. చంద్రబాబుని విమర్శిస్తారా.. జగన్ పని అయిపోయింది.. అందుకే అబద్ధాలు చెప్పి మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారు. జగన్ చెప్పే ప్రతిమాట అబద్ధమే. నవరత్నాలు అంటూ నవ మోసాలు చేశారు. పది మందికిచ్చి.. 90 మందికి పథకాలు ఎగ్గొట్టారు. ఒంటి మీద మంచి బట్టలున్నా.. పథకాల్లో కోత వేశారు..



అంటూ బొండా ఉమా దుయ్యబట్టారు.

**ఎర్రచందనం స్మగ్లింగ్ వల్లే నడక మార్గంలోకి చిరుతలు**

తిరుమలలో చిరుతల సంచారంపై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమా సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ నేతల ఎర్రచందనం స్మగ్లింగ్ వల్లే చిరుతలు నడక మార్గంలోకి వచ్చేస్తున్నాయని ఆయన ఆరోపణలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీలో పుష్పాలు ఎక్కువయ్యారని ఎద్దేవా చేశారు. వైసీపీ నేతలు ఎర్రచందనం స్మగ్లింగ్ యథేచ్ఛగా చేస్తున్నారని... వైసీపీ దొంగలంతా చేరి ఎర్ర చందనం సహా విలువైన కలపను ఇష్టారాజ్యంగా నరికివేస్తున్నారని విమర్శించారు. దీంతో రక్షణ లేక క్రూరమృగాలు అలిపిరి వైపు వచ్చి జనాలపై దాడులు చేస్తున్నాయని బొండా ఉమ చెప్పారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు అటవీ మృగాల నుంచి రక్షణ కల్పించలేక చేతులెత్తేశారని టీటీడీ ఛైర్మన్‌పై విమర్శలు గుప్పించారు. చిరుతను కొట్టడానికి టీటీడీ ఛైర్మన్ బ్రహ్మాండమైన రూళ్లకర్ర ఇస్తాడట.. భక్తులు ఆ రూళ్ల కర్రను తీసుకుని వీళ్లకు బడిత పూజ చేస్తే అటవీ మృగాలు ఏవీ కూడా కొండపైకి రావని బొండా ఉమ అన్నారు. భక్తులకు సరైన సమాధానం చెప్పుకోలేక రూళ్ల కర్ర ఇస్తామంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసమర్థతను కప్పి పుచ్చుకోవడానికి పిచ్చి మాటలు.. తుగ్లక్ చేష్టలు చేస్తున్నారంటూ బొండా ఉమా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## తెలుగు రాష్ట్రాల్లో రైల్వే డబ్లింగ్ ప్రాజెక్ట్‌లకు కేంద్ర కేబినెట్ ఆమోదం



ఢిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో రైల్వే లైన్ల అభివృద్ధికి సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది.బీబీ నగర్-గుంటూరు డబ్లింగ్ పనులకు ఆమోదం తెలిపింది. కీలక మార్గాల్లో రైల్వే డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ, తెలంగాణ సహా పలు రాష్ట్రాలను కలుపుతూ రైల్వే ప్రాజెక్ట్‌లకు బుధవారం కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. గుంటూరు-బీబీనగర్ మధ్య 239 కి.మీ. మేర రైల్వే లైన్ డబ్లింగ్ పనులకు రూ.3,238 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే సింగిల్ ట్రాక్ మీద రైళ్లు నడుస్తున్న ఈ మార్గంతో హైదరాబాద్-చెన్నై మధ్య దూరం 76 కిలోమీటర్లు తగ్గనుంది. హైదరాబాద్-బెంగళూరు మార్గంలో ముద్ఖేడ్-మేడ్చల్, మహబూబ్ నగర్-డోన్ మధ్య 502 కి.మీ మేర రైల్వే లైన్ డబ్లింగ్ పనులకు రూ. 5655 కోట్లతో పనులు చేపట్టేం దుకు ఆమోదం తెలిపింది. ఏపీలో విజయనగరం నుంచి ఖుర్దా రోడ్ మీదుగా నెర్గుండి వరకు 417 కి.మీ మేర రూ. 5,618 కోట్లతో మూడో రైల్వేలైన్ నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది.

## ఎర్ర మట్టి దిబ్బలు అరుదైన వారసత్వ సంపద

**కాపాడుకోవాలన్న పవన్**

విశాఖపట్నం: ఎర్రమట్టి దిబ్బలు అరుదైన వారసత్వ సంపద.. వాటిని కాపాడుకోవాలని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ)కి వెళ్తామన్నారు. భీమిలి సమీపంలోని ఎర్రమట్టి దిబ్బల వద్ద జరిగిన విధ్వంసాన్ని బుధవారం పరిశీలించిన అనంతరం పవన్ మాట్లాడుతూ ఎర్రమట్టి దిబ్బలు అరుదైన వారసత్వ సంపద అన్నారు. దాదాపు 1200 ఎకరాల్లో ఉండే ఎర్రమట్టి దిబ్బలు.. ఇప్పుడు 292 ఎకరాలే మిగిలాయి. జాతీయ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఎర్రమట్టి దిబ్బలు ఉన్న ప్రాంతాల్లో బఫర్ జోన్ ఏర్పాటు చేయాలి. దీనిపై వైసీపీ ప్రభుత్వం 48 గంటల్లో చర్యలు ప్రారంభించాలి. వేల సంవత్సరాలుగా ఎర్రమట్టి దిబ్బలు సహజసిద్ధంగా ఏర్పడ్డాయి. వైసీపీ నేతలకు కనీస ఇంగిత జ్ఞానం కూడా లేదు. రియల్ ఎస్టేట్ వెంచర్లు, ఎర్రమట్టి దిబ్బల్లో నిర్మాణాలు చేస్తున్నారు. ఉత్తరాంధ్రాలో దోపిడీ ఆగాలి. ఎర్రమట్టి దిబ్బలపై పర్యావరణ ప్రేమికులు దృష్టిపెట్టాలి. ఎర్రమట్టి దిబ్బల సమీపంలో మట్టి తవ్వడానికి వీఎంఆర్డీఏకు ఏం అవసరం వచ్చింది. కలెక్టర్ దీనిపై దృష్టి సారించాలి. 1200ఎకరాలను మొదట నేవీకి ఇస్తే చివరకు 292 ఎకరాలు మిగిలింది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక అవి కూడా అన్యాక్రాంతం అవుతున్నాయని పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఓటు అడిగే నైతిక అర్హత జగన్ కోల్పోయాడు

- మార్కాపురంలో కందుల నారాయణ రెడ్డి ఇంటింటి ప్రచారం -



మార్కాపురం (చైతన్యరథం): ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ అధికారం లోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, ఓటు అడిగే నైతిక అర్హత జగన్ రెడ్డి కోల్పోయాడని నియోజకవర్గ టీడీపీ మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. బుధ వారం మార్కాపురం పట్టణంలో "మహాశక్తి" భవిష్యత్‌కు గ్యారంటీ మినీ మేనిఫెస్టో కార్యక్రమం 18వ వార్డులో తెలుగు మహిళల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి ప్రచారం చేపట్టారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమైందని, వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తే మార్కాపురం నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానని కందుల నారాయణరెడ్డి మాట ఇచ్చారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, మహానాడు వేదికగా రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి, మార్కాపురం మాజీ మున్సిపల్ ఛైర్మన్ వక్కలగడ్డ రాధికా మల్లికార్జున్, కొప్పుల సంధ్యారాణి శ్రీనివాసులు, షేక్ అఫ్రపున్నిసా రాఫ్, ఒంగోలు పార్లమెంటు మహిళా జిల్లా కార్యదర్శి చాటోలు పెద్దక్క, తెలుగు మహిళలు లక్ష్మి,సయ్యద్ మల్లికా,పొరుమాంచాల చెన్నా సునీత, తదితర మహిళలు పాల్గొన్నారు.

# చంద్రబాబుది అభివృద్ధి... జగన్ ది విధ్వంసం

- ఇంటింటికి మహాశక్తి చైతన్య రథయాత్ర చేపట్టిన మూల్పూరి సాయి కల్యాణి -

గుడివాడ (చైతన్యరథం): చంద్రబాబుది అభివృద్ధి... జగన్ ది విధ్వంసం అని, తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం గాడిలో పడుతుందని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయి కల్యాణి అన్నారు. బుధవారం కృష్ణా జిల్లా, గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలం, శేరినరసన్నపాలెంలో తెలుగు మహిళ విభాగం ఆధ్వర్యంలో ఐదోవ రోజు ఇంటింటికి మహాశక్తి రథయాత్ర కార్యక్రమాన్ని ఆమె చేపట్టారు. టీడీపీ మిని మెనిఫెస్టోలో మహిళలకు ఇచ్చిన "మహాశక్తి" హామీలను తెలుగు మహిళలు వివరించారు. నవ్యాంధ్రప్రదేశ్లో కియా మోటార్స్ ను స్థాపించేందుకు కృషి చేసి చరిత్ర సృష్టించిన చంద్రబాబు, హెచ్‌సిఎల్ మరియు టీసిఎల్ వంటి అనేక కంపెనీలను రాష్ట్రంలో తమ యూనిట్లను స్థాపించడానికి ప్రోత్సహించడం ద్వారా అభివృద్ధి ఏమిటో స్పష్టంగా తెలియజేశారని అన్నారు. చంద్రన్న భీమా, పెళ్లి కానుక, రైతులకు రుణమాఫీ, పసుపు కుంకుమ వంటి అనేక సంక్షేమ పథకాలను చంద్రబాబు ప్రవేశపెట్టారని, అలాగే పేదలకు అన్న క్యాంటీన్‌లను ప్రవేశపెట్టారని సాయి కల్యాణి తెలిపారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావడమే ప్రజావేదికను కూల్చడంతో పాటుగా అన్న కాంటీన్లను రద్దుతో మొదలుపెట్టిన విధ్వంస పాలన ఉన్న



కంపనిలతో పాటుగా చంద్రబాబు హయాంలో ఎంపోయూలు చేసుకున్న కంపెనీలను తరిమికొట్టిన చరిత్ర జగన్ ది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ తీసుకున్న మూడు రాజధానులు నిర్ణయంతో వందకు పైగా సంస్థలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయని ఆరోపించారు. రెండు లక్షల కోట్ల సంపద అయిన అమరావతిని జగన్ తన కక్ష రాజకీయాలకోసం చంపేశారని విమర్శించారు.

# అందుకేనేమో వాజ్‌పేయి భారతరత్నగా గుండెల్లో నిలిచిపోయారు

అమరావతి: దివంగత నేత, మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ శ్రద్ధాంజలి ఘటించారు. దేశం కోసమే పుట్టిన మహానుభావులు ఎందరో అని అటువంటి వారిలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయిని ప్రముఖంగా చెప్పుకోవచ్చన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా ఎన్నికైతేనే వందలు వేలకోట్ల ఆస్తులను సంపాదించే రాజకీయ నాయకులు ఉన్న ఈ రోజులలో... మూడుసార్లు ఈ దేశానికి ప్రధానమంత్రిగా పని చేసినప్పటికీ చరమాంకంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వసతి గృహంలోనే తనువు చాలించిన వాజ్‌పేయి గురించి ఏమని చెప్పాలని అన్నారు. అందుకేనేమో ఆయన భారతరత్నగా అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రిగా ఆయన హయాంలో భారత దేశం ఎన్నో విజయాలను చవిచూసిందని తెలిపారు. అణుపరీక్షలు జరిపి భారతదేశాన్ని అణ్వస్త్ర దేశంగా నిలిపింది ఆయనే అని అన్నారు. అరుదైన నాయకుడి వర్ధంతి సందర్భాన ఆ మహానాయకునికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నానని.. తన పక్షాన, జనసేన పక్షాన పవన్ కళ్యాణ్ నివాళులు అర్పించారు.

## ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో లోకేష్ సఫలీకృతం

- యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలిపిన టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ భవిష్యత్తు నాయకుడిగా నారా లోకేష్ మారారని, భవిష్యత్తులో పార్టీని నడిపించే సరైన నాయకుడు టీడీపీలో లేడనే వారికి లోకేష్ తన పాదయాత్రతో సమాధానం ఇచ్చారని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ వ్యాఖ్యానించారు. మంగళగిరి నియోజకవర్గంలో సాగుతున్న యువగళం పాదయాత్రలో ఆమె పాల్గొని... లోకేష్‌కు తన సంఘీ భావం తెలిపారు. అనంతరం లోకేష్‌తో కలిసి నడిచారు. ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యంగా సాగుతున్న లోకేష్ పాదయాత్ర లక్ష్యంవైపు వడివడిగా దూసుకు పోతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకపాలనను ఎక్కడికక్కడ ఎండగట్టి ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో లోకేష్ సఫలీకృతమైయారని అన్నారు. పాదయాత్రను అడ్డుకునేందుకు అధికారపార్టీ నేతలు ఎంతగా ప్రయత్నించినా పట్టువదలని విక్రమార్కుడిలా లోకేష్ ప్రజలతో మమేకమౌతు న్నారని దీంతో అధికారపార్టీ నేతలకు కంటిమీద కునుకులేకుండా పోయిందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమని వైసీపీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రానికి భవిష్యత్

- వైసీపీ ద్వారా అన్ని వర్గాలు ఇబ్బంది పడుతున్నాయి
- ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి
- 33వ వార్డులో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్



ధర్మవరం (చైతన్యరథం): వైసీపీ పాలనలో అస్తవ్యస్థంగా తయారైన రాష్ట్రానికి భవిష్యత్ ఉండాలంటే.. అది చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలోని 33వ వార్డులో బుధవారం ఆయన భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులతో కలసి ఇంటింటికీ వెళ్లి టీడీపీ మినీ మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేశారు. అలాగే మ్యానిఫెస్టోలో ఉన్న పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. కాలనీల్లో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలు కుదేలయ్యాయని.. ప్రజల జీవనం భారంగా మారిందన్నారు. పరిపాలన చేతకాక అస్తవ్యస్థంగా మార్చేశారన్నారు. ఇలాంటి పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించాలంటే అది తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. ధర్మరంలో ప్రతి రోజు ఎమ్మెల్యే గుడ్ మార్నింగ్ చేస్తున్నామని చెబుతుంటారని.. కానీ సమస్యలు మాత్రం ఎక్కడివక్కడే ఉంటాయన్నారు. పట్టణంలో ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించడంలో విఫలమయ్యారన్నారు. మరోవైపు మినీ మ్యానిఫెస్టోలో అన్ని వర్గాలకు ఉపయోగపడే పథకాలు ఉన్నాయని.. ఇప్పటికే వీటికి ప్రజలు ఆకర్షితులవుతున్నారన్నారు. రాష్ట్రానికి ఎవరైతే మంచి చేస్తారన్నది ఆలోచించి ప్రజలు నిర్ణయం తీసుకోవాలన్నారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న టీడీపీ సభ్యులు



లింగారెడ్డిపల్లి (చైతన్యరథం) : గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు అవగాహన కల్పించారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండలం లింగారెడ్డిపల్లి నందు భవిష్యత్తుకు గ్యారంటీ ఇది బాబు గ్యారెంటీలో భాగంగా సాలక్క శ్రీనివాసులు అధ్వర్యంలో మహాశక్తి చైతన్య రథయాత్ర ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజలకు భవిష్యత్తుకు గ్యారెంటీ ద్వారా ప్రజలకు అందజేసే సంక్షేమ పథకాల గురించి శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామకృష్ణ,హిందూపూర్ పార్లమెంట్ ప్రతినిధి నాగేంద్రప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సముద్రపు కరకట్టల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన వైసీపీ

- తీర గ్రామాలకు పొంచి ఉన్న ముప్పు
- పాలకాయతిప్ప నుంచి బసవవానిపాలెం వరకూ పాదయాత్ర
- మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్




అవనిగడ్డ (చైతన్యరథం) : సముద్రపు కరకట్టల అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయటంతో తీర గ్రామాలకు పెను ముప్పు పొంచి ఉందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సముద్రపు కరకట్టలు అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ కోడూరు మండలం పాలకాయతిప్ప నుంచి బసవవానిపాలెం వరకూ బుద్ధప్రసాద్ పాదయాత్ర ప్రారంభించారు. అందులో భాగంగా మీడియాతో మాట్లాడుతూ సముద్రపు కరకట్ట కోసం అప్పటి ఎంపీ మండలి వెంకట కృష్ణారావు పార్లమెంటులో పోరాడి 1966లో కరకట్ట నిర్మించారని తెలిపారు. అప్పటి నుంచి అనేకసార్లు తాను కరకట్టకు మరమ్మత్తులు చేయించినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ళలో కరకట్టను నిర్లక్ష్యం చేయటంతో తీర గ్రామాల్లో నాలుగు వేల ఎకరాలు ముంపునకు గురై సాగుకు నోచుకోవట్లేదన్నారు. విపత్తులు వస్తే తట్టుకునే స్థాయిలో కరకట్ట లేకపోవటంతో గ్రామాల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. మళ్ళీ టీడీపీ ప్రభుత్వం రాగానే ఈ సముద్రపు కరకట్టను అభివృద్ధి చేసి తీరుతామని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం ఆక్వా రంగానికి సబ్సిడీలు ఇవ్వకుండా విద్యుత్ చార్జీలు భారంగా మార్చటంతో తీర గ్రామాల్లో ఆక్వా సాగు గణనీయంగా తగ్గిపోయిందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని, రాగానే దివిసీమ ఆక్వా రంగానికి పూర్వ వైభవం తెస్తామని ప్రకటించారు. పులిగడ్డ ఆక్విడెక్ట్ విషయంలో వైసీపీ పాలకుల నిర్లక్ష్యం పూర్తి స్థాయిలో బయట పడిందన్నారు. రూ.54 లక్షలు మంజూరు చేసి అందులో కేవలం రూ.4లక్షల పనులు మాత్రమే చేయటం, ఆ పనులు కూడా మాన్యువల్ ప్రకారం చేయకపోవటం నిర్లక్ష్యానికి పరాకాష్ట అన్నారు. కాంట్రాక్టరును ఎమ్మెల్యే, ఇరిగేషన్ ఈఈ భుజాన వేసుకుని పనులు పూర్తి చేయకుండా సమయం వృధా చేశారన్నారు. సమస్యలు ప్రస్థావిస్తే పరిష్కారం చేయాలని, అంతేకాని పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడవద్దు ఎమ్మెల్యే రమేష్ బాబూ అంటూ బుద్ధప్రసాద్ మండిపడ్డారు.

## కార్మికుల సంక్షేమ నిధి 669 కోట్లు ఎక్కడ జగన్?

- నియోజకవర్గ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం) : జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భవన కార్మికులు ఇసుక కొరత వల్ల పనులు లేక చాలా ఇబ్బందులు పడ్డారని, అదేవిధంగా భవన కార్మికుల సంక్షేమ నిధి నుండి 669 కోట్లు జగన్మోహన్ రెడ్డి దారి మళ్లించడం జరిగిందని నియోజకవర్గ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. జగ్గయ్యపేట పట్టణం ఏడో వార్డు ఆర్టీసీ కాలనీలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంలో వారు భవన కార్మికుల ఎదుర్కొంటున్న కష్టాల గురించి కార్మికుల నాయకుడు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దృష్టికి తీసుకొని వచ్చారు. తాతయ్య మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమ నిధి అనేది కార్మికుల యొక్క బిడ్డల చదువులకి, కార్మికుల పిల్లల పెళ్లిళ్లకు మరియు జీవిత బీమా కి ఎవరైనా యాక్సిడెంట్ గాయాల పాలైన వారి కుటుంబాలకు , ఎవరైనా చనిపోతే వారి మట్టి ఖర్చులకు ఉపయోగించడం జరుగుతుందని, అటువంటి ధనాన్ని జగన్మోహన్ రెడ్డి ఎటువైపు మళ్లించారో అర్థంకాని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని రానున్నది తెలుగుదేశం ప్రభుత్వంమేనని, వచ్చిన తర్వాత భవన కార్మికుల కష్టాలను తీర్చి వారికి సంక్షేమానికి డోకా లేకుండా తెలుగుదేశం ప్రభుత్వం చేస్తుందని తాతయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, యామర్తి బోస్ యాదవ్, షేక్ సత్తార్, వేరులపూరి సైదా, ఇద్రి నరసింహారావు, గద్దం రాంబాబు యాదవ్, గెల్లా వైకుంఠేశ్వరరావు, కొత్రకూటి సైదులు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ రాజకీయాలలో తనదైన శైలిలో ముద్ర వేసుకున్న నేత కోట్ల విజయభాస్కర్‌రెడ్డి

- డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



డోన్ (చైతన్యరథం) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు కోట్ల విజయ భాస్కరరెడ్డి "జయంతి" సందర్భంగా డోన్ పట్టణంలో డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, టీడీపీ నాయకులతో కలిసి విజయభాస్కరరెడ్డి విగ్రహమునకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ... పెద్దాయన కోట్ల విజయభాస్కర రెడ్డి దేశ రాజకీయాలలో తనదైన శైలి లో ముద్ర వేసుకున్న నేతగా నిలిచారని. పేదవారి ఎదుగుదలే సమాజ నిర్మాణానికి నాంది అని భావించి వారి ఎదుగుదలకు నిరంతరం కృషి చేశారని, నీతి నిజాయితీగా, మచ్చలేని నాయకుడిగా దేశ రాజకీయాలలో గుర్తింపు తెచ్చుకున్నారని అటువంటి వ్యక్తి డోన్ నుండే ప్రాతినిధ్యం వహించడమనేది ఎంతో అదృష్టకరమని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఎన్నో పదవులు అంకరించి ఆపదవులకే వన్నె తెచ్చిన వ్యక్తి కోట్ల విజయభాస్కరరెడ్డిని అన్నారు. వారి పాలనా వ్యవస్థ గురించి ఎంత చెప్పినా తక్కువే అని కొనియాడారు .

ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, బీసీ సెల్ నాయకులు మల్లెంపల్లె జయ్యన్న, ఉపాధ్యక్షులు రాముడు, మైనారిటీ కమిటీ నాయకులు బాబులాల్ ,డోన్ నియోజకవర్గ టిడిపి రైతు కమిటీ అధ్యక్షులు మల్లయ్య, సర్పంచ్ రామిరెడ్డి ,ఓం ప్రకాష్, మల్లెంపల్లి ఎస్సీ సుంకన్న, డోన్ పట్టణ టిడిపి తెలుగుయువత ప్రధాన కార్యదర్శి కేబుల్ కిరణ్ ,జయరాముడు, గోవిందరెడ్డి, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

# పేదలను అభివృద్ధి పథంలో నడిపించడమే చంద్రబాబు ధ్యేయం

- ఇంటింటికి సంక్షేమ పథకాలను వివరించిన తెలుగు మహిళలు
- రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా దిశ చట్టం జీవోలకే పరిమితం
- వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని పిలుపు
- మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర (చైతన్యరథం): పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల మధ్యతరగతి కుటుంబాల అభివృద్ధి పథంలో నడిపించడమే నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అన్నారు. గోవిందపురం పంచాయతీ, గ్రామంలో, మహిళలు, తెలుగు మహిళ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ గత తెదేపా ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను, చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో పథకాలను మహాశక్తి కార్యక్రమం ద్వారా, తెలుగు మహిళలు ప్రజలకు వివరిస్తు ఇప్పుడు ఉన్నటువంటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు రక్షణ లేకుండా దిశా చట్టం జీవోలకే పరిమితం చేసి ఆంధ్ర రాష్ట్రంలో మహిళలకు జరుగుతున్న వేధింపులకు బాధ్యులైనటువంటి ఏ ఒక్కరిని శిక్షించకుండా దిశా చట్టం అమలు చేయకుండా దగాకోరు పాలన చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి చమర గీతం పాడాలని తెలుపుతూ ఈ సందర్భంగా టీడీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మడకశిర మండల కన్వీనర్ లక్ష్మీ నారాయణ, ప్రధాన కార్యదర్శి కోట్ల రంగేగౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ లు కళ్లుమర్రి నాగరాజు, నరేష్ కన్నా,నియోజకవర్గం బిటీడీపీ అధ్యక్షులు కాంతారాజ్, మాజీ ఎంపీపీ ధనలక్ష్మి, రామకృష్ణ, మహాలింగప్ప నాగరాజు, జయరాం, ప్రభాకర్ రెడ్డి, మాజీ డీలర్ రామాంజప్ప, ఇంకా మహిళా సంఘం అధ్యక్షులు నిలమ్మ, సవితమ్మ మహిళ సంఘ సభ్యులు రత్నమ్మ, తిమ్మక్క, శివమ్మ, రత్నమ్మ, సవితమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అసత్యాలు చెప్పడం వైసీపీ పేటెంట్ హక్కు

- శాసనసభ్యులు గద్దె రామమోహన్



విజయవాడ తూర్పు (చైతన్యరథం): వైకాపాలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నుంచి చోటామోటా నాయకుల వరకు కూడా అసత్యాలు చెప్పడమే పనిగా రాజకీయాలు చేస్తున్నారని, అసత్యాలు చెప్పడం వైకాపా వారికి పేటెంట్ హక్కుగా మిగిలిపోయిందని శాసనసభ్యులు గద్దె రామమోహన్ విమర్శించారు. బుధవారం అశోక్ నగర్ లోని తూర్పు తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మీడియా వారితో ఆయన మాట్లాడుతూ.. రిటైనింగ్ వాల్ నిర్మాణం విషయంతో పాటు విజయవాడ అభివృద్ధిపై సకలశాఖా మంత్రి సజ్జల రామ కృష్ణారెడ్డి అసత్యాలు చెప్పాదన్నారు. అబద్దాన్ని వందసార్లు ప్రచారం చేసి అదే నిజం చేయాలని చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గ్రహించాలని కోరారు. కృష్ణానది వెంబడి లక్షలాది మంది పేద ప్రజలు గత 50 సంవత్సరాల నుంచి నివసిస్తున్నారని వారంతా కూడా వరదలు వస్తే అనేక ఇబ్బందులు పడేవారని, వారికి శాశ్వత పరిష్కారం చూపడానికి రిటైనింగ్ వాల్ నిర్మాణమే ఏకైక పరిష్కారమని అన్ని రాజకీయ పార్టీలు నిర్ణయించడం జరిగిందన్నారు. ట్రెనింగ్ వాల్ నిర్మాణం చేయాలని తాను 2010 నుంచి ప్రతి నెలా కూడా 13వ తేదీ మురికి నీళ్లల్లో నిలబడి జలదీక్షలు చేసి, ఆ జలదీక్షలకు తెదేపా రాష్ట్ర నాయకులు అహ్వానించి అప్పటి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో కేవలం ఎన్నికలకు 7 నెలల ముందు కిరణ్ కుమార్ రెడ్డి జీవో మాత్రమే విడుదల చేశారన్నారు. కరకట్ట ప్రజల ఆకాంక్ష మేరకు 2014లో తెదేపా అధికారంలోకి వస్తే రిటైనింగ్ వాల్ నిర్మాణం చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో రూపొందించి దానిపై స్వయంగా చంద్రబాబుతో హామీ ఇప్పించడం జరిగిందన్నారు. దానిలో భాగంగా 2014లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదట సారిగా విజయవాడకు వచ్చినప్పుడు తాను, ఎం.పి, మేయర్ ఇతరు ప్రజాప్రతినిధులతో కలిసి చంద్రబాబును రామలింగేశ్వర నగర్ గాంధీ కాలనీకి తీసుకువెళ్ళి పరిశీలించడం జరిగిందన్నారు. ఆ సమయంలో చంద్రబాబు నాయుడు రిటైనింగ్ నిర్మాణం కోసం నిధులు అంచనాలు, వాల్ నిర్మాణంపై విధివిధానాలు తెలియజేయాలని అధికారులకు అదేశాలు జారిచేయడం జరిగిందన్నారు. అధికారులు రిటైనింగ్ వాల్ను మూడు దశల్లో నిర్మాణం చేయాలని మొదటి దశ 2. 3 కి.మీ యనమలకుదురు నుంచి గీతానగర్ వరకు, రెండవ దశ గీతానగర్ నుంచి వారధి వరకు 1.2 కిమీ, మూడవ దశ వారధి నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు 1.3 కిమీ నిర్మాణాలు చేయాలని చంద్రబాబుకు తెలియజేశారన్నారు. వాల్ నిర్మాణం కోసం నదిలో పిల్లర్లు వేయడానికి గోతులు తీస్తే దాంట్లో ఇసుక పడిపోవడం వాటిని మళ్ళీ తవ్వడంతో కొంత సమయం ఆలస్యమైందని, తదుపరి పిల్లర్లను అనుప కంచెల తో ఏర్పాటు చేసి ఇసుకపడిపోకుండా దృఢంగా వాల్ నిర్మాణం 2.3 కీమీ రూ.165 కోట్లతో పూర్తి చేయడం జరిగిందన్నారు.

తదుపరి ఎన్నికలు రావడం అ ఎన్నికల్లో వైకాపా అధికారంలోకి వచ్చిందని, ఈ ప్రభుత్వంలో రెండు సంవత్సరాలు పనుల ఆపేశారన్నారు. ఆ రెండు సంవత్సరాల్లో అనేక మార్లు వరదలు రావడంతో ప్రజలు వైకాపా వారిని నిలదీయడం జరిగిందని దాంతో రెండవ దశ 1,2 వాల్ ప్రారంభించి పూర్తి చేశారని, ఇప్పుడు మూడవ దశ మొదలు పెట్టారని అంటే తెదేపా ప్రభుత్వంలోనే సగంమేర రిటైనింగ్వాలు నిర్మాణం పూర్తిచేయడం జరిగిందని దీన్ని ప్రజలు గ్రహించాలన్నారు. సిగ్గులేకుండా అబద్దాలు చెప్పడం వైకాపా వారి నైజమని దానిలో భాగంగానే అసెంబ్లీలో సైతం సి.ఎం. జగన్, ఇటీవల సజ్జల రామకృష్ణారెడ్డి కొందరు వైకాపా ఛోటామోటా నాయకులు రిటైనింగ్ వాల్ మొత్తం తామే నిర్మాణం చేసినట్లు చెప్పుకోవటం సిగ్గుచేటన్నారు. తెదేపా పాలనలో విజయవాడలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని సజ్జలు మాట్లాడుతున్నారని, విజయవాడ నగరం మిలమిల లాడుతుందంటే కారణం చంద్రబాబు ప్రభుత్వంలో వేసిన ఎల్.ఇ.డి లైట్లేనన్నారు. తూర్పు నియోజకవర్గంలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు నిర్మాణం చేశామని, కేంద్రం నుంచి నిధులు తెచ్చి స్ట్రామ్ వాటర్ పనులు క్రింద డ్రైనేజీ పనులు చేస్తే వైకాపా వచ్చాక నిలిపివేశారన్నారు. వైసీపీ వారు ఏవో చిన్నచిన్న రోడ్లు వేసి కొబ్బరికాయలు కొట్టుకుంటూ తిరుగుతున్నారని, కానీ తెదేపా ప్రభుత్వంలో టవర్లోన్ రోడ్డు, భారతీ నగర్ రోడ్డు, క్రీస్తురాజపురం రోడ్ వంటి పెద్ద పెద్ద రోడ్డుతో పాటు అనేక సి.సి రోడ్లు, బి.టి రోడ్లు వేయడం జరిగిందన్నారు. కార్పొరేట్ కాలేజీకి ధీటుగా కృష్ణలంక జూనియర్ కాలేజీ నిర్మాణం చేయడం జరిగిందన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన విజయవాడ కార్పొరేషన్ సిబ్బంది జీతాలు కూడా ఇవ్వలేకపోతుంటే చంద్రబాబు 010 పద్దు కింద వారి జీతాలు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించేలా చేశారన్నారు. అలాగే ప్రతి ఏడాది కూడా విజయవాడ కార్పొరేషన్కు ప్రత్యేక నిధులను కేటాయించి 2014-19 మధ్యలో 350 కోట్ల డబ్బులను ఇచ్చారన్నారు. దాంతో కార్పొరేషన్ అప్పులు తీర్చుకోవడం జరిగిందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక మొదటి బడ్జెట్లో విజయవాడ కార్పొరేషన్కు రూ.150 కోట్లు కేటాయించారని కాని అది కాగితాలకే పరిమితమైందని ఇప్పటి వరకు ఆ డబ్బులు కార్పొరేషన్ ఖాతాలోకి జమకాలేదని ఇదే చంద్రబాబుకు, జగన్కు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

విజయవాడకు బుడమేరు కు వరదలు వస్తే సింగనగర్ వంటి ప్రధాన ప్రాంతాలు మునిగిపోయేవని, ఆ సమస్యను పరిష్కరించేందుకు చంద్రబాబు రూ.47 కోట్లు కేటాయించి బుడమేరు నీటిని కృష్ణానదిలోకి డైవర్షన్ చేయించారన్నారు. విజయవాడ తూర్పులో ఎస్సీ, ఎస్టీ నిధులతో అనేక రోడ్లు, భవనాలు నిర్మాణం చేశామని జగన్ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులే రద్దు చేశారన్నారు. వైకాపా వారిని బుద్ధి తెచ్చుకుని నిజాలు మాట్లాడాలని తాను కోరడం లేదని ఎందుకంటే వైకాపా పార్టీనే అబద్దాల పునాదులతో ఏర్పడిందని, కాని నిజాలను ప్రజలు గ్రహించా లన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, రాష్ట్ర బి, సి, సెల్ ఉపాధ్యక్షులు ఈశ్వర్ పేరేపి పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రకు భద్రత కల్పించండి

- విజయవాడ సీపీకి ఉమ్మడి కృష్ణ జిల్లా టీడీపీ నేతల వినతి



విజయవాడ (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లాలో ఈనెల 19, 20వ తేదిలలో జరిగే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా బందోబస్తు పటిష్టంగా అమలు చేయాలని ఉమ్మడి కృష్ణ జిల్లా టీడీపీ నేతలు బుధవారం విజయవాడ పోలీస్ కమిషనర్ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఎటువంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు రక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నెట్టెం రఘురాం, కొనకళ్ళ నారాయణరావు, పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, కొల్లు రవీంద్ర, బొండా ఉమా మహేశ్వరరావు, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి , టీడీపీ న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతు కష్టం పట్టని ప్రజాప్రతినిధి ఉండటం గుడివాడ ప్రజల దౌర్భాగ్యం

- గ్రామాలలో రైతు కన్నీరు చూసి గుండె తరుక్కుపోయింది
- రైతుకు సాయం చేయకపోగా హేళన చేస్తారా?
- టీడీపీ నేత వెనిగండ్ల రాము మండిపాటు



గుడివాడ (చైతన్యరథం): అధికారపార్టీ ఎమ్మెల్యే కొడాలి నాని బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారని తెలుగు దేశంపార్టీ నాయకులు వెనిగండ్ల రాము మండిపడ్డారు. రైతులు నష్టపోలేదన్న ఎమ్మెల్యే వ్యాఖ్యలను వెనిగండ్లరాము ఖండించారు. చేతకాకపోతే మిన్నకుండండి రైతులను హేళన చేస్తే సహించేది లేదన్నారు. బుధవారం గుడివాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాము మాట్లాడుతూ... నియోజకవర్గంలో దాదాపుగా అన్ని గ్రామాలు ఇటీవల కురిసిన వర్షాలకు ముంపుకు గురైయ్యాయని, 70 ఏళ్ల చరిత్ర చిన్న వర్షానికే పొలాలు నీటమునగటం చూడలేదన్నారు. వైసీపి అధికారంలోకి వచ్చిన తరువాత పంటకాలువలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వేసవిలో గుర్రపుడెక్క నివారణకు తీసుకోవాల్సిన చర్యలు తీసుకోకపోవడంతో... రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పటికి ఎక్కడికక్కడ రైతులకు అంగడా ఉంటూ చేతనైన సాయం చేస్తున్నామన్నారు. వేసవిలో ప్రభుత్వం చేయాల్సిన పంటకాలువల పూడిక పనులను ప్రభుత్వం చేపట్టకపోవడంతో తామే సొంత నిధులతో వర్షంలో సైతం ప్రొక్లైన్ల సాయంతో చేపట్టామని వివరించారు. గతంలో కురిసిన అకాల వర్షాలకు పంట కోల్పోయిన రైతులను ప్రభుత్వం ఇంత వరకు ఆదుకోలేదని, పంటనష్ట పరిహారం ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో నందివాడ, గుడ్లవల్లేరు, గుడివాడ రూరల్ ప్రాంతాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.



ప్రాజెక్టుల విధ్వంసం పై యుద్ధ భేరి కార్యక్రమంలో పాల్గొన్న గత టీడీపీ హయాంలో మహానంది మండలం తిమ్మాపురం మోడల్ స్కూల్ అభివృద్ధికి చేపట్టిన పనులు నేటి వైసీపీ ప్రభుత్వం నిలిచిపోవడంతో సెల్ఫీ ఛాలెంజ్ ద్వారా వైసీపీ ప్రభుత్వాన్ని నిలదీసిన శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి.

## దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన నాయకులను కించపరిచిన సజ్జలపై చర్యలు తీసుకోవాలి : సాబీర్ ఖాన్



నెల్లూరు (చైతన్యరథం): భారత దేశానికి స్వతంత్రం తెచ్చిన వారిపై స్వాతంత్ర దినత్సవం రోజున కించపరిచే విధంగా సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న వైసీపీ సోషల్ మీడియా బాధ్యుడు సజ్జల భార్గవ్ రెడ్డిపై తగిన చర్యలు తీసుకోవాలని సాబీర్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతిపితను, రాజ్యాంగ నిర్మాతను, జాతీయ నాయకులను స్వాతంత్ర దినోత్సవం రోజు అవమానించారని నెల్లూరు టౌన్ డీఎస్పీను కలిసిన జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర దినత్సవం రోజు కేవలం జగన్ మోహన్ రెడ్డి ని ప్రసన్నం చేసుకోవడం కోసం జాతిపిత మహాత్మా గాంధీని, రాజ్యాంగ నిర్మాత బి అర్ అంబేద్కర్ని, సావిత్రి బాయ్ పులేని, మౌలానా అబుల్ కాలం అజాద్ని, అల్లూరి సీతారామరాజుని, రాజా రామ్ మోహన్ రాయ్ని జగన్ మోహన్ రెడ్డి కాళ్ళ కింద పెట్టారని అన్నారు. జాతీయ నాయకులను, స్వాతంత్ర సమర యోధులను అవమానపరుస్తు సైకో జగన్ ప్రాప్తం కోసం పోస్టులు పెట్టిన సజ్జల భార్గవ రెడ్డి పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. భారత దేశ చిత్ర పటానికి జాతీయ జెండా రంగులు పెట్టి ఆంధ్ర రాష్ట్ర సరిహద్దుల వరకు వైకాపా రంగులు వేశారు ఈ సైకోలు.

ఈరోజు పింగిలి వెంకయ్య బ్రతికి ఉండుంటే సిగ్గుతో తల దించుకునే వారని ఆయన అన్నారు. పోలీసులు తగు విచారణ జరిపి దేశం ప్రతిష్ట, జాతీయ ఉద్యమకారుల, నాయకుల పరువు తీసే విధంగా ఉన్న వీటిపై చర్యలు తీసుకోవాలని సాబీర్ ఖాన్ కోరారు. వారితో పాటు తెదేపా పార్లమెంట్ కార్యదర్శి కనపర్తి గంగాధర్,28 డివిజన్ ఇంచార్జ్ చెక్క సాయి సునీల్ ,లీగల్ సెల్ రియాజ్,గుద్దేటి చెంచెయ్య,మౌలానా అజీజ్,షేక్ అస్లాం,ఉయ్యాల జగన్ మోహన్,సయ్యద్ సాజీత్ బాషా,అకుల రాజేష్,శేషు,మునిశేఖర్ నాయుడు, జంగం సుబ్బన్న,పల్లిపాటి శ్రీనివాసులు, సుమన్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి బాటగా మిషన్ రాయలసీమ

- మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

తిరుపతి (చైతన్యరథం): రాయలసీమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా, సీమను అభివృద్ధి బాట పట్టించేందుకు హామీ ఇస్తూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా విడుదల చేసిన ప్రణాళికే "మిషన్ రాయలసీమ" ప్రోగ్రాం తిరుపతిలో మాజీ శాసనసభ్యులు టీడీపీ ఇన్చారి మన్నూరు సుగుణమ్మ వారి ఆధ్వర్యంలో, స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కూడలి నందు మిషన్ రాయలసీమ కరపత్రాలను పంచుతూ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగు యువత నాయకులు ,ఆర్పి శ్రీనివాస్ ,మధుబాబు, తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత నాయకులు శ్రీనివాస్ యాదవ్, టీడీపీ యువత పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు

- మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి



పుట్టపర్తి (చైతన్యరథం): స్వతంత్ర సమరయోధులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా అయన త్యాగాలను స్మరించుకుంటూ పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తిలో పల్లె మాట్లాడుతూ.. స్వతంత్ర సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న చిరస్మరణీ యమైన వ్యక్తి అని భారతదేశ బానిస సంకెళ్ళ నుంచి విముక్తి పొందడానికి ఎంతో మంది త్యాగాల ఫలము మనము ఇవాళ అనుభ విస్తున్నామని అందులో ముఖ్యమైన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న అని మాజీ మంత్రి పల్లె అన్నారు. అనంతరం జయంతి వేడుకల్లో పాల్గొన్న మహిళలకు వస్త్రధానం నిర్వహించారు.

### గౌతు లచ్చన్నకు నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు



మచిలీపట్నం (చైతన్యరథం): బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి ,ప్రియతమ నాయకులు సర్దార్ గౌతు లచ్చన్న 115 వ జయంతి సందర్భంగా మచిలీ పట్టణం బస్సు స్టాండ్ వద్ద గల సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళు లర్పించిన మాజీ పార్లమెంట్ సభ్యులు, కృష్ణాజిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, డాక్టర్ ధనమంతా చారి, జనసేన నాయకులుబండ్రెడ్డి రామకృష్ణ, బిజెపి నాయ కులు శ్రీరామచంద్రమూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, రాష్ట్ర బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు



కావలి (చైతన్యరథం) : సర్దార్ గౌతు లచ్చన్న 114వ జయంతి వేడుకలు కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు అదేశానుసారం నిర్వహించారు. ముందుగా అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న గారి గురించి ఎంత మాట్లాడినా తక్కువేనని, స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్నను స్మరించుకుంటూ.. తెలుగుదేశం పార్టీ అయన సిద్ధాంతాలను కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, మాజీ మండల అధ్యక్షులు కోసూరి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బడుగు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన మహనీయుడు గౌతు లచ్చన్న

- విజయవాడలో గౌతు లచ్చన్న 115వ జయంతి వేడుకలు
- నివాళులర్పించిన టీడీపీ నేతలు




విజయవాడ (చైతన్యరథం) : సమాజంలో అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన మహనీయుడు సర్దార్ గౌతు లచ్చన్న అని బడుగు వర్గ పోరాటయోధుడు లచ్చన్న అని మజీమంత్రి, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ కొనియాడారు. బుధవారం సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతి కార్యక్రమం విజయవాడలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ... దేశంలోనే సర్దార్లుగా పేరొందిన ప్రముఖుల్లో ఒకరు సర్దార్ వల్లభాయ్ పటేల్, మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న అని, ఒకరు దేశస్థాయిలో మరొకరు రాష్ట్రస్థాయిలో రాణించార న్నారు. సర్దార్ అంటే సేనాని.... స్వాతంత్రోద్యమ పోరాటాలు, ఎన్నో ఉద్యమాలు నడిపిన కురు వృద్ధుడు సర్దార్ గౌతులచ్చన్న అని, 29 సంవత్స రాల వయసులోనే ఇచ్చాపురం నుండి తడవరకు 2400 కిలోమీటర్లు జమీందారీ, ఇనాం వ్యవస్థల రద్దు కోసం సుదీర్ఘ పాదయాత్ర నిర్వహించి పెను సంచలనం సృష్టించారన్నారు. జమీందారీ వర్గాల వ్యతిరేక పోరాటాల వీరునిగా ప్రజా హృదయాల్లో లచ్చన్న స్థానం చెక్కుచెదరనిది అన్నారు. లచ్చన్న సాహసానికి, కార్య దక్షతకు మెచ్చి ప్రజలు ఇచ్చిన కితాబే సర్దార్ అని రఘురామ్ పేర్కొన్నారు. బీసీల అభివృద్ధి కోసం వృత్తిపరంగా రాష్ట్రంలో గౌడ, ఈడిగా, శెట్టిబలిజ, శ్రీశైన, యాత కులస్తులం దరినీ కలిపి ఒకే గౌడ కులంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం నుండి జీవోను తీసుకువచ్చి ఐక్యత చాటారన్నారు. తెలుగులో మంచి ఉపన్యాసకుడుగా, రాజాజీ ఉపన్యాసాలు అనువాదికుడుగా చరిత్ర ముద్ర వేయించుకున్న బడుగు వర్గ పోరాట యోధుడు లచ్చన్న అన్నారు. అంటరానితనం నిర్మూలన, అంటరానితనంపై కత్తి ఝళిపించిన పోరాటయోధుడు లచ్చన్న అని అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్నని అదర్శంగా తీసుకుని టీడీపీ నాయకులు, కార్యకర్తలు నడుచుకోవాలని నెట్టెం రఘురామ్ సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణ, పోలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు, శాసనసభ్యులు గద్దెరామ్మోహన్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొత్త నాగేంద్ర కుమార్(నాగబాబు), రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఈశ్వర్ ప్రేమ్ పి, బీసీ నాయకులు శొంఠి శివరాం ప్రసాద్ గౌడ్, పామర్తి కిషోర్ బాబు, కత్తుల మణికంఠ, వాకా వెంకటేశ్వరావు గౌడ్, ఆరేపల్లి వెంకటేశ్వర రావు, వీరంకి కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు తరాల ఆదర్శప్రాయుడు సర్దార్ గౌతు లచ్చన్న



- స్వతంత్ర సంగ్రామంలో.. రాజకీయ పోరాటంలో లచ్చన్న స్ఫూర్తి చిరస్మరణీయం

పామర్రు (చైతన్యరథం): తుది శ్వాస విడిచే వరకు నీతి నిజాయితీతో తాను నమ్మిన సిద్ధాంతం కోసం, బడుగు బలహీన వర్గాల సేవలో పరితపించిన మహోన్నత నాయకుడు డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న అని రాష్ట్ర టీడీపీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి పేర్కొన్నారు. తోట్లవల్లూరు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతి సందర్భంగా లచ్చన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తన రాజకీయ గురువు అచార్య ఎన్జీరంగా కోసం తాను గెలుపొందిన శ్రీకాకుళం పార్లమెంట్ స్థానానికి ఒక్కరోజు కూడా పార్లమెంటుకు వెళ్లకుండా రాజీనామా చేసి, ఆ స్థానంలో తన గురువు ఆచార్య ఎన్జీరంగాని పోటీలో నిలిపి గెలిపించి పార్లమెంట్‌కి పంపిన చరిత్ర ఈ దేశంలో ఒక్క సర్దార్ గౌతు లచ్చన్నకు మాత్రమే ఉందని అన్నారు. ప్రతిపక్ష నాయకుడు అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గిన చరిత్ర కూడా సర్దార్ లచ్చన్నదే అన్నారు. రైతు సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ తడ నుండి ఇచ్చాపురం వరకు ఆనాడే రైతుల కోసం పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. ఈ విధంగా తన జీవితాన్ని రైతు, బడుగు, బలహీన వర్గాల సేవలో గడిపిన మహనీ యుడు గౌతు లచ్చన్న అని పేర్కొన్నారు. స్వతంత్ర సంగ్రామంలో.. రాజకీయ పోరాటంలో ప్రజా స్వామ్య బాహుబలి లచ్చన్న అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల తెలుగు రైతు అధ్యక్షులు నెక్కలపూడి మురలి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు వీరంకి పరుశురాం, గోరిపర్తి గోప య్య, వల్లూరు రాంబాబు, బొడ్డు సుగుణ రావు, చిరుమామిళ్ల మోహన్ మంజు, డొక్కు శివ శంకర్, తోట సాయిబాబు, వీరంకి నాగర్జున, తోట రామ కృష్ణ, తెలుగు నానిదౌలా, నెక్కలపూడి రాంబాబు, సలాం, జంపాన కొండ, గోరిపర్తి శ్రీను, లంక రమేష్, అకునూరు శివయ్య, మహమ్మద్ రఫీ, డొక్కు నాగయ్య, వల్లూరు ఏసు పాల్గొన్నారు.

## గౌతు లచ్చన్నకు గుంటూరు బీసీ విభాగం నివాళి

- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు



గుంటూరు (చైతన్యరథం): ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి గుంటూరు టీడీపీ జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా స్వతంత్ర భారత రాజకీయాలలో కూడా తనదైన ముద్ర వేసిన ధీశాలి, త్యాగశీలి సర్దార్ గౌతు లచ్చన్న అని నేతలు పేర్కొన్నారు. బలహీన వర్గాలు, రైతులు, కార్మికుల ప్రగతి, సంక్షేమాల కోసం ఆయన చేసిన ఉద్యమాలు చిరస్మరణీయంగా మిగిలాయన్నారు. లచ్చన్న స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శేషయ్య, గాలి సుబ్బారావు, చెన్ను శ్రీనివాస్ కుమార్, రావుల మణి గౌడ్, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి 'గౌతు లచ్చన్న'

- మంగళగిరి టీడీపీ కార్యాలయంలో ఘనంగా సర్దార్ జయంతి వేడుకలు



మంగళగిరి (చైతన్యరథం): స్వాతంత్ర్య సమరయోధులు, బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన ఉద్యమ వీరుడు సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతి వేడుకలను మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. మంగళగిరి పట్టణ బీసీ సెల్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఆయన చిత్రప టానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు మాట్లాడుతూ గౌతు లచ్చన్న భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు తోట పార్థసారథి, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూల్‌లో కోట్ల విజయభాస్కర్ రెడ్డి 103వ జయంతి

- పాల్గొన్న ఆయన కుటుంబ సభ్యులు, టీడీపీ నేతలు



కర్నూలు (చైతన్యరథం): రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి 103 జయంతిని కర్నూలులో టీడీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి కిసాన్ ఘాట్ చేరుకుని నివాళులర్పించారు. రాష్ట్ర రాజకీయాల్లో కోట్ల తనదైన ముద్ర వేశారని నేతలు కొనియా డారు. అనంతరం నగరంలోని పాతకంట్రోల్ రూమ్ వద్ద ఉన్న విజయభాస్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జి ఆకేపోగు ప్రభాకర్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి పి.జి. నరసింహు లుయాదవ్ పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు

- టీడీపీ నాయకులు



నందిగామ (చైతన్యరథం): దసరాలో చంద్రబాబు ప్రకటించే టీడీపీ మేనిఫెస్టో దెబ్బకు వైసీపీ బంగాళాఖాతంలో కలుస్తుందని మాజీ మంత్రి తెదేపా నేత దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండల టీడీపీ కార్యకర్తల యువగళం సమాయత్త సమావేశంలో తెదేపా శ్రేణులు, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి మాజీ మంత్రి తెదేపా నేత దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. దేవినేని ఉమా మాట్లాడుతూ.. గొల్లపూడి ఎన్టీఆర్ విగ్రహం నుండి ప్రకాశం బ్యారేజి వరకు పాదయాత్రగా వెళ్లి లోకేష్ బాబును జిల్లాలోకి ఆహ్వానిద్దాం అంటూ.. యువగళంలో కృష్ణాజిల్లా పౌరుషం ఏంటో చూపించాలని ఆయన అన్నారు. రెండురోజులు విజయవాడ మహానగరంలో సుమారు 30కిలోమీటర్ల పాదయాత్ర కొనసాగుతుందని, మూడోరోజు గన్నవరంలో లక్షల మందితో బహిరంగం సభ దద్దరిల్లిపోతుందని, అందరం కలసి లోకేష్ పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై చంద్రబాబు చేపట్టిన యుద్ధభేరి, లోకేశ్ చేపట్టిన యువగళంకు లక్షలాది మంది జనం వస్తుండడంతో జగన్ వెన్నులో వణుకు మొదలై, అసహనంతో తప్పుడు కేసులతో భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. అరాచకాలు, విధ్వంసాలతో ప్రారంభమైన వైసీపీ ప్రభుత్వ పాలనకు రోజులు దగ్గరపడ్డాయని, తప్పుడు కేసులకు, అరెస్టులకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ భయపడవద్దని, రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, వైసీపీకి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.

## మహిళా శక్తిని వైసీపీ ప్రభుత్వానికి తెలిసేలా జగన్‌ను గద్దె దింపాలి

- మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు



నూజివీడు (చైతన్యరథం): మహిళా శక్తిని ఈ ప్రభుత్వానికి తెలిసేలా చేసి జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దే దింపాలని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు మండలం తుక్కులూరు గ్రామంలో మహాశక్తి ప్రచార కార్యక్రమానికి సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం మినీ మేనిఫెస్టోలో మహిళలకు చంద్రబాబు ఇచ్చిన హామీలను వివరిస్తూ ఇంటింటి ప్రచారాన్ని మహిళలతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వ పథకాలను అమలు చేస్తానని చెబుతున్న జగన్ రెడ్డి మహిళలకు చేసింది శూన్యమన్నారు. ఇస్తున్న పథకాలను మాత్రమే చెబుతున్నారని మరి పెంచిన పన్నులు వసూలు చేస్తున్న వాటి గురించి ఎందుకు సమాధానం చెప్పరన్నారు. విద్యుత్ బిల్లులను 9సార్లు పెంచారని బస్ చార్జీలను మూడుసార్లు పెంచారని ఇంటి పన్ను ఆస్తి పన్ను ఇలా పెంచని పన్ను అంటూ లేదన్నారు.

పన్నులు పెరగకుండా సంక్షేమ పథకాలు అమలు అవ్వాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎనమదల ఉషారాణి, ఏలూరు పార్లమెంటు అంగన్వాడి డ్వాక్రా మహిళా అధ్యక్షురాలు కౌన్సిలర్ కొమ్మని విజయ గారు, ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళా నాయకురాలు,మాజీ కౌన్సిలర్ గోళ్ల దుర్గాదేవి , ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు యనమదల సృజనా చౌదరి,తెలుగు మహిళలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోంది

- ముఖ్యంగా రైతులు, యువత, మహిళలకు నష్టం జరిగింది
- ప్రజల భవిష్యత్ కు గ్యారెంటీ టీడీపీతోనే సాధ్యం
- రామగిరిలో ప్రజలతో మాజీ మంత్రి పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం) : వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండల కేంద్రంలో బుధవారం ఆమె భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల నాయకులు, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా తిరుగుతూ మినీ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ దేవాలయం దగ్గర సెల్ఫీ తీసుకున్నారు. అలాగే ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ముఖ్యంగా ఈప్రభుత్వంలో అభివృద్ధి అన్నది ఎక్కడా లేదని స్థానికులు అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు కేవలం కొందరికే అందుతున్నాయన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి టీడీపీ అధినేత చంద్రబాబు మినీ మ్యానిఫెస్టోను రూపొందించారన్నారు. వారికి భవిష్యత్‌లో ఎలాంటి కష్టాలు లేకుండా చేయడానికి ఆరు అద్భుతమైన పథకాలు తీసుకొచ్చారన్నారు. వీటిలో ముఖ్యంగా మహిళలకు మంచి జరిగే విధంగా పథకాలు ఉన్నాయన్నారు. అమ్మకు వందనం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్, నెల నెలా ఆర్థిక సాయం వంటివి ఉన్నాయన్నారు. రైతులకు ప్రతి యేటా పెట్టుబడి సాయంతో పాటు యువతకు ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి వంటివి ఉన్నాయన్నారు. అన్ని అంశాలు మీరు పరిశీలించుకోవాలన్నారు. టీడీపీ హయాంలో పాలన ఎలా ఉంది.. ఇప్పుడు వైసీపీ పాలన ఎలా ఉందన్నది ప్రజలు గమనించాలన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో దౌర్జన్యాలు పెరిగిపోయాయని.. ఇవన్నీ పోవాలంటే మళ్లీ తెలుగుదేశం రావాలని సునీత అన్నారు.

# జగన్‌రెడ్డి మాకు త్రాగునీరు ఎక్కడ?

- సమస్యలు చెబుదామన్నా స్థానిక ఎమ్మెల్యే రక్షణ నిధి అందుబాటులో ఉండని వైనం
- తిరువూరు టీడీపీ ఇంచార్జి శావల దేవదత్



తిరువూరు (చైతన్యరథం) : మునుకుళ్ల గ్రామంలోని ప్రజలకు మంచినీటి సమస్య ఎక్కువగా ఉన్నదని మా గ్రామాన్ని పట్టించుకున్న నాదుడే లేడని స్థానికంగా గెలిచినా ఎమ్మెల్యే రక్షణ నిధి కనీసం సమస్య చెబుదామన్నా గాని అందుబాటులో ఉండటం లేదని, తిరువూరు టీడీపీ ఇన్చార్జ్ శావల దేవదత్‌కు గ్రామస్తులు తెలిపారు. మునుకుళ్ల గ్రామంలో టీడీపీ శ్రేణులతో కలిసి మహానాడులో ప్రకటించిన మహాశక్తి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ప్రతి ఇంటికి వెళ్లి కరప్రతాలను అందజేస్తూ తెలియజేశారు.

ఈ కార్యక్రమలో శావల దేవదత్ మాట్లాడుతూ.. మునుకుళ్ల స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ అధికారం చేపట్టిన వెంటనే అధినేత నారా చంద్రబాబు నాయుడు సహకారంతో తనని కూడా ఎమ్మెల్యేగా దీవించిన వెంటనే గ్రామంలో తాగు నీటి సమస్య లేకుండా ప్రతి ఇంటికి కొళాయితో మంచి నీరు అందించే బాధ్యత తనది అని గ్రామస్తులకు ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే రక్షణ నిధిని ఉద్దేశించి మాట్లాడుతూ కనీసం నియోజకవర్గంలో ఉన్న గ్రామాలలో మంచినీటి సమస్య కూడా తీర్చలేని నీకు ఎమ్మెల్యేగా కొనసాగే అర్హత లేదని హెచ్చరించారు. గ్రామాలలో రోడ్లు సరిగా లేవు, మంచినీటి సమస్య అధికంగా ఉంది .డ్రైనేజీలు లేవు, వీధి దీపాలు లేవు, ఇన్ని సమస్యలు పెట్టుకొని నువ్వు ఎమ్మెల్యేగా నియోజకవర్గం లో అధికారం చలాయించడానికి అనర్హుడవి అంటూ ధ్వజమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తు లోకేష్‌తోనే సాధ్యం



- మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో హలో లోకేష్ ముఖాముఖి కార్యక్రమానికి తరలివెళ్లిన గుంటూరు యువత

గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలోని యువత భవిష్యత్తు నారా లోకేష్‌తో, ప్రజల భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యమని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ నేత, జాతీయ అధికారప్రతినిధి మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం మంగళగిరిలో నారా లోకేష్ అధ్వర్యంలో చేపట్టిన హలో లోకేష్ ముఖాముఖి కార్యక్రమం విజయవంతం చేయాలని నసీర్ కోరారు. ఈ సందర్భంగా గుంటూరు నగరం నుంచి నసీర్ యువతతో కలిసి ద్విచక్ర వాహనాలతో పెద్దఎత్తున ర్యాలీగా మంగళగిరి తరలి వెళ్లారు. రాష్ట్రంలో యువత పడుతున్న ఇబ్బందులు, నిరోద్యోగం, ప్రభుత్వం కల్పించలేని వ్యాపార అవకాశాలు, బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు, నిరుద్యోగులకు భృతి వంటి వాటిని వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. సంక్షేమం మాటున వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని తిప్పికొట్టేందుకే లోకేష్ యువగళం పాదయాత్ర చేపడుతున్నారని అన్నారు. యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి పెద్దఎత్తున స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ఏలూరి నరేంద్ర, మైనారిటీ అధ్యక్షులు జమీర్, మైనారిటీ నాయకుడు షేక్. ఉస్మాన్, ఉప్పుటూరి వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## హలో లోకేష్ కార్యక్రమానికి తరలివెళ్లిన గుంటూరు తెలుగు యువత

- సాయికృష్ణ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

గుంటూరు (చైతన్యరథం): మంగళగిరిలో ఎర్రబాలెం వద్ద యువత విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై చర్చించేందుకు యువగళం పాదయాత్రలో భాగంగా నారా లోకేష్ చేపట్టిన "హలో లోకేష్" కార్యక్రమానికి గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ అధ్వర్యంలో యువత భారీగా తరలి వెళ్లారు. తెలుగుయువత జిల్లా కమిటీ సభ్యులతో పాటు గుంటూరులోని వివిధ కళాశాలల యువత విద్యార్థులు గుంటూరు జిల్లా పరిధిలోని తెలుగుయువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తమ భవిష్యత్తు టీడీపీతోనే బాగుంటుందని రాష్ట్రంలోని యువత ఆలోచిస్తున్నారని, కాబట్టే హలో లోకేష్ కార్యక్రమానికి యువత నుంచి పెద్దఎత్తున స్పందన లభిస్తోందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు, ఉపాధి లభిస్తోందని, వైసీపీ నాలుగున్నరేళ్ల పాలనలో యువత భవిష్యత్తు నిర్వీర్యమైందని సాయికృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.



## మళ్లీ డేంజర్ మార్క్‌ను దాటిన యమునా నది ప్రవాహం



ఢిల్లీ : యమునా నది నీటి ప్రవాహం మరోసారి డేంజర్ మార్క్‌ను దాటింది. గత రెండు రోజులుగా ఢిల్లీకి ఎగువన ఉన్న హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు యమునా నదికి వరద పోటెత్తుతోంది. కేంద్ర జల సంఘం అధికారుల వివరాల ప్రకారం.. మధ్యాహ్నం 3 గంటలకు పాత రైల్వే బ్రిడ్జి వద్ద యమునా నది నీటిమట్టం 204.50 మీటర్ల ప్రమాద స్థాయిని దాటింది. ఆ తర్వాత రాత్రి 10 గంటలకు 205.39 మీటర్లకు పెరిగింది. నేడు నదిలో నీటి మట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కొండ ప్రాంతంలో భారీ వర్షాలు కొనసాగితే ఢిల్లీలో యమునా నీటి మట్టం 206.00 మీటర్లకు చేరే అవకాశం ఉందన్నారు. యమునా నీటి మట్టం మళ్లీ ప్రమాదకర స్థాయికి చేరడంతో ఢిల్లీ వాసులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. జులై నెలలో యమునా నది ప్రమాదకర స్థాయిని మించి ప్రవహించడంతో రాజధాని ప్రాంతం నీట మునిగిన విషయం తెలిసిందే. ఆ వరద నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ఢిల్లీ ప్రజలు తాజాగా మరోసారి యమునా ప్రవాహం పెరగడంతో ఆందోళన చెందుతున్నారు.

## సిమ్లాలో కూలిన ఆలయం

**- మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన మూడు తరాలు**



సిమ్లా : సమ్మర్ హిల్ ప్రాంతంలోని ఆలయం కొట్టుకు పోవడంతో ఈ ప్రమాదంలో ఓ కుటుంబానికి చెందిన మూడు తరాల సభ్యులు దుర్మరణం పాలవడం విషాదం నింపింది. శివాలయం కూలినప్పుడు ముగ్గురు పిల్లలు సహా కుటుంబానికి చెందిన ఏడుగురు ఆలయంలో ఉన్నారు. మృతులను పవన్ శర్మ ఆయన భార్య సంతోషి కుమారుడు అమన్, కోడలు అర్చన, ముగ్గురు మనవరాళ్లు ఉన్నట్లు గుర్తించారు. ఈ ప్రమాదంలో ఐదుగురు కుటుంబసభ్యుల మృతదేహాలను గుర్తించినట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణ బలగాలు తెలిపాయి.

ఈ కుటుంబానికి చెందిన ఇద్దరితో పాటు మరో ఇద్దరి ఆచూకీ ఇంకా లభించలేదు. తమ కుటుంబసభ్యుల మృతదేహాలు గుర్తించి త్వరగా తమకు అప్పగించాలని, తాము మూడు రోజులుగా ఎదురుచూస్తున్నామని బాధిత కుటుంబానికి సమీప బంధువు సునీత శర్మ కోరారు. తమకు భగవంతుడు ఏం చేశాడన్నది తమకు తెలియడం లేదని ఆ కుటుంబానికి చెందిన సునేది కన్నీరుమున్నీరయ్యారు.

# 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న బీజేపీ

- సీఈసీలో మొత్తం 15 మంది సభ్యులు
- బలహీనంగా ఉన్న స్థానాలు గుర్తించి, తగిన అభ్యర్థులను ఎంపిక విషయమై..
- ముందస్తు సమావేశం



ఢిల్లీ : ఈ ఏడాది చివర్లో జరగనున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ ఇప్పటి నుంచే కసరత్తు మొదలుపెట్టింది. అభ్యర్థుల ఎంపిక, విధివిధానాలపై తుది నిర్ణయం తీసుకునే బీజేపీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ ఢిల్లీలో సమావేశమవుతోంది. సాధారణంగా ఈ కమిటీ ఎన్నికల తేదీ ప్రకటించిన తర్వాత సమావేశమై అభ్యర్థులను ఎంపిక చేస్తుంది. కాని, ఈసారి ఎన్నికలకు సంబంధించి ఎటువంటి ప్రకటన రాకముందే ఈ కమిటీ సమావేశమవుతుండటం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇలా ముందస్తుగా సమావేశం కావడం బహుశా ఇదే మొదటిసారి.

బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో సీఈసీలో సభ్యులైన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర సభ్యులందరూ పాల్గొంటారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు వీడీ శర్మ, ఛత్తీస్‌గఢ్ బీజేపీ అధ్యక్షుడు అరుణ్ సావో ఆ రాష్ట్రానికి చెందిన ఇతర కీలక నేతలు కూడా ఈ సమావేశానికి హాజరుకానున్నారు. సీఈసీలో మొత్తం 15 మంది సభ్యులున్నారు. అందరూ సమావేశానికి హాజరుకానున్నారు.

బలహీనంగా ఉన్న స్థానాలు గుర్తించడం, అక్కడ బలమైన అభ్యర్థులను నిలపడం వంటి కీలక అంశాలపై సీఈసీలో మేధోమథనం జరుగుతుందని బీజేపీ వర్గాలు తెలిపాయి. అధిక దృష్టి పెట్టాల్సిన స్థానాలను ఇప్పటికే బీజేపీ నాయకత్వం గుర్తించినట్టు సమాచారం. మధ్యప్రదేస్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌కు సంబంధించిన కొన్ని స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేసే అవకాశం కనిపిస్తోంది. ఎన్నికలకు సంబంధించిన ప్రచార వ్యూహం, అభ్యర్థుల ఎంపిక అంతా ఈ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ కనుసన్నల్లోనే జరుగుతుంది.

ఈ ఏడాది చివరిలోపు అంటే నవంబర్-డిసెంబర్‌లో ఐదు రాష్ట్రాలు, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మిజోరం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నారు. ఈ ఐదు రాష్ట్రాల్లో కేవలం మధ్యప్రదేశ్‌లో మాత్రమే బీజేపీ అధికారంలో ఉంది. మిజోరంలో మిత్ర పక్షం మిజో నేషనల్ ఫ్రంట్-ఎంఎన్‌ఎఫ్ అధికారంలో ఉన్నా మణిపూర్ సంక్షోభం తర్వాత ఆ పార్టీతో బీజేపీ సంబంధాలు కొంత దెబ్బతిన్నాయి. వచ్చే ఏడాది ఏప్రిల్-మేలో జరిగే లోక్‌సభ ఎన్నికలకు ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికలు సెమిఫైనల్‌గా రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి.

## డిజిటల్ ఇండియాకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్

ఢిల్లీ : డిజిటల్ ఇండియా ప్రోగ్రామ్ విస్తరణ పనుల కోసం కేంద్ర కేబినెట్ రూ.14,903 కోట్ల అదనపు వ్యయానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఉన్నత స్థాయి క్యాబినెట్ సమావేశంలో ఈ నిర్ణయానికి ఆమోదం పడిందని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. దేశవ్యాప్తంగా డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ కోసం చేస్తున్న ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకెళ్లడం, ప్రోగ్రామ్‌లోని పలు అంశాలను మరింతగా మెరుగుపరచడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. దేశంలోని ఐటీ నిపుణుల నైపుణ్య స్థాయిని పెంచడం డిజిటల్ ఇండియా ప్రోగ్రామ్ ప్రధాన లక్ష్యాల్లో ఒకటి. ఈ మేరకు భారత్‌కి చెందిన 5 లక్షల 25 వేల మంది ఐటీ నిపుణులు తమ నైపుణ్యాలను వృద్ధి చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇంకా రానున్న రోజుల్లో ఇది మరింత సాధికారత, శ్రామికశక్తికి దారి తీసే అవకాశం ఉంది.



అలాగే ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీ మరింత కష్టతరంగా మారడంతో, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ సామర్థ్యాలను పెంపొందించడంపై కూడా ప్రోగ్రామ్ దృష్టి సారిస్తోంది. ఇందు కోసమే 2 లక్షల 65 వేల మంది సైబర్ సెక్యూరిటీ సిబ్బంది శిక్షణ పొందనున్నారు. ఈ క్రమంలో ఉమాంగ్ ప్లాట్‌ఫామ్ గణనీయమైన ప్రోత్సాహాన్ని అందుకోనుంది. ఇప్పటికే ఉన్న 1700 సేవలకు అదనంగా 540 అద్భుతమైన 540 కొత్త మోడ్‌లు కలిశాయి. ఇవి సైటర్ సేవల యుటిలిటీ, యాక్సెసిబిలిటీని మరింతగా మెరుగుపరుస్తాయి.

## ప్రయాణికుడికి రూ.6 తిరిగి ఇవ్వని రైల్వే క్లర్క్

**- 26 ఏండ్లుగా కోర్టు చుట్టూ తిరుగుతున్న వైనం**

ముంబై : రైల్వే కౌంటర్ నుంచి టికెట్ కొనుగోలు చేసిన ప్రయాణికుడికి రైల్వే క్లర్క్ రూ.6 తిరిగి ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో సస్పెండైన అతడు 26 ఏండ్లుగా కోర్టు చుట్టూ తిరుగుతున్నాడు. అయినప్పటికీ ఊరట లభించలేదు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. కుర్లా టెర్మినస్ జంక్షన్ స్టేషన్‌లో రైల్వే టికెట్ క్లర్క్‌గా పనిచేసిన రాజేష్ వర్మ, టికెట్ కొనుగోలు చేసిన ప్రయాణికులకు చిల్లర డబ్బులు తిరిగి ఇవ్వడం లేదు. ప్రయాణికులను అక్రమంగా దోచుకుంటు న్నాడని ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో 1997 ఆగస్ట్ 30న విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగారు. ఒక ఆర్పీఎఫ్ కానిస్టేబుల్‌ను ప్రయాణికుడి మాదిరిగా టికెట్ కౌంటర్ వద్దకు పంపారు.

దూర ప్రాంతానికి టికెట్ అడిగిన ఆర్పీఎఫ్ సిబ్బంది రూ.500 నోటు ఇచ్చాడు. టికెట్ ఛార్జీ రూ.214 తీసుకుని రూ.286 తిరిగి ఇవ్వాల్సి ఉంది. అయితే చిల్లర లేదంటూ రూ.6 తగ్గించి రూ.280 మాత్రమే రాజేష్ వర్మ ఇచ్చాడు. ఆ వెంటనే విజిలెన్స్ అధికారులు కౌంటర్‌లోకి వెళ్లి తనిఖీ చేశారు. రైలు టికెట్లు అమ్మిన డబ్బుల్లో రూ.58 తక్కువగా ఉన్నట్లు గ్రహించారు. అలాగే అయన వెనుక ఉన్న కబోర్డ్‌లో ఉన్న రూ.480 స్వాధీనం చేసుకున్నాడు. చిల్లర లేదంటూ ప్రయాణికుల నుంచి దోచుకుంటున్న డబ్బులు అక్కడ దాస్తున్నట్లు తెలుసుకున్నారు. మరోవైపు టికెట్ క్లర్క్ రాజేష్ వర్మపై రైల్వే శాఖ దర్యాప్తు జరిపింది. 2002 జనవరి 31న అతడ్ని సస్పెండ్ చేసింది. అయితే రైల్వే చర్యను కోర్టులో సవాల్ చేశాడు. తనను సస్పెండ్ చేయడంపై చివరకు బాంబే హైకోర్టును ఆశ్రయించాడు. 26 ఏండ్లుగా కోర్టు చుట్టూ తిరుగుతున్నాడు. ఏ తప్పూ చేయలేదని అతడి తరుపు న్యాయవాది ఎంత వాదించినా ఫలితం లేకపోయింది. చివరకు తప్పు ఒప్పుకున్న రాజేష్ వర్మ, తనను క్షమించాలని, ఊరట ఇవ్వాలంటూ బాంబే హైకోర్టును అభ్యర్థించాడు. అయితే ఈ పిటీషన్‌పై విచారణ జరిపిన కోర్టు చివరకు దీనిని తిరస్కరించింది.

# వాజ్‌పేయికి నివాళులర్పించిన ప్రధాని నరేంద్ర మోదీ

ఢిల్లీ : భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తదితరులు వాజ్‌పేయికి నివాళులు అర్పించారు. దేశరాజధాని ఢిల్లీలోని సదైవ్ అటల్ మెమోరియల్ పార్క్‌లో దివంగత నేత సమాధి వద్ద ప్రధాని, రాష్ట్రపతి పుష్పాంజలి ఘటించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, వాజ్‌పేయి పెంపుడు కుమార్తె నమితా కౌల్ భట్టాచార్య, బండి సంజయ్ వాజ్‌పేయి సమాధి వద్ద నివాళులు అర్పించారు. వాజ్‌పెయి నాయకత్వంలో భారతదేశం చాలా వృద్ధి చెందిందన్నారు. దేశాభివృద్ధికి ఆయన గణనీయంగా కృషి చేశారని పేర్కొన్నారు. 21వ శతాబ్దపు భారతదేశానికి పునాది వేయడంలో కీలక పాత్ర పోషించారని ప్రధాని నరేంద్ర మోదీ కీర్తించారు.

**కలిసి వచ్చిన ఎన్డీయే..**

అటల్ బిహారీ వాజ్‌పేయి 5వ వర్ధంతి సందర్భంగా అటల్ సమాధి వద్దకు బీజేపీ నేతలు మాత్రమే కాకుండా ఎన్డీయే కూటమి నేతలు కూడా వచ్చారు. అనుప్రియా పటేల్, ప్రఫుల్ పటేల్, తంబిదురై, జితన్ రామ్ మాంఝీ, సుదేష్ మహతో, అగాథ సంగమ సహా ఇతర నేతలు వాజ్‌పేయి



ఘాట్ వద్దకు చేరుకుని నివాళులర్పించారు. అయితే, 2024 ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతి వేదికపైనా ఎన్డీయే కూటమి ఐక్యత ప్రదర్శిస్తోంది.

అటల్ బిహారీ వాజ్‌పేయి 1998 నుండి 2004 వరకు మూడుసార్లు ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన మంత్రిగా తన పదవీకాలాన్ని పూర్తి చేశారు. అటల్ బిహారీ వాజ్‌పేయి బిజెపి అగ్ర నాయకులలో ఒకరిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. 2 సార్లు రాజ్యసభ ఎంపీగా, తొమ్మిసార్లు లోక్‌సభ ఎంపీగా ఎన్నికైన వాజ్‌పేయి.. మూడు సార్లు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మొట్టమొదట అటల్ బిహారీ వాజ్‌పేయి 1996లో 13 రోజులు, 1998లో 13 నెలలు, ఆ తర్వాత 1999లో 5 సంవత్సరాలు దేశ ప్రధానిగా ఉన్నారు.

# ఒక హిందువుగా ఇక్కడికి వచ్చా : బ్రిటన్ ప్రధాని రిషి సునాక్



బ్రిటన్: భారత్ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా లండన్ రాజధాని బ్రిటన్‌లోని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో రామ కథ ప్రవచనం ఏర్పాటు చేశారు. ఆధ్యాత్మిక గురువు మురారి బాపు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రిషి సునాక్ మాట్లాడుతూ రామ కథను వినేందుకు రావడం నాకెంతో గర్వకారణం అని అన్నారు. ఇక్కడకు నేను ప్రధానిగా కాకుండా ఓ హిందువుగా వచ్చా", అని ఆయన చెప్పారు. రిషి సునక్ తన బాల్యాన్ని సౌత్ హాంప్టన్‌లోని తన తోబుట్టువులతో కలిసి తన పొరుగు దేవాలయాన్ని సందర్శించే ముందు తాను బ్రిటిష్ హిందువుగా ఉన్నందుకు గర్వపడుతున్నానని చెప్పారు. అంతేకాకుండా పలు సందర్భాల్లో ఆయన తనను హిందువుగా చెప్పుకొన్నారు. ప్రధానికి మురారి బాపు సాదరంగా ఆహ్వానం పలికారు. "ఓ సాధారణ వ్యక్తిగా ఇక్కడికి వచ్చిన మీకు ఘన స్వాగతం" అంటూ వ్యాఖ్యానించారు. హిందూ మత విశ్వాసాలు తన జీవితంలోని ప్రతి అంశాన్ని ప్రభావితం చేశాయని, ప్రధానిగా వీలైనంత మెరుగ్గా పనిచేసేం దుకు ప్రోత్సహిస్తా యని రిషి సునాక్ తెలిపారు. ప్రవచన వేదికపై హనుమంతుని చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. ఈ చిత్రపటాన్ని ప్రస్తావిం చిన రిషి సునాక్ తన అధికారిక కార్యాలయంలో టేబుల్‌పై ఉన్న గణేశుని విగ్రహం గురించి తెలియజే శారు. పనిచేసే ముందు జాగ్రత్తగా పరిశీలిం చాలనే విషయాన్ని తనకు ఆ విగ్రహం జ్ఞాపకం చేస్తుందని పేర్కొన్నారు. పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## లిబియాలో సాయుధ దళాల మధ్య ఘర్షణ: 27 మంది మృతి



ట్రిపోలీ : లిబియా రాజధాని ట్రిపోలీలో రెండు సాయుధ వర్గాల మధ్య జరిగిన ఘర్షణల్లో కనీసం 27 మంది మృతి చెందారు. 100మందికిపైగా గాయపడ్డారని లిబియా అత్యవసర శాఖ వెల్లడించింది. ఈ ఘర్షణల్లో దాదాపు 106 మందికి గాయాలయ్యాయని అధికారులు మంగళవారం తెలిపారు. 444 బ్రిగేడ్ కమాండర్ మహమూద్ హంజా ట్రిపోలీలోని మిటా విమానాశ్రయంలో సోమవారం అదుపులోకి తీసుకున్న తర్వాత ఘర్షణలు మొదలైనట్లు సిఎన్ఎన్ తెలిపింది. అయితే హంజా విడుదల తర్వాత ఘర్షణలు సద్దుమణిగినట్లు నగర నివాసితులు తెలిపారు. అయితే హంజా నిర్బంధానికి గల కారణం తెలియదన్నారు. ఈ ఘర్షణల్లో ఆస్తి నష్టాన్ని అంచనా వేసి.. జాతీయ ఐక్యత ప్రభుత్వం పరిహారాలను జారీ చేయనుందని చెప్పారు. లిబియాలోని యునైటెడ్ నేషనల్స్ సపోర్ట్ మిషన్ ఇన్ లిబియా తెలిపింది. ట్రిపోలీలో జరిగిన ఈ ఘర్షణలు పౌరులపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలియాల్సివుందన్నారు. పౌరులను రక్షించడానికి అంతర్జాతీయ చట్టం ప్రకారం తమ బాధ్యతను కలిగి ఉన్న అన్ని పార్టీలకు మిషన్ గుర్తు చేస్తుంది అని యుఎస్ఎన్ఎంఐఎల్ తెలిపింది.

## ఉపగ్రహాలే టార్గెట్‌గా లేజర్ అస్త్రాన్ని రూపొందించిన చైనా



చైనా ప్రమాదకర ఆయుధాన్ని అభివృద్ధి చేసినట్టు వెల్లడైంది. ఇది లేజర్ ఆధారిత ఆయుధం. దీంతో, అంతరిక్షంలో తిరిగే శాటిలైట్లను సైతం ధ్వంసం చేయొచ్చు. ఈ లేజర్ ఆయుధాన్ని మరింత శక్తిమంతం చేసే మరో సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా చైనా రూపకల్పన చేసింది. అత్యంత తీవ్రమైన ఉష్ణోగ్రతను వెలువరించే లేజర్ ఆయుధాలు త్వరగా వేడెక్కకుండా వాటిని చల్లబరిచే కొత్త టెక్నాలజీని కూడా డ్రాగన్ అభివృద్ధి చేసింది. ఈ టెక్నాలజీ సాయంతో లేజర్ ఆయుధాలు ఎంతసేపైనా ప్రయోగించే వీలుంటుంది. లేజర్ ఆయుధం వేడెక్కకుండానే అవసరమైన శక్తిని తాజా కూలింగ్ టెక్నాలజీతో అందించవచ్చు. ఈ ఆయుధం నుంచి వెలువడే లేజర్ కిరణం రోదసిలోకి సైతం దూసుకెళ్లగలదని, అడ్డొచ్చిన ఏ వస్తువునైనా బూడిదగా మార్చేస్తుందని తెలుస్తోంది. దాంతో చైనా తన ప్రత్యర్థి దేశాల ఉపగ్రహాలను దెబ్బతీసి, ఆయా దేశాల కమ్యూనికేషన్ వ్యవస్థలను కుప్పకూల్చగలదు.

## ఆఫ్ఘన్‌లకు మానవతా దృక్పథంతో సహాయం చేసిన భారత్‌కు ప్రపంచ ఆహార సంస్థ కృతజ్ఞతలు






చిత్రాలుఅఫ్ఘనిస్తాన్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆహార కార్యక్రమం, ప్రాణాలను రక్షించే ఆహారాన్ని ఉదారంగా విరాళంగా ఇచ్చిన భారతదేశం వంటి దాతలకు కృతజ్ఞతలు తెలిపింది. సోషల్ మీడియా పోస్ట్‌లో, ఆఫ్ఘనిస్తాన్‌లోని 16 మిలియన్ల మంది ప్రజలు ఈ సంవత్సరం మొదటి అర్ధభాగానికి WFP నుండి ప్రాణాలను రక్షించే ఆహారాన్ని పొందారని పేర్కొంది. క్షీణిస్తున్న మానవతా పరిస్థితులు UN ఏజెన్సీల అత్యవసర విజ్ఞప్తుల దృష్ట్యా అఫ్ఘన్ ప్రజలకు వైద్య, ఆహార సహాయంతో సహా భారతదేశం సహాయాన్ని అందజేస్తూనే ఉందని ఆకాశవాణి ప్రతినిధి నివేదించారు. ఆఫ్ఘనిస్తాన్‌లో గోధుమల అంతర్గత పంపిణీ కోసం ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆహార కార్యక్రమంతో భారత ప్రభుత్వం భాగస్వామ్యం కలిగి ఉంది. ఈ భాగస్వామ్యం కింద, భారతదేశం అఫ్ఘనిస్తాన్‌లోని UNWFP కేంద్రాలకు మొత్తం మెట్రిక్ టన్నుల గోధుమ సహాయాన్ని అందించింది. ఇటీవల కొనసాగుతున్న ఎగుమతులు చబహార్ పోర్ట్ ద్వారా పంపబడుతున్నాయి మరియు అఫ్ఘనిస్తాన్‌లోని హెరాత్‌లోని UNWFPకి అందజేయ బడుతున్నాయి. భారతదేశం ఇప్పటివరకు, అవసరమైన మందులు, కోవిడ్ వ్యాక్సిన్‌లు, యాంటీ-టీబీ మందులు, వైద్య వస్తువులతో కూడిన దాదాపు 200 టన్నుల వైద్య సహాయాన్ని సరఫరా చేసింది. వీటిలో పీడియాట్రిక్ స్టెతస్కోప్, పీడియాట్రిక్ కూడిన స్ఫిగ్మోమానోమీటర్ మొబైల్ రకం, ఇన్ఫ్యూషన్ పంప్, డ్రిప్ ఛాంబర్ సెట్, ఎలక్ట్రోకాటరీ మరియు నైలాన్ సూచర్‌లు ఉన్నాయి. భారతదేశం కూడా కాబూల్‌లోని హబీబియా పాఠశాలకు తన మద్దతును కొనసాగించింది మరియు ప్రాథమిక విద్యార్థులకు శీతాకాలపు దుస్తులు, స్థిర వస్తువులతో సహాయం పంపింది.

అఫ్ఘన్ మాదకద్రవ్యాల వినియోగదారుల జనాభా, ముఖ్యంగా మహిళల సంక్షేమం కోసం మానవతా సహాయం అందించడానికి ఇటీవలే భారతదేశం డ్రగ్స్ అండ్ క్రైమ్స్‌పై ఐక్యరాజ్యసమితి కార్యాలయంతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం కింద, భారతదేశం UNODC, కాబూల్‌కు 1100 యూనిట్ల మహిళా పరిశుభ్రత కిట్‌లు మరియు దుప్పట్లు మరియు వైద్య సహాయాన్ని అందించింది. ఈ వస్తువులను UNODC అఫ్ఘనిస్తాన్‌లోని వారి మహిళా డ్రగ్ రిహాబిలిటేషన్ క్యాంపులలో ఉపయోగిస్తుంది.

## ఎంపీ రామ్మోహన్‌నాయుడు చొరవతో స్వదేశానికి పయనమైన సిక్కోలు

**- ఆరు నెలల సుదీర్ఘ పోరాటం అనంతరం తిరుగు ప్రయాణం**
**- దగ్గరండి అన్ని ఏర్పాట్లు చేసిన గల్ఫ్ టీడీపీ అధ్యక్షుడు రాధాకృష్ణ**
**- కృతజ్ఞత భావంతో ధన్యవాదాలు తెలిపిన బాధితులు**





సౌదీ/శ్రీకాకుళం (చైతన్యరథం): సౌదీ అరేబియా బాధితులకు టీడీపీ శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అండగా నిలిచారు. ఎన్నో ఆశలు... కోరికలతో పొట్టచేత పట్టుకుని జీవనోపాధి కోసం వజ్రపు కొత్తూరు మండలానికి చెందిన 20 మంది వెల్డర్స్... సౌదీ అరేబియా దేశంలోని అల్ మురబ్బా కాంట్రాక్టు సంస్థలో పనిచేసేందుకు గత ఏడాది వెళ్లారు. వీసా గడువు పూర్తియినప్పటికీ వారిని తిరిగి స్వదేశానికి వెళ్లనీయకుండా కాంట్రాక్టు సంస్థ అడ్డుకోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా తమను ఎవరూ పట్టించుకోలేదని ఇటీవల ఓ వీడియో సందేశాన్ని కుటుంబ సభ్యులకు పంపించారు. ఈ విషయాన్ని బాధిత కుటుంబ సభ్యులు ఎంపీ రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకొచ్చి ఆదుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన ఆయన గల్ఫ్ టీడీపీ అధ్యక్షుడు రాధాకృష్ణకు సమాచారం ఇచ్చి బాధితులకు కావాల్సిన భోజన సదుపాయం, ప్రయాణ ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. మరోవైపు భారత విదేశాంగ మంత్రి జయశంకర్‌ని కలిసి బాధితులను స్వదేశానికి తీసుకురావాలని కోరారు. సౌదీలోని భారతరాయభార కార్యాలయ అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు కోరారు. స్పందించిన అక్కడి అధికారులు బాధితులను భారత్ పంపేందుకు సుముఖత వ్యక్తం చేశారు. దళారుల చేతుల్లో మోసపోయిన తమకు ఎంపీ రామ్మోహన్‌నాయుడు, గల్ఫ్ టీడీపీ అధ్యక్షుడు రాధాకృష్ణ, సౌదీ టీడీపీ అధ్యక్షులు ఖాలిద్ సైఫుల్లా అండగా నిలిచారని, వారు లేకపోతే తాము భారత్ తిరిగి వెళ్లగలిగేవాళ్లం కాదన్నారు. తమ సమస్యల పట్ల స్పందించి సాయం చేయడాన్ని తాము జీవితంలో మర్చిపోలేమని, కృతజ్ఞత భావంతో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆరు నెలల సుదీర్ఘ పోరాటం అనంతరం బాధితులు తిరుగు ప్రయాణమయ్యారు.